
సంపుటి : 74 సంచిక : 34 పుటలు : 52

# జాగృతి

కలి 5124 - శ్రీ శుభకృత్ జ్యేష్ఠ బహుళ సప్తమి
20-26 జూన్ 2022
వెల : ₹15/-



# డివైడ్ ఇండియా కాదు... డివైన్ ఇండియా కావాలి!

నా సిద్ధాంతం నాదే అనేవారు, 130 కోట్ల జనాభా సంగతి విస్మరించరాదు

జాగృతి చందాను చెల్లించడానికి పక్కనున్న క్యు.ఆర్.కోడ్‌ను మీ మొబైల్‌తో స్కాన్ చేయండి. లేదా http://payit.cc/S18970 అని బ్రౌజర్‌లో టైప్ చేయండి.

74 ఏళ్లుగా వెలువడుతున్న జాతీయ తెలుగు వారపత్రిక


INTERNATIONAL DAY OF
yoga
Yoga for Harmony & Peace
సమస్త మానవాళికి ఆయురారోగ్యాలతో పాటు
సుఖ సంతోషాలనందిస్తున్న
భారతీయ సనాతన ప్రక్రియ " యోగ "
అంతర్జాతీయ
యోగా దినోత్సవ శుభాకాంక్షలు
21 st JUNE
భారతీయ జనతా పార్టీ - ఆంధ్రప్రదేశ్
BJP4Andhra
www.apbjp.org


యోగా అంటే ఒక మతం కాదు అది తనువును,
మనసును, ఆత్మను ఏకం చేసే ఒక సాధనం...
అంతర్జాతీయ
యోగా దినోత్సవ
(జూన్ 21)
శుభాకాంక్షలు...
Yoga for Harmony & Peace
అర్వింద్ ధర్మపురి
పార్లమెంట్ సభ్యులు, నిజామాబాద్.

Printed & Published by **Nagol Sreenivas Reddy** on behalf of **Jagriti Prakashan Trust** and printed at Kala Jyothi Process Ltd, 1-1-60/5, Musheerabad, RTC 'X' Road, Hyderabad-500 020. And published at Jagriti Bhavan, 3-4-228/4/1, Lingampalli, Kachiguda, Hyderabad - 500 027.
**Editor : Dr. Goparaju Narayana Rao.**

**సర్క్యులేషన్ వివరాలు, ఫిర్యాదులు, వ్యాపార ప్రకటనల వివరాల కోసం (ఉ॥ 11 నుండి సా॥ 6 గంటల మధ్య) సంప్రదించండి.**

జి. తుకారాం సర్క్యులేషన్ మేనేజర్ 040-27561453/9959997013

# జాగృతి చందా – సూచనలు

**5 సం॥ల చందా రూ.3000, సంవత్సర చందా రూ.650, విడి ప్రతి రూ.15**

- అడ్రసులో పేరు, ఇంటి నెం., గ్రామం, మండలం, జిల్లా, పిన్‌కోడ్, మొబైల్ నెం. సమగ్రంగా ఉండాలి. లేకుంటే కంప్యూటర్ ఆమోదించదు.
- తాత్కాలిక రసీదు చేరిన 15 రోజుల తర్వాత చందా నెం., ప్రారంభ తేది వివరాలు మీకు ఎస్.ఎం.ఎస్. చేస్తాం. ఆ వెంటనే సంచిక కూడా అందుతుంది. మీరు చందా నెం. నోట్ చేసుకోవాలి.
- పత్రిక అందకపోతే వెంటనే సంప్రదించగలరు. చిరునామా మారితే కార్యాలయానికి విధిగా తెలపండి.

**చందా కట్టించే వారికి సూచనలు :**

- చందాలు వసూలు చేసి పంపేవారు తమ పూర్తిపేరు, సెల్ నెం. రాయాలి.
- రశీదుపై చందాదారుని పూర్తి చిరునామా, పిన్‌కోడ్, సెల్ నెం., ఈమెయిల్ ఉండాలి. వివరాలు jagritiweeklysub@gmail.comకు మెయిల్ చేయాలి.
- ఆన్‌లైన్/చెక్ ద్వారా కూడా చెల్లించవచ్చు. డబ్బు పంపాక 040-27561453/ 9959997013 నంబర్లకు తెలియజేయాలి.
- మరిన్ని వివరాలకు చందాపుస్తకంలో మొదటి రసీదు వెనుక చూడగలరు.

**చందా పంపవలసిన చిరునామా :**

- 3-4-228/4/1, కాచిగూడ, హైదరాబాద్-500 027.

**జాగృతి బ్యాంకు ఖాతా వివరాలు :**

- **A/c Name & No. Jagriti Prakashan Trust, 92001006140532 5, Axis Bank, Kothapet Branch. IFSC : UTIB0002157, PAN : AAATJ3829L**
- చెక్కు, డిడిపై **Jagriti Prakashan Trust** అని ఆంగ్లంలో రాయాలి.

**సంపాదక మండలితో సంప్రదింపుల కోసం (ఉ॥ 11 నుండి సా॥ 6 గంటల మధ్య)**

| | | |
|---|---|---|
| కె. దుర్గారెడ్డి | అసోసియేట్ ఎడిటర్ | 9959310103 |
| కె. హరీష్ | సబ్ ఎడిటర్ | 9959991304 |

డిజైనర్లు : సిహెచ్. కుమార్, ఎం. అనిత

సరిగ్గా వందేళ్ల క్రితం గాంధీజీ భారత జాతీయ కాంగ్రెస్ నాయకత్వంలో మొదటిసారి దేశవ్యాప్తంగా సత్యాగ్రహం అనే ఆయుధాన్ని ప్రయోగించారు. స్వరాజ్య సమరంలోకి ఆ విధంగా ఆయన ప్రవేశించారు. కానీ ఇవాళ్టి అంగుష్ట మాత్రుల కాంగ్రెస్ గాంధీలు జూన్ 13న సత్యాగ్రహం అనే ఆ ఆయుధానికి నూరేళ్లు నింపి, శాశ్వతంగా శవపేటికలో పరుండబెట్టారు. 'నేషనల్ హెరాల్డ్' పత్రిక అక్రమ ఆర్థిక లావాదేవీల వ్యవహారంలో జూన్ 13న కాంగ్రెస్‌లో మకుటం అక్కరలేని మహారాజు రాహుల్ గాంధీ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ముందు హాజరు కావడానికి వెళుతూ చేసిన హంగామాకు సత్యాగ్రహం అని పేరు పెట్టడం గాంధీజీపట్ల చేసిన తీవ్ర అపచారమే. స్వాతంత్ర్యంవచ్చి ఏడున్నర దశాబ్దాలు అవుతున్న సందర్భంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం అమృతోత్సవాలు నిర్వహిస్తూ ఉంటే, కాంగ్రెస్ ఈ రీతిలో స్వాతంత్ర్య అవమానోత్సవాన్ని దేశవ్యాప్తంగా నిర్వహించింది. ఒక కుటుంబం రక్షణ కోసం, ఆ కుటుంబం ఆర్థిక అవకతవకలను కప్పిపుచ్చడం కోసం కాంగ్రెస్ శ్రేణులు కష్టపడ్డాయి.

స్వాతంత్ర్యోద్యమ కాలంలో పత్రికలకు స్వేచ్ఛ లేదు. అయినా తెగించి భారతీయ వాణిని వినిపించేందుకు ఎన్నో పత్రికలు తమ వంతు త్యాగాలు చేశాయి. అలా నెలకొల్పిన పత్రికలలో ఒకటి 'నేషనల్ హెరాల్డ్'. దీని స్థాపనకు నెహ్రూ చొరవ చూపించి ఉండవచ్చు. కానీ 5000 మంది స్వాతంత్ర్య సమరయోధులు ఇందులో వాటాదారులు. ఈ వాటాదారుల సంఘమే అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్. 1937లో ఆరంభమైన ఈ పత్రిక ఆదాయం వేలాది కోట్ల రూపాయలకు చేరింది. కాలం మారింది. కాంగ్రెస్ ఇంకా మారింది. ఫలితం నేషనల్ హెరాల్డ్‌కు దాదాపు రూ. 90 కోట్లు నష్టాలు వచ్చాయి. సరిగ్గా ఇక్కడే యువనేత రాహుల్, ఆయన తైనాతీలు చావు తెలివితేటలు ప్రదర్శించారు. మొదట అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ సంస్థకు నష్టాలు పూడ్చుకునేందుకు కాంగ్రెస్ రూ. 90 కోట్లు రుణం ఇచ్చింది. దీనికి వడ్డీ లేదు. ఈ అన్ని బకాయిలు వసూలు చేసే పని కోసమంటూ యంగ్ ఇండియన్ లిమిటెడ్ పేరుతో ఒక సంస్థను సృష్టించారు. 2010లోనే పుట్టిన

**శాలివాహన 1944 శ్రీ శుభకృత్ జ్యేష్ఠ బహుళ సప్తమి**

**లోపలి పేజీలలో...**



ముఖపత్ర కథనం

**డివైడ్ ఇండియా కాదు, డివైన్ ఇండియా కావాలి!**

6లో



జాతీయం

**కాంగ్రెస్ నెత్తిమీద నేషనల్ హెరాల్డ్ పిడుగు**

12లో



ధారావాహిక నవల

**లంబసింగి రోడ్డు**

– డా॥ గోపరాజు నారాయణరావు

20లో

# జాగృతి

## సంపాదకీయం

యంగ్ ఇండియన్ లిమిటెడ్ సంస్థకు జర్నల్స్ లిమిటెడ్ ఆస్తులన్నీ ఎలాంటి సంకోచం లేకుండా బదలీ చేసేశారు. ఇంతకీ యంగ్ ఇండియన్ లిమిటెడ్ సంస్థలో 76 శాతం వాటాలు తల్లి గాంధీవీ, కొడుకు గాంధీవే. మిగిలినవి కూడా ఎవరో బయటివారికి ఇవ్వలేదు. కాంగ్రెస్ భజనపరుల పేరుతోనే ఉన్నాయి. ఇంత పెద్ద ఆర్థిక విన్యాసం చేసిన వారు మోతీలాల్ ఓరా. ఇదీ ఇందులో ఉన్న మతలబు. నెహ్రూ స్థాపించిన పత్రిక ఆస్తులు రాహుల్ గాంధీ చేతికి అలా వచ్చే ఏర్పాటు జరిగింది. నేషనల్ హెరాల్డ్ ఎలాగూ నెహ్రూయే స్థాపించారు కాబట్టి ఆ పత్రిక ఆస్తులు ఆ కుటుంబపరం కావడం ఎంతమాత్రం తప్పు

## సత్యాగ్రహం ఇందుకా?

కాదన్న గట్టి నమ్మకంతోనే సోనియా, రాహుల్ ఇంతకు తెగించారనిపిస్తుంది.

భారతదేశానికి స్వాతంత్ర్యం తెచ్చింది తామే కాబట్టి, ఈ దేశానికి ఎప్పటికీ తమ కుటుంబీకులే ప్రధానులుగా ఉండాలన్న వజ్ర శిలా సదృశమైన సంకల్పంతో బతికేస్తున్న గాంధీ–నెహ్రూ కుటుంబీకులకు ఇదొక లెక్క కాదు. భారతదేశానికి అవినీతి తెగులును అంటించిన ఘనత శ్వేతజాతీయులకు దక్కుతుంది. కానీ స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఆ నీతిమాలిన రివాజును నిర్విఘ్నంగా కొనసాగించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీకే దక్కుతుంది. ప్రథమ ప్రధాని నెహ్రూ కాలం నుంచి ఆ పార్టీకి, ఆ కుటుంబానికి కూడా ఇలాంటి అవినీతి చిట్టా ఉంది. నెహ్రూ హయాంలో జీపుల కొనుగోలులో అవినీతి జరిగింది. కట్టలు చేతులు మారాయి. ఇక ఇందిరాగాంధీ హయాం ఒక అవినీతి రాజ్యమే. ఏఐసీసీ సమావేశాలలో పీసీ సేథి వంటి నాయకులు మనవాళ్లు తరతరాలకు సరిపోయేంత సంపాదిస్తున్నారు, ఈ తెగులు వదిలితేనే పార్టీకి పుట్టగతులు ఉంటాయి అని 1975 ప్రాంతంలోనే హెచ్చరించారు. నగార్‌వాలా ఉదంతం, బ్యాంకుల నుంచి రుణమేళాలు… ఒకటేమిటి వందల అక్రమాలు ఆమె హయాంలో జరిగాయి. ఇక బొఫోర్స్ మచ్చ నుంచి ఇప్పటికీ రాజీవ్ గాంధీ బయటపడలేదు. తరువాత పీవీ నాయకత్వంలో ఏర్పడిన మైనారిటీ ప్రభుత్వంలో జరిగిన ఆర్థిక నేరాలు తక్కువేమీ కాదు. మన్మోహన్‌సింగ్ ప్రభుత్వ హయాంలో జరిగిన బాహుబలి అక్రమాల గురించి ఎంత తక్కువ చెప్పుకుంటే అంత మంచిది.

ఇంతకీ నేషనల్ హెరాల్డ్ ఆర్థిక అవకతవకల గురించి బయటపెట్టినదీ, ప్రచారం చేసినదీ బీజేపీ మాత్రం కాదు. 1971 ఎన్నికల అవకతవకల కేసులో ఇందిరకు వ్యతిరేకంగా, రాజ్‌నారాయణ్ తరపున వాదించిన శాంతిభూషణ్, సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి మార్కండేయ కట్జూ ఈ చీకటి కోణాన్ని వెలికి తీశారు. బీజేపీ నాయకుడు డా. సుబ్రహ్మణ్యస్వామి దానిని ఇంకాస్త ముందుకు తీసుకువెళ్లి, బీజేపీకి పెద్ద అస్త్రాన్ని అందించారు.

కాంగ్రెస్‌ను చూస్తే బీజేపీకి భయమనీ, అందుకే నిఘా వ్యవస్థలను దుర్వినియోగం చేస్తూ నెహ్రూ కుటుంబం పరువును రచ్చకీడుస్తున్నారనీ కాంగ్రెస్ అధికార చెక్కభజనపరులు వ్యాఖ్యానిస్తున్నారు. ఈ కేసులో రాహుల్ గాంధీ ఏ తప్పు చేయలేదని నమ్మితే ఇంత రాద్ధాంతం ఎందుకు? ఆ మధ్య ఇదే కేసులో ఈడీ సమన్స్ ఇస్తే, సోనియాకు వెంటనే కరోనా సోకింది. మరోసారి హాజరు కావలసిందేనని ఈడీ తాజాగా సమన్స్ ఇచ్చింది. అప్పుడు కరోనాలో ఏ రకం వైరస్ వస్తుందో చూడాలి. ఈడీ ముందుకు వస్తూ రాహుల్, కాంగ్రెస్ పార్టీ పెంపుడు జీవులు చేసిన హడావిడి చూస్తే భవిష్యత్తులో ఇంకొన్ని విపరీతాలూ చూడక తప్పదని అనిపిస్తున్నది. అత్యవసర పరిస్థితి (1975–77) విధించడం చారిత్రక అవసరం అంటూ ప్రదర్శనలు జరిగినా ఆశ్చర్యపోనక్కర లేదు. తుర్కుమన్ గేట్ ఉదంతం మా ఘనతేనని చాటుకున్నా అంతే. సిక్కుల ఊచకోత సరైనదేనంటూ కాంగ్రెస్ గణాలు వీధులెక్కే దృశ్యాలూ చూడవలసి రావచ్చు. ★

20 జూన్ 2022, సోమవారం | అసతో మా సద్గమయ తమసో మా జ్యోతిర్గమయ మృత్యోర్మా అమృతంగమయ – బృహదారణ్యకోపనిషత్



ప్రత్యేక వ్యాసం

**యోగం.. ఓంకారం**

23లో



కథ

**న్యాసము!**

– కుంతి

32లో



ముఖాముఖి

**విద్యా విధానం 2020లో సృజనాత్మక ప్రతిభకు పెద్ద పీట**

30లో



సంస్కృతి

**అ'ద్వితీయ' సంఘ శాఖ బర్మా**

40లో


| | | |
|---|---|---|
| ఆత్మనిబ్బరి… ప్రసంగ కేసరి (ఆజాదీ కా అమృత్ మహోత్సవ్) | – | 16 |
| స్థితిమంత జీవితానికి స్థితప్రజ్ఞత (వికాసం) | – | 19 |
| పర్వతారోహక రికార్డుల రారాణి పూర్ణ (మహిళ) | – | 26 |
| ఫ్రంట్ వెనక్కి.. కొత్త పార్టీ ముందుకు! (తెలంగాణ) | – | 28 |
| 'అంటే సుందరానికీ' అబద్ధాలెక్కువ! (సినిమా) | – | 36 |
| ఖేలో ఇండియాలో తెలుగు వెలుగులు! (క్రీడ) | – | 37 |
| వార్తా విశేషాలు | – | 44 |
| బాలజాగృతి | – | 46 |
| వారఫలాలు | – | 48 |
| పదరసం | – | 49 |

నాసికకీ, నోటికీ చేతి నాలుగు వేళ్లే ఆచ్ఛాదనగా భక్తి ప్రపత్తులతో చుట్టూ నిలిచిన శిష్యగణం... సంప్రదాయ వస్త్ర ధారణతో, ముకుళిత హస్తాలతో బారులు తీరి నిరీక్షించి ఉన్న భక్తజనం.... వారి సమక్షంలోకి తీసుకుపోయే క్షణం కోసం ఎదురు చూపులు...ఆరోజు స్కందగిరి కుమారస్వామి ఆలయం (సికింద్రాబాద్) ఇలాంటి ఆధ్యాత్మిక శోభతో అలరారింది. భక్తిభావానికి నిలయమైంది. మే నెలలో ఆ ఆలయం కల్యాణ మండపంలో కంచి కామకోటి పీఠాధిపతులు, కామాక్షి స్వరూపులు శ్రీశ్రీశ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామివారు వేంచేసిన సమయంలో, ఓ సాయం వేళ కనిపించిన కమనీయ దృశ్యమిది. శిష్యులు చెప్పేవి వింటూనే, వారికి సూచనలిచ్చారు వారు. మధ్య మధ్య వారి ఆసనానికి దగ్గరగా కూర్చున్న ఇద్దరు ఉత్తర భారత పత్రికా రచయితలు అడుగుతున్న ప్రశ్నలకు జవాబులు ఇచ్చారు. ఒకవైపు శంకర భగవత్పాదులు, ఇంకొక వైపు అమ్మవారి పటం ఉన్న ఆ ఉన్నతాసనం వెనకే నిలబడి ఉన్న ఇద్దరు ముగ్గురు వదాన్యులతో ధార్మిక కార్యక్రమాల గురించీ, సేవా కార్యక్రమాల గురించీ, వాటి విస్తరణ గురించీ చర్చించారు. ఇంకా ఏమేమి చేయాలో మార్గదర్శనం చేశారు. ఆ మధ్యలో భక్తులు చెప్పుకునే మాటలు శ్రద్ధగా ఆలకించారు. వినతులు విన్నారు. బాలబాలికలను చిరునవ్వుతో పలకరించారు. కొందరు బాలురు ప్రవర చెబితే శ్రద్ధగా విన్నారు. తమిళం, తెలుగు,



# డివైడ్ ఇండియా

**భారతీయ జీవనానికీ, సంస్కృతికీ కేంద్ర బిందువు కుటుంబం. కాలపరీక్షకు నిలిచిన ఆ వ్యవస్థ బీటలు వారకుండా నేటి తరాలు తీసుకోవలసిన బాధ్యత ఏమిటి?**

ముందు విద్యావ్యవస్థలో మార్పురావాలి. అప్పుడే కుటుంబం, కుటుంబ వ్యవస్థ రక్షణ గురించి యోచించగలుగుతాం. ఏ మతానికైనా, జాతికైనా కుటుంబ వ్యవస్థ అనేది ముఖ్యం. కుటుంబ వ్యవస్థ చుట్టూ తిరిగే మన ధర్మం గురించి, మన సంస్కృతి గురించి విద్యావిధానంలోనూ చెప్పాలి. కానీ... డిగ్రీల గురించి చెపుతున్నాం, ఉద్యోగాలూ, జీతాలూ గురించి నేర్పిస్తున్నాం. జీవితం గురించి మాత్రం అక్కడ ఏమీ నేర్పటం లేదు. ప్రకృతి పరిరక్షణకీ, కుటుంబ వ్యవస్థ రక్షణకీ కూడా బంధం ఉంది. ప్రకృతి సిద్ధమైన లక్షణాలను పరిరక్షించాలి. ఎలాగంటే సృష్టిలో ఆడవాళ్లకు కొన్ని విధులు, కర్తవ్యాలు; మగవాళ్లకు కొన్ని విధులు, కర్తవ్యాలు చెప్పినారు. ఆ ఇద్దరికీ నిర్దేశించిన పనులూ, పరిధులతో పాటు, ఈ విభజననూ గౌరవించాలి. అంటే సృష్టితత్త్వాన్ని గౌరవించాలి. అప్పుడే ఆత్మతత్త్వం వికసిస్తుంది. ఉన్నత విద్య దశకు వచ్చినప్పుడు ప్రత్యేక విద్యాలయాలు, ప్రాంగణాలు ఉండాలి. కళాశాలలు, విశ్వవిద్యాలయాలు పురుషులకు, మహిళలకు విడివిడిగా ఉండాలి. కేవలం ఫిలాసఫీ అనుకుంటూ పైపైనే చూస్తుంటే భవనం దృఢంగా ఉండదు. భవనం బలంగా ఉండాలంటే పునాది గట్టిగా ఉండాలి. మనదంతా యుద్ధకాలే శస్త్రాభ్యాసం అన్నట్టు ఉంది. ముందు నుండి జాగ్రత్తపడాలి. కుటుంబ వ్యవస్థ బలంగా ఉండేందుకు ఇపుడు కొన్ని చర్యలు తీసుకుంటున్నారు– బేటీ బచావో, బేటీ పడావో వంటివి. ప్రసూతి సెలవు పెంచారు. మంచిదే. ఇంకొకటి కూడా జరగాలి. మనదేశంలో సుఖప్రసవాలను ప్రోత్సహించాలి. అంతకంటే ముందు పెళ్లి ఖర్చులు తగ్గించాలి. నిరాడంబర వివాహాలు చేయాలి. కంచి మహాస్వాముల వారు వరకట్నం తీసుకోవద్దని సందేశం ఇచ్చారు. దానిని ఇవాళ్టి యువతకీ చెప్పాలి, తల్లిదండ్రులకు కూడా చెప్పాలి. అసలు వివాహం అనే దాంట్లో ప్రేమ అనేది ముఖ్యంగానీ శారీరక సుఖం కాదు. కుటుంబ వ్యవస్థ పటిష్టంగా ఉండడమూ అంటే, తల్లిదండ్రులను చక్కగా గౌరవించాలి. ఇప్పుడు కనిపిస్తున్నదేమిటీ అంటే, స్వతంత్రం అనే

హిందీ, ఇంగ్లిష్- ఎవరు ఏ భాషలో సంభాషిస్తే అదే భాషలో అనర్గళంగా మాట్లాడారు. కుంకుమ ప్రసాదం, ఒక ఫలం చేతికి ఇచ్చి ప్రతి భక్తుడినీ, భక్తురాలినీ ఆశీర్వదించారు. ప్రతి లిప్త విలువైనదే. ప్రతి భాషణం లోతయినదే. ఆయన తన వెనుక ఉన్న వారితో మాట్లాడిన అంశాలు సేవకీ, ధర్మానికీ సంబంధించినవి. సమాజానికి ఉపయోగ పడడానికీ, అందుకు అవసరమైన నిధులు ఇవ్వడానికీ ముందుకు వచ్చిన వారికి ఇచ్చిన సూచలనే అవన్నీ. ఆ మధ్యలోనే **జాగృతి** తరపున అడిగిన ప్రశ్నలకు తనదైన రీతిలో సమాధానాలు ఇచ్చారు. మన కుటుంబ వ్యవస్థను రక్షించుకునే మార్గాలు చెప్పారు. దేవాలయాలను ప్రభుత్వ ఆధిపత్యం నుంచి తప్పించడం సరైన మార్గమేనని అన్నారు. మార్పిడులు రైల్వే లైన్ల దగ్గర కాని, ఇతరుల ధర్మంలో కాదని స్పష్టంగా చెప్పారు. జ్ఞాన్‌వాపి, మధుర వివాదాలు న్యాయస్థానాల పరిధిలో ఉన్నప్పటికి దేశ గౌరవాన్ని కాపాడడం మనందరి కర్తవ్యంగా భావించాలని హితవు పలికారు. విద్య, వైద్యం, వేదం అనే త్రివేణీ విస్తరణ కోసం కంచిపీఠం సేవలేమిటో వివరించారు. ఏ మాటైనా నిగూఢంగానే ఉంది. ఒక వాక్యంలోనే ఒక చారిత్రక సందర్భం ప్రతిధ్వనించే విధంగా, అదే సమయంలో ఎవరి పేరు ప్రస్తావించకుండా, ఎవరినీ నొప్పించకుండా వారు చెప్పిన మాటలు ఎప్పటికీ విలువైనవే. పూజ్యశ్రీ విజయేంద్ర స్వామి వారి అభిభాషణం ఇలా సాగింది:

# కాదు, డివైన్ ఇండియా కావాలి!

మాటను యువత సరిగా అర్థం చేసుకోవడంలేదు. సౌకర్యం అనే దాన్ని పెద్దవాళ్లు అర్థం చేసుకోవాలి. కొన్ని కుల సంఘాలు ఉన్నాయి. వాటిలో సంస్కృతీ విభాగం ఉండాలి. వివాహ వ్యవస్థ గురించి యువతీ యువకులకు శిక్షణ ఇచ్చి సరైన అవగాహన కల్పించడం ఇవాళ్టి అవసరం. వేదాంతులు సంసారం గురించి పట్టించుకోకపోవటం వేరు. సంసారంలో ఉన్నవారు పట్టించుకోవాలి కదా! పరస్పర అవగాహన ఉంటేనే సంసారం మంచిగా జరుగుతుంది. దురదృష్టవశాత్తు ఈ మధ్య ఫ్యామిలీ కోర్టులు ఎక్కువయ్యాయి. వీటి సంఖ్యను తగ్గించడంలో తల్లిదండ్రులు, యువత కూడా సహకరించాలి. ఎందుకంటే, వృద్ధాశ్రమాలు పెరగటం, ఫ్యామిలీ కోర్టులు పెరగటం అభివృద్ధిగా భావించకూడదు. ప్రభుత్వం కూడా ధర్మం గురించి మరిన్ని సానుకూల చర్యలు తీసుకోవాలి. అనేక కారణాలచేత- ఆర్థికం, సామాజికం, రాజకీయం ఇట్లాంటి కారణాల చేత వివాహం ఆలస్యమవుతున్నది. ఇది అవాంఛనీయం. స్వీయ నియంత్రణ విధానం రావాలి. వ్యాపార రంగంలో స్వదేశీ లిబరలైజేషన్ రావాలి. అంటే స్వదేశీయులకు స్వతంత్రం ఇంకా ఎక్కువ ఇవ్వాలి. అదే సమయంలో సెల్ఫ్ కంట్రోల్ అనేది సంస్కృతిలో ఉండాలి. గుడి, గ్రామం, కుటుంబం ఈ మూడు విషయాలలో కూడా అంతా శ్రద్ధ తీసుకోవాలి. దేవస్థానం అనేది తల్లిదండ్రులకీ, యువతకీ మార్గదర్శనం చేసే రీతిలో ఉండాలి.

**హిందూ దేవాలయాల మీద ప్రభుత్వాల ఆధిపత్యం గురించి హిందువులు ఎలాంటి దృష్టి కలిగి ఉండడం మంచిది? వాటిని హిందూ ధార్మిక సంస్థలకు, ధర్మకర్తల మండళ్లకి ఇవ్వాలని ఇటీవల హిందువులు గట్టిగా కోరుతున్నారు.**

దేవాలయాలను ప్రైవేటు సంస్థలకు అప్పగించాలన్న ఆలోచన మంచిదే. దీనికి సంబంధించి, పీపీపీ నమూనా ఉండాలి. అంటే పబ్లిక్ ప్రైవేటు పార్టనర్ షిప్. భక్తులు కోరినంత మాత్రానే ఆలయాలను వెంటనే అప్పగించరు కదా! వాటి నిర్వహణ బాధ్యతను స్వీకరించడానికి ప్రైవేటు సంస్థలు కూడా సిద్ధమవ్వాలి. అలాంటి సంసిద్ధత వారిలో రావాలి.





కంచి కామాక్షి అమ్మవారు, శంకరాచార్య, కంచి పీఠం

ఈ ప్రక్రియలో ప్రజ, ప్రభుత్వం, పూజారి–ఈ మూడు వ్యవస్థలు కూడా ముందడుగు వేయాలి. ఇందులో ప్రజలను సంసిద్ధులను చేయడం కోసం కంచి మఠం తనదైన ప్రయత్నం ఆరంభించింది. హైదరాబాద్‌లో కంచి మహాస్వామి చారిటీ మేనేజ్‌మెంట్ కోర్సు ప్రారంభిస్తున్నాం. అది ఇందుకు సంబంధించినదే. ఈ కోర్సులో ఒక్క ఆలయం గురించి మాత్రమే కాదు, దేవాలయ పరిరక్షణ, పూజాపద్ధతి, దేవాలయ నిర్మాణం, జీర్ణోద్ధరణ, గోశాల, వేద పాఠశాల, వృద్ధాశ్రమ నిర్వాహణ, దివ్యాంగులకు సేవా కార్యక్రమాలు వంటివి బోధిస్తారు. ప్రభుత్వ ఆధిపత్యం నుంచి దేవాలయాలు బయటపడడం అనే ప్రక్రియలో ప్రైవేటు సంస్థల సంసిద్ధత చాలా ముఖ్యం. అలాగే ధర్మకర్తగా వ్యక్తి ముందుకు రావాలి. ఈ ధర్మకర్తృత్వానికి అవసరమైన శిక్షణ కూడా ఆ కోర్సులో భాగంగా ఇస్తాం. ఆగమశాస్త్రం ప్రకారం, మన సంప్రదాయం మేరకు గుడుల నిర్వహణ, పూజా విధానం నేర్పించటం కూడా ఆ శిక్షణలో భాగమే. పూజ ఎలా చేయాలి? కొబ్బరికాయ ఎలా కొట్టాలి? హారతిచ్చే విధానం ఏది? దైవదర్శనానికి వచ్చినవారు పంచె కట్టుకొని రావాల్సిన అవసరం... వస్త్రధారణ– ఇవన్నీ గుడికి సంబంధించిన నియమాలు. ఆ కోర్సులో బోధనాంశాలే. పద్దులన్నీ చట్టబద్ధంగా ఎలా రాయాలి? ఆస్తిపాస్తులు, సొమ్ములు ఉంటే వాటిని ఎలా పరిరక్షించుకోవాలి? వంటివీ ఆ కోర్సులో నేర్పిస్తారు. అంటే అటు శాస్త్రం నేర్పిస్తారు, ఇటు ఆలయ నిర్వహణ, పాలన గురించీ శిక్షణ ఇస్తారు. ఇంకా చెప్పాలంటే నిధి, నియమం, నిర్వాహణ– ఈ మూడూ నేర్పిస్తారు. ధర్మరక్షణతో పాటు మంత్రంతో మానవ సేవ అన్నమాట.

ఆలయాల విషయంలో ప్రభుత్వాలు కూడా చట్టం ప్రకారంగా వ్యవహరించాలి. సరైన చర్యలు తీసుకోవాలి. దేవాలయ రక్షణ మీద మంచి నిర్ణయాలు రావాలి. హిందూ సమాజం కూడా జాగ్రత్తపడాలి. దాని కోసం ధర్మప్రచారం చేస్తూ ఉండాలి. అందులో ప్రజలు కూడా భాగస్వాములవ్వాలి. తరువాత దేవాలయాలను ప్రైవేటుకు అప్పగించిన పర్వాలేదు. ప్రభుత్వం, ప్రైవేటు ఇద్దరు కలసి పనిచేసేటట్టు చేయాలి. తరువాత ప్రజలకు ఇవ్వాలి. అప్పుడే శాస్త్ర, సంప్రదాయాలను కాపాడడం సులభమవుతుంది. అంటే ప్రభుత్వం నుంచి ప్రజలకు ఆలయాలను అప్పగించే క్రమంలో మధ్యంతర ఏర్పాటు ఉండాలి.

**ఈ హైదరాబాద్ పర్యటనలోనే తమరు మతమార్పిడులు వద్దు అని హిందూ సమాజానికి సందేశం ఇచ్చారు. దేశభద్రతకు మత మార్పిడులు ముప్పు అన్న వాదనతో పాటు భారతీయతకు అవి చేస్తున్న చేటు కూడా నిర్వివాదాంశమైనది. అలాగే హిందూ పండుగల విషయం వచ్చేసరికి పండుగలతోనే పర్యావరణానికి ముప్పు, కాలుష్యం వంటి సమస్యలను ముందుకు తెస్తున్నారు. ఈ ధోరణుల పట్ల హిందువులు ఎలా స్పందించాలి?**

సహనం, సహకారం, సమన్వయం ఈ మూడు ప్రజలలో ఉండాలి. అప్పుడే దేశం అభివృద్ధి చెందుతుంది. నాదే ముఖ్యం, నాది మాత్రమే ముఖ్యం అనుకుంటే కుదరదు. దేశ సమస్యలు తీరాలి. ఆకలి తీరాలి. దానికి కలి లేకుండా ఉండాలి. దేశంలో అందరూ కలిసి కూర్చొని మాట్లాడాలి. దేశభక్తి, దైవభక్తి, గురుభక్తి ఈ మూడు ముఖ్యం. వెయ్యి సంవత్సరాల ఇబ్బంది తర్వాత ఈ వాతావరణం వచ్చింది. కావలసింది ఓర్పు. 2002 లేదా 2004 లోనో ఢిల్లీలో ఒక కార్యక్రమంలో మాట్లాడుతున్నప్పుడు ఒక మాట చెప్పాను. అది గుర్తు చేస్తాను. మార్పిడిలు రైల్వే లైన్ మీద చేయండి, మీటర్‌గేట్ నుండి బ్రాడ్ గేజ్ వరకు చేయండి! కానీ మతమార్పిడులు చేయకండి. వన్ వే ట్రాఫిక్ పనికి రాదు. వన్ వే ట్రాఫిక్ గాని, ఓన్ వే ట్రాఫిక్ గానీ పనికిరావు. ఈ విషయంలో ప్రభుత్వం కూడా సరైన చర్యలు తీసుకోవాలి. నా సిద్ధాంతం నాదే అనేవారు, 130 కోట్ల జనాభా సంగతి విస్మరించరాదు. వేరు వేరు భాషలు, వేరు వేరు విశ్వాసాలు. శాంతి ఇక్కడ ముఖ్యం. తానొప్పక తానొవ్వక అని చెబుతుంది సుమతీ శతకం. అదే భారతదేశ తత్త్వం. ఇంతకు ముందు అనుకున్నట్టు ప్రతీ కుల సంఘంలో మనదైన సంస్కృతి పరిరక్షణ కూడా అంతర్భాగంగా ఉండాలి. కంచిలో ఒక్కొక్క కుల సంఘాన్ని పిలిపించి హోమాలన్నీ చేస్తున్నాం. స్వయంవర పార్వతీ హోమం చేస్తున్నాం. కుమ్మరి సంఘంవారు, ఆర్య సంఘంవారు వచ్చారు. నాడార్, మొదలియార్లు వచ్చారు. వాళ్లందరికి సంకల్పం ఇప్పించి ప్రసాదం ఇస్తున్నాం. మంత్రం ద్వారా మానవ సేవ చేస్తున్నాం. చట్టం, సమాజం, శాస్త్రం చదువుకున్నవారితో ఒక అవగాహన సదస్సు జరగాలి. మనదేశానికి భద్రతా ముఖ్యమే, ఉపాధి కల్పన ముఖ్యమే. దీంట్లో సందేహం లేదు. కానీ ఉపాసన కూడా ముఖ్యం. డిజిటల్ ఇండియా అంటాం. దాంతో పాటు మనం చేయాల్సింది డివైన్ ఇండియా (దివ్య భారతదేశం). విదేశీయులు డివైడ్ ఇండియా (విభజిత భారతం) చేసి పోయారు. మనం ఇప్పుడు డివైన్ ఇండియా చేయాలి. దానికి సుస్థిరత కలిగిన సర్కార్ కావాలి. సర్కారులోను, సంస్కృతిలోను సుస్థిరత కావాలి.

**జ్ఞాన్‌వాపి మసీదు, మధుర కృష్ణ జన్మభూమి వివాదాల మీద మీ నుంచి హిందూ సమాజం ఎలాంటి సందేశాన్ని ఆశించవచ్చు?**

అవి కోర్టులో ఉన్నాయి కదా! వీళ్లు చేయాల్సింది చేయాలి. తరువాత కర్తవ్యం ప్రధానంగా ఉండాలి. అంతా గుర్తించాల్సిన విషయం–ఒకవైపు కేవలం హక్కుల గురించి మాట్లాడడం కనిపిస్తుంది. హక్కులు కావాలనుకున్నా, కర్తవ్య నిర్వహణ కూడా ప్రధానంగా


ఉండాలి. ఈ దేశ వ్యక్తిత్వాన్ని మనం కాపాడాలి. ప్రతీ వ్యక్తీ దానికోసం పనిచేయాలి. కాశీలో కొత్తగా కారిడార్ ఏర్పాట్లు చేశారు. గుడి విశాలం చేశారు. నేరుగా గంగ నుంచి గుడికి వెళ్లగలిగేటట్టు చేశారు. కాశీవిశ్వనాథుడంటేనే గంగాధరుడు. ఆయనకు నేరుగా గంగతో బంధం కలిపారు. మంచిగా చేశారు. భారతదేశంలో తెలివితేటలకు లోటు లేదు. ఎవరు చెప్పేది ఎవరు వినాలనేదే సమస్య. కాళిదాసు చెప్పినదేమిటంటే 'నచారి హింసా విజయస్త హస్తే'. అర్థం–అరి అంటే శత్రువు. శత్రువులను హింసించ కుండానే మనకు విజయం కలగాలి. లేదా శత్రువుల చేత మనకు హింస కలగకుండా మనకు విజయం రావాలి. విన్ విన్ అంటారు. ఇద్దరికీ జయం. అదీ ఈ కాలం.

**ఇప్పుడు సంఘం, సంస్కృతి వీటి పట్ల పౌరులలో వస్తున్న వైమనస్యానికి విరుగుడు ఏమిటి?**

డివోషన్, డైరెక్షన్, డెడికేషన్– సమాజానికి ఈ మూడూ కావాలి. డివోషన్– భక్తి, డైరెక్షన్– మార్గ దర్శనం, డెడికేషన్– సమర్పణా భావం. ఇపుడు మనకు కావలసింది అహంభావం కాదు. సేవాభావం. అందరూ పనిచేయాలి. పనిచేయకుండా ఫలితం ఎట్లా వస్తుంది? కర్మయోగము చెప్పిన భూమి కదా! అంటే మనం కర్మయోగాన్ని వేరే రకంగా చెబుతున్నాం. కర్మణ్యే వాధికారస్తే మా ఫలేషు కదాచన అని శ్రీకృష్ణ పరమాత్మ చెప్పారు. కానీ మనం అడ్వాన్స్ పేమెంట్ చేసేయి అంటాం. అపుడు దేశం ఎట్లా వృద్ధిలోకి వస్తుంది? కార్యకారణ భావం సరిగా లేదు. మంచిని కోరుకుంటున్నాం. మంచి చేయట్లేదు. కార్యానికి కారణానికి సంబంధం ఉంటుంది. కఠిన పరిశ్రమ, ప్రజల మధ్యలో సౌజన్యం రెండూ కావాలి. సౌహార్థం, సౌమనస్యం, సుముఖత ఉండాలి. ఇపుడు విముఖత, ప్రముఖత రెండే ఉన్నాయి. సుముఖత (సానుకూల దృక్పథం) తగ్గింది. ఇక నేనే పెద్దవాడిని అనుకోవడమే ప్రముఖత. విముఖత అంటే–ఓ ఇబ్బంది వచ్చింది. కానీ, నాకేం పని! ఆ ఇబ్బంది సంగతి వారు చూసుకుంటారని అనుకుంటారే గాని, వీళ్లు పట్టించుకోవడం లేదు.

**చరిత్రాత్మక కంచి పీఠం దేశ ప్రజలకు ఎలాంటి ఆధ్యాత్మిక, సామాజిక సేవా కార్యక్రమాలను అందిస్తున్నది?**

విద్య, వైద్యం, వేదం– ఈ మూడు అంశాల కోసం కంచి పీఠం పలు సేవాకార్యక్రమాలు నిర్వ హిస్తున్నది. కొన్ని ఇప్పటికే పనిచేస్తున్నాయి. ఇంకొన్ని నిర్మాణ దశలో ఉన్నాయి. కశ్మీర్‌లో కంచి మఠం తరపున పది సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం శంకర జయంతి హోమాలు చేస్తున్నారు. ఈ సంవత్సరం కూడా చేశారు. ఈశాన్య భారతదేశంలో ఇపుడు వేదపాఠశాల ప్రారంభమయింది. గౌహతిలో పూర్వ తిరుపతి బాలాజీ మందిర్, పెద్ద కంటి ఆసుపత్రి– శంకరదేవ్ నేత్రాలయ ఉంది. గౌహతిలో భక్తి ప్రచారం చేసిన శంకర్‌దేవ్ అనే మహనీయుని పేరు మీద కంటి ఆసుపత్రి నిర్మించారు. దీనికి పీవీ నరసింహారావు గారు ప్రధానిగా ఉండగా స్థలం ఇచ్చారు. సిక్కింలో ఆంజనేయస్వామి దేవాలయం, శివాలయం, వేద పాఠశాల నడుస్తున్నాయి. నేపాలీ వారు వచ్చి సిలిగురి అనేచోట ఇవన్నీ నేర్చుకుంటారు. చికెన్ నెక్ అంటారు. ఇది దేశ భద్రతా కోణం నుంచి నిరంతరం జాగ్రత్తగా చూసుకోవలసిన చోటు. అక్కడ వేదపాఠశాల ఉంది. అండమాన్‌లో నేషనల్ ఇంటిగ్రేషన్ సెంటర్ ఏర్పాటుకు ప్రయత్నం జరుగుతున్నది. అరుణాచల్‌ప్రదేశ్‌లో శివాలయం, సూర్యుడికి, చంద్రుడికి గుడులు కట్టారు. గిరిజన సంస్కృతిలో సూర్యుడిని, చంద్రుడిని పూజిస్తారు. షిల్లాంగ్‌లో విద్యాభారతి సంస్థతో కలిసి కంచి కామకోటి విద్యాభారతి ఇంగ్లిష్ మీడియం స్కూల్ నడుస్తున్నది. అక్కడ విఘ్నేశ్వర గుడికట్టారు. గోవాలో బాలాజీ మందిర్ ఉంది. ఇపుడు సంస్కృతం, శాస్త్ర ప్రచారం కోసం పొదిలి (ఉమ్మడి ప్రకాశం జిల్లా) అనే గ్రామంలో 'సనాతన ధర్మ సేవాగ్రామం' ఉంది. అదే తరహాలో తెలంగాణలో కూడా సేవాగ్రామం



స్వామీజీతో జాగృతి ప్రతినిధులు

చేయటానికి ప్రయత్నం జరుగుతున్నది. గుంటూరు లోనూ కంటి ఆసుపత్రి ఉంది. ఇపుడు నార్సింగ్‌లో కంటి ఆసుపత్రి భవన నిర్మాణం కోసం భూమిపూజ జరిగింది. వచ్చే ఉత్తరాయణానికి, ఉగాదికి శంకర కంటి ఆసుపత్రి ప్రారంభమవుతుంది. తెలంగాణలో నాదస్వర పాఠశాల, శిల్పశాస్త్ర పాఠశాల, గుడికి అవసరమైన సిబ్బందిని సిద్ధం చేసుకోవడానికి మార్గదర్శనం చేయడం మా లక్ష్యం. ఇదంతా మఠంలో మౌలిక వసతుల కల్పన, సిబ్బందిని తయారు చేయడం అనే పథకం కింద జరుగుతున్నది. శిల్పులను తయారు చేయడం, అర్చకులను తయారు చేయడం, నాదస్వర నిపుణులను తయారుచేయటం, పూలమాలలు కట్టేవారి కోసం, సున్నం వేసేవారి కోసం శిక్షణ ఇస్తున్నాం. నేపాళంలో భారత్ సర్కార్ ఐఐటీ కళాశాల ఏర్పాటు చేయడానికి ప్రయత్ని స్తున్నది. ఇది మంచిది.

**దేవాలయం, ధర్మం విషయంలో ప్రతి హిందువు తప్పక నిర్వర్తించవలసిన విధి ఏమిటి?**

గుడులూ గోపురాలూ కట్టేశారు ఆ కాలంలో. మన కనీస బాధ్యత వాటిని పరిరక్షించుకోవడం. ఆలయం కేంద్ర బిందువుగా ఉన్న ధార్మిక దృష్టి, కళ, శాస్త్రం, శిల్పం వంటివాటినన్నింటినీ రక్షించు కోవాలి. అది సంస్కృతి వారసత్వంగా ఇచ్చిన సంపద. వచ్చే తరం వారికి అందించాలి. అందుకని హిందువు లందరూ తమ సంపాదనలో 10 శాతం కల్చరల్ ఎడ్యుకేషన్ కోసం ఖర్చు పెట్టాలి. అలాగే పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాలు ఎన్నో నిధులు ఖర్చు చేస్తుంటాయి. ఆ నిధులలో కనీసం 10 శాతం శాస్త్రీయ సంగీతం, నాట్యం, శిల్పకళ లాంటి వాటికి ఖర్చు చేయాలి.

**జాగృతి డెస్క్**

**(డా. కేకేవీ శర్మ, సీహెచ్ వినోద్‌ల సహకారంతో..)**

## సనాతన ధర్మ పరిచయ తరగతులు



స్కందగిరి ఆలయం


కంచి కామకోటి పీఠాధిపతులు శంకర విజయేంద్ర సరస్వతి స్వామి ఆదేశంతో మే 9వ తేదీ నుంచి 21 వరకు పద్నాలుగు రోజుల పాటు సనాతన ధర్మ పరిచయ తరగతులు జరిగాయి. ఇందులో సనాతన ధర్మం, నాట్యశాస్త్రం, చరిత్ర, పురావస్తు శాస్త్రం, ప్రకృతి, శిల్పశాస్త్రం, వాస్తు, జ్యోతిష్యం, తెలుగు సాహిత్యం, తెలుగు భాషా పరిచయం, ఆయుర్వేదం, గోసంరక్షణ, పతంజలి యోగాశాస్త్రాలు వంటి అంశాలను నిష్ణాతులు ప్రాథమిక అవగాహన కల్పించారు. బోధన పట్ల తరగతులకు హాజరైనవారు కూడా సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ అంశాల మీద మరింత అవగాహన కల్పించేందుకు తరువాత స్థాయిలో యోజన జరుగుతున్నది.



రాజ్య సభ సభ్యుడిగా (ఉత్తరప్రదేశ్ నుంచి) ఎన్నికైన డా॥ కె.లక్ష్మణ్ గారికి అభినందనలు...
అంతర్జాతీయ
యోగా దినోత్సవ
(జూన్ 21)
శుభాకాంక్షలు...
శ్రీమతి & శ్రీ చింతల అరుణ – సురేందర్ యాదవ్
నాగోల్ డివిజన్ కార్పొరేటర్
బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కోశాధికారి




మీ శక్తిని వ్యర్థమైన మాటలతో వృథా చేయక, మౌనంగా ధ్యానం చేయండి,
మనశ్శక్తిని సమీకరించి ఆధ్యాత్మిక శక్తిజనకంగా అవతరించండి...
అంతర్జాతీయ
యోగా దినోత్సవ
(జూన్ 21)
శుభాకాంక్షలు...
టి. సృజన్ కుమార్ రెడ్డి
సెక్రటరీ, బార్ అసోసియేషన్ ఆఫ్ హైకోర్టు, తెలంగాణ
టి. నర్సింహారెడ్డి, న్యాయవాది
బిజెపి సీనియర్ నాయకులు, తెలంగాణ

JOIN THE BRIGHT SIDE OF LIFE
YOGA
"YOGA IS THE WAY TO RELAX AND REJUVENATE.
YOGA IS THE WAY TO FIND YOURSELF AND CONNECT.
WISHING A VERY HAPPY YOGA DAY."
DR. Kilaru Dileep
योगस्थः कुरु कर्माणि सङ्गं त्यक्त्वा धनञ्जय।
सिद्ध्यसिद्ध्योः समो भूत्वा समत्वं योग उच्यते।। GITA-2.48
INTERNATIONAL DAY OF
YOGA
Vijayawada Parliament Contested Candidate(2019)
Krishna District Fencing Association (Chairman)


VEERA REDDY
CONSTRUCTIONS
KARRI VEERA REDDY
Chairman & Managing Director
తనువు, మనుస్సు, ఆత్మను ఏకం చేసే ఒక సాధనమే యోగా....
అంతర్జాతీయ
యోగా దినోత్సవ
(జూన్ 21)
శుభాకాంక్షలు...
President , Vivekananda nanda nagar colony
Yoga Centre. Kukatpally Mandal

జూన్ 13.. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు రోడ్డెక్కాయి. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రదర్శనలు చేశాయి. పార్టీ కార్యకర్తలు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కార్యాలయాల దగ్గర నిరసనలకు దిగారు. 'సత్యమేవ జయతే' అని రాసి ఉన్న ప్లకార్డులు ప్రదర్శించారు. నిషేధాజ్ఞలను లెక్కచేయకుండా ఆందోళనలు చేపట్టడంతో పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా ఢిల్లీలో కేసీ వేణుగోపాల్, అధీర్ రంజన్ చౌధరీ, భూపేశ్ బఘేల్, అశోక్ గెహ్లాత్, దిగ్విజయ్ సింగ్, ముకుల్ వాస్నిక్, జైరాం రమేశ్ తదితర సీనియర్ నాయకులు సహా కొందరిని అదుపులోకి తీసుకున్నారు. పోలీసులతో జరిగిన ఘర్షణలో చిదంబరంతో సహా కొందరు అగ్రనాయకులు గాయపడ్డారట.




# కాంగ్రెస్ నెత్తిమీద 'నేషనల్ హెరాల్డ్'

ఇంతకీ ఈ ఆందోళనంతా ఎందుకు జరిగిందో తెలుసా? ఇదేదో ప్రజా సమస్యలపై, ప్రభుత్వ వైఫల్యాలపై కాంగ్రెస్ పార్టీ చేస్తున్న పోరాటమని ఎవరైనా అనుకుంటే పప్పులో కాలేసినట్లే. నేషనల్ హెరాల్డ్ వార్తాపత్రికకు సంబంధించిన నగదు అక్రమ చెలామణి కేసులో విచారణకోసం హాజరు కావాలంటూ ఈడీ కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియా గాంధీకి, రాహుల్‌గాంధీకి నోటీసులు జారీచేసింది. ఈ కేసులో గతంలోనే జరిగిన విచారణ సందర్భంగా వీరిద్దరూ బెయిల్ తీసుకున్నారు. ఆ తర్వాత అప్పటికే పలుమార్లు నోటీసులు ఇచ్చినా వివిధ కారణాలతో ఇద్దరూ విచారణకు వెళ్లలేదు. చివరకు జూన్ 13న విచారణ ఎదుర్కోక తప్పలేదు. ఈలోగా సోనియా గాంధీకి కరోనా సోకి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. దీంతో రాహుల్ ఈడీ ముందు హాజరుకాక తప్పలేదు. ఈ కేసుకు సంబంధించి ఈడీ ముందు రాహుల్ విచారణకు హాజరు కావడం ఇదే తొలిసారి.

చిన్న ఎర వేసి పెద్ద చేపను పట్టడం ఎలాగో! కాంగ్రెస్ పాలక కుటుంబం చేసిన పని అలాగే ఉంది. దేశాన్ని అత్యధికకాలం పాలించిన ఈ పార్టీ హయాంలో ఎన్నో అక్రమాలు వెలుగుచూశాయి. లక్షలాది కోట్ల ప్రజాధనం దోచుకున్నారు. కానీ ఇప్పుడు పాలక కుటుంబం ఏకంగా పార్టీ ఆస్తులనే కొల్లగొట్టడం ద్వారా లక్షలాది మంది కార్యకర్తలను, వాటాదారులను మోసం చేసింది. పైకి అంతా సవ్యంగా ఉన్నట్లు కనిపించినా అసలు గుట్టు లోకానికి తెలిసిపోయింది. తప్పు చేసి దొరికిపోయాక 'ఉల్టా చోర్ కొత్వాల్‌కో మారా' అన్నట్లుగా ఇప్పుడు వ్యవహారం మెడకు చుట్టుకోవడంతో బీజేపీ కుట్ర అని గగ్గోలు పెడుతున్నారు. తమ పార్టీ అగ్రనేతలపై బీజేపీ ప్రభుత్వం అక్రమకేసులు పెట్టి, కక్షసాధింపు చర్యలకు దిగుతోందని కాంగ్రెస్ భజనపరులు ఆరోపిస్తున్నారు.

రాహుల్ విచారణను కాంగ్రెస్ పార్టీ రాజకీయ స్టంట్‌గా మార్చేసింది. విచారణ రోజున కార్యకర్తలు దేశవ్యాప్తంగా ఈడీ కార్యాలయాల ఎదుట నిరసనలకు దిగారు. నష్టాల్లో ఉన్న నేషనల్ హెరాల్డ్‌ను పత్రికను ఆదుకునేందుకు కాంగ్రెస్ పార్టీ రూ. 90 కోట్లు ఇచ్చిందని సమర్థించుకున్నారు. 2015లో ముగిసిన విచారణను మోదీ సర్కార్ మళ్లీ తెరపైకి తీసుకువచ్చిందని, బీజేపీ కుట్రలపై దేశవ్యాప్తంగా పోరాటం చేస్తాం అని అన్నారు. కాంగ్రెస్ నిరసనలను బీజేపీ తప్పుపట్టింది. అక్రమాలపై విచారణ జరిపితే ఎందుకు అడ్డుకుంటున్నారని కేంద్రమంత్రి స్మృతి ఇరానీ ప్రశ్నించారు. సోనియా గాంధీ ఆస్తులను రక్షించేందుకే కాంగ్రెస్ ఆందోళనలకు పిలుపునిచ్చిందన్నారు. చట్టానికి ఎవరూ అతీతులు కారని, అందులో రాహుల్ గాంధీ కూడా ఒకరని నొక్కి చెప్పారు.

**ఏమిటీ నేషనల్ హెరాల్డ్ కథ**

స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా భారతీయుల వాణిని వినిపించేందుకు స్థాపించిన పత్రిక 'నేషనల్ హెరాల్డ్'. 1938లో కాంగ్రెస్ పార్టీ అప్పటి అధ్యక్షుడు జవహర్‌లాల్ నెహ్రూ ఈ పత్రికను ప్రారంభించారు. కోటంరాజు రామారావు తొలి సంపాదకుడిగా బాధ్యతలు నిర్వహించారు. నెహ్రూ ప్రధానిగా బాధ్యతలు చేపట్టే వరకూ పాలకమండలి అధ్యక్షునిగా పనిచేశారు. క్విట్‌ఇండియా ఉద్యమ కాలంలో వచ్చిన ఆంక్షల కారణంగా 1942-45 మధ్య పత్రిక మూతపడింది. 1946లో మళ్లీ ప్రచురణ ప్రారంభించినపుడు మానికొండ చలపతిరావు (ఎంసీ) సంపాదకత్వ బాధ్యత తీసుకున్నారు. అప్పటినుంచి 1978లో మరోసారి మూతపడే వరకు ఎంసీ ఆ స్థానంలో కొనసాగారు. స్వాతంత్ర్యానంతరం కాంగ్రెస్ అధికార పత్రికగా నేషనల్ హెరాల్డ్ మారిపోయింది. ప్రధాని ఇందిరా గాంధీ విధించిన ఎమర్జెన్సీ తర్వాత (1977-79) కాంగ్రెస్ ఒడిదుడుకులు ఎదుర్కొన్నపుడు నేషనల్ హెరాల్డ్ మూతపడినా, మళ్లీ ప్రచురణ సాగించింది. 1986లో అప్పుల ఊబిలో కూరుకుపోయి మరోసారి ఆగిపోయే పరిస్థితి వచ్చింది. కానీ అప్పటి ప్రధాని రాజీవ్‌గాంధీ ఆదుకున్నారు. 1998లో లక్నో ఎడిషన్ మూతపడింది. కోర్టు ఆదేశం మేరకు తీర్చాల్సిన బకాయిల కోసం కొన్ని ఆస్తులను వేలం వేశారు. ఆ తర్వాత మరో పదేళ్లకు, అంటే ఏప్రిల్ 1, 2008న ఢిల్లీ ఎడిషన్ కూడా ఆగిపోయింది. అప్పుడు కేంద్రంలో కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ అధికారంలో ఉంది. పత్రికను మళ్లీ తెరిపించాలని ప్రయత్నాలు జరిగినా రాహుల్‌గాంధీ ఆసక్తి చూపించలేదని చెబుతారు.




# పిడుగు

### యంగ్ ఇండియన్ ముసుగులో కుట్ర

ఏజేఎల్ అసోసియేటెడ్ జర్నల్ లిమిటెడ్ సంస్థ ఆధ్వర్యంలో పత్రిక నిర్వహణ కొనసాగింది. ఇందులో 5 వేలమంది స్వాతంత్ర్య సమరయోధులు వాటా దారులు కాగా జవహర్‌లాల్ నెహ్రూ ప్రధాన దాతగా ఉన్నారు. దీనికి గాంధీ కుటుంబానికి విశ్వాసపాత్రుడు మోతీలాల్ ఓరా చైర్మన్. ఈయన కాంగ్రెస్ పార్టీకి కోశాధికారి కూడా. రాహుల్, ఆస్కార్ ఫెర్నాండెజ్ ఏజేఎల్‌లో డైరెక్టర్లుగా ఉన్నారు. 2009లో వరుసగా రెండోసారి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. ఏడాది తర్వాత 2010లో ఏజేఎల్ స్థానంలో యంగ్ ఇండియన్ లిమిటెడ్ (వైఐఎల్) పేరుతో మరో సంస్థను ప్రారంభించారు. ఇందులో కూడా మోతీలాల్ ఓరా, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ఆస్కార్ ఫెర్నాండెజ్ ఉన్నారు. పత్రికను తిరిగి ప్రచురిస్తామని ఈ మండలి ప్రకటించినా, అది జరగలేదు.

కాంగ్రెస్ పార్టీ 2011లో ఏజేఎల్‌ను యంగ్ ఇండియన్ లిమిటెడ్‌కు అప్పగించింది. అప్పటికి నేషనల్ హెరాల్డ్‌ను నిర్వహించిన ఏజేఎల్ రూ. 90 కోట్లు కాంగ్రెస్‌కు బాకీ పడినట్లు చూపించారు. వీటిని తీర్చడానికి కాంగ్రెస్ పార్టీ కోశాధికారిగా మోతీలాల్ ఓరా రూ. 90.25 కోట్లు అప్పుగా ఇచ్చారు. ఇదే కాకుండా, ఢిల్లీ బహదూర్‌షా జాఫర్ మార్గంలో ఉన్న నేషనల్ హెరాల్డ్ భవంతినీ, ప్రింటింగ్ యంత్రాన్ని అద్దెకు ఇచ్చారు. దాని మీద వచ్చే అద్దెను ఒక ప్రైవేటు సంస్థ వసూలు చేస్తున్నది. నేషనల్ హెరాల్డ్‌కు ఢిల్లీ సహా లక్నో, భోపాల్, ఇండోర్, ముంబై, పంచకుల (చండీగఢ్), పాట్నాలలో ఉన్న స్థిరాస్థుల విలువ దాదాపు రూ. 5000 కోట్లు. చివరికి కాంగ్రెస్ పార్టీ ఏజేఎల్‌కు తాను ఇచ్చిన రుణాన్ని రద్దుచేసి, ఈ ఆస్తులను యంగ్ ఇండియన్ లిమిటెడ్ పరం చేసింది. 2016లో ఏజేఎల్ మూడు భాషల్లో పత్రికలను పునఃప్రారంభించింది.

### సుబ్రహ్మణ్యస్వామి కేసుతో మలుపు

నేషనల్ హెరాల్డ్ వ్యవహారంలో ఏజేఎల్ అప్పులు, ఆస్తులన్నీ యంగ్ ఇండియా లిమిటెడ్‌కు దక్కిన వ్యవహారంపై అనుమానాలు మొదలయ్యాయి. క్రమంగా ఈ కుట్ర మొత్తం కీలక మలుపులు తీసుకుంది. నేషనల్ హెరాల్డ్ విషయంలో భారీ అవినీతి జరిగిందని ప్రముఖ న్యాయవాది, బీజేపీ సీనియర్ నాయకుడు సుబ్రహ్మణ్యస్వామి ఆరోపించారు. ఇందులో కాంగ్రెస్ పాలక కుటుంబానికి, ఇతర నేతలకు ప్రమేయం ఉందని ఆరోపిస్తూ స్వామి 2012లో ఢిల్లీ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తర్వాత కాలంలో మోతీలాల్ ఓరా, ఆస్కార్ ఫెర్నాండెజ్ మరణించగా ప్రస్తుతం సోనియాగాంధీ, రాహుల్‌గాంధీలు విచారణ ఎదుర్కొంటున్నారు. సోనియా, రాహుల్‌లకు ఈ వ్యవహారంలో ప్రమేయం ఉన్నట్లు ప్రాథమిక ఆధారాలు ఉన్నాయని పేర్కొంటూ ఢిల్లీ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ ఇద్దరికీ నోటీసులు జారీచేసింది.

### ఎన్నో అనుమానాలు

రాహుల్ డైరెక్టర్‌గా ఉన్న వైఐఎల్ మూలధన పెట్టుబడి రూ. 50 లక్షలు మాత్రమే. కోల్‌కతాకు చెందిన డొటెక్స్ మర్చెండైజ్ ప్రైవేట్ లిమిటెడ్ అనే డొల్ల సంస్థ నుంచి రూ. కోటి రుణం తీసుకుని అందులోంచి రూ.50 లక్షలను కాంగ్రెస్‌కు చెల్లించి నేషనల్ హెరాల్డ్‌పై హక్కులు పొందింది వైఐఎల్. ఏజేఎల్‌కు చెందిన మూతపడిన మీడియా సంస్థలను, వాటికి ఢిల్లీతో పాటు దేశవ్యాప్తంగా ఉన్న రూ.2 వేల కోట్లకు పైగా ఉన్న విలువైన ఆస్తులను వైఐఎల్ మోసపూరితంగా స్వాధీనం చేసుకుంది. 80 శాతం మంది వాటాదారులు మరణించిన కంపెనీ ఎలా బోర్డు తీర్మానంచేసి మెజారిటీ వాటాలు ఇవ్వగలిగింది?

నేషనల్ హెరాల్డ్ నుంచి రావాల్సిన బకాయి రూ.90.25 కోట్లకు గాను వైఐఎల్ నుంచి రూ.50 లక్షలు మాత్రమే తీసుకున్న కాంగ్రెస్.. మిగతా రుణం రూ.89.75 కోట్లను చెల్లించనవసరం లేకుండానే ఎలా మాఫీ చేసింది. ఏజేఎల్‌లో మిగిలిన వాటా దారులు శాంతిభూషణ్, మార్కండేయ కట్జూ తదితరుల అనుమతి లేకుండానే ఆ సంస్థకు చెందిన రూ. వందల కోట్ల ఆస్తులు సోనియా, రాహుల్ గాంధీలకు చెందిన వైఐఎల్‌కు ఎలా మళ్లాయి. నేషనల్ హెరాల్డ్‌కు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన రూ.90.25 కోట్ల అప్పు కూడా అక్రమమే. ఇన్‌కం టాక్స్ చట్టం మేరకు రాజకీయ పార్టీలు ప్రైవేటు కంపెనీకి రుణం ఇవ్వటం చట్టవిరుద్ధం.

### నెహ్రూ ఆశయాలకు కుటుంబీకులే తూట్లు

స్వాతంత్ర్య ఉద్యమకాలంలో నెహ్రూ స్థాపించిన పత్రిక స్ఫూర్తిని ఆయన వారసులుగా చెప్పుకునే 'గాంధీ'లు నీరుగార్చారు. ఆయన స్థాపించిన సంస్థ ఆస్తులను అక్రమమార్గంలో కొల్లగొట్టేందుకు యత్నించారు. జరిగిన పరిణామాలను చూస్తే వీరు నెహ్రూ కలల పత్రికను చిదిమివేయడానికి ఎంత పథకం పన్నారో సులభంగానే అర్థమవుతుంది. యంగ్ ఇండియన్ లిమిటెడ్‌లో తల్లీకొడుకులకు 76 శాతం వాటా ఉంది. మిగిలింది ఆస్కార్ ఫెర్నాండెజ్, మోతీలాల్ ఓరా పేరుమీద ఉంది. వారిద్దరూ ఇప్పుడు లేరు.

2010 నవంబర్‌లో కంపెనీని పెడితే డిసెంబర్‌లో తల్లీకొడుకులు అసోసియేటెడ్ జర్నల్స్ ప్రైవేట్ లిమిటెడ్ ముందు ఓ ప్రతిపాదన పెట్టారు. కాంగ్రెస్ పార్టీ మీ నుంచి తీసుకున్న అప్పును మేం తీరుస్తాం. దానికి బదులు కంపెనీలో వాటాలు ఇవ్వాలన్నదే ఆ ప్రతిపాదన. బోర్డు అందుకు అంగీకరించి 90 కోట్లకు సరిపడా షేర్లను మంజూరు చేసింది. సోనియా, రాహుల్ కాంగ్రెస్ పార్టీకి రూ. 50 లక్షలు చెల్లించారు. ఇది చాలంటూ మిగిలిన రుణం మాఫీ చేసింది పార్టీ. అంటే రూ. 50 లక్షలకు నేషనల్ హెరాల్డ్ ఆస్తులన్నీ తల్లీ కొడుకులకు వచ్చాయన్న మాట.

ఈ వివాదం నుంచి బయటపడతామని సోనియా, రాహుల్ మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తున్నారు. కానీ అదంత సులభం కాదు. కేసును ఎదుర్కోవడానికి కూడా వారు సిద్ధంగా లేరు. దేశాన్ని యాభై ఏళ్లకు పైగా పాలించిన కుటుంబంగా గుర్తింపు పొందిన తాము కోర్టు బోనులో నిలబడడం ఏమిటన్న అహంకారంలో వారు ఉండి ఉండవచ్చు. కానీ చట్టానికి ఎవరూ అతీతులు కాదు.


వాస్తవానికి ఈ కుట్ర వెలుగులోకి వచ్చింది యూపీఏ (కాంగ్రెస్) హయాంలోనే. అప్పుడు ప్రధానమంత్రిగా ఉన్నది మన్మోహన్‌సింగ్. కానీ ఇదంతా ఇప్పటి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, బీజేపీ కుట్ర అంటూ కాంగ్రెస్ పార్టీ ఆరోపిస్తోంది. ఈ వ్యవహారాన్ని పెద్దది చేసిన వ్యక్తి డా. సుబ్రహ్మణ్య స్వామి. ఆయనకు బీజేపీతో ఇప్పుడు సంబంధాలు అంతంత మాత్రమే. సోనియా, రాహుల్, కాంగ్రెస్ పెద్దలు అనుమానాలు నివృత్తి చేయకుండా ప్రత్యారోపణలు, ఎదురుదాడికి దిగడం వల్ల ఎలాంటి ప్రయోజనం లేదు.

వ్యాసకర్త : సీనియర్ జర్నలిస్ట్


మీ శక్తిని వ్యర్థమైన మాటలతో వృథా చేయక,
మౌనంగా ధ్యానం చేయండి.
మనశ్శక్తిని సమీకరించి
ఆధ్యాత్మిక శక్తిజనకంగా అవతరించండి...
అంతర్జాతీయ
యోగా దినోత్సవ
(జూన్ 21)
శుభాకాంక్షలు...
దామోదర జువెల్లర్స్, స్వాగత్‌కాంప్లెక్స్ మెయిన్‌రోడ్, మక్తల్,పాలమూర్ జిల్లా, తెలంగాణ


International
Yoga Day
(June 21)
ABN
Sri Kalki Real Estate
Kurnool
Office : 45/142-70-TR-A-1, A.B.N. Complex, Dwaraka Nagar,
Near International Function Hall, Kurnool, 6305459165 / 9440768615
A.B. NAIDU, Managing Director


అంతర్జాతీయ యోగా దినోత్సవ (జూన్ 21) శుభాకాంక్షలు....
SEVEN HILLS HIGH SCHOOL
SEVEN HILLS HIGH SCHOOL 46 MANCHERIAL
Mancherial, Telangana State. Ph : 98495462322
We the management established this institution in the year of 1976
SEVEN HILLS HIGH SCHOOL
President : GONE SHYAMSUNDER
Correspondent : GONE BHAGYALAXMI


Happy
DEEPAVALI
RAHUL
MULTI SPECIALITY HOSPITAL
DR. R. RAVINDRANATH REDDY
BJP State Excutive Member,
Telangana
DR.R.PARIJATHAM
MD.DGO
DR. HARIN REDDY ILLUR
MS (General &
Laparoscopic Surgen)
Regd. No. 08900
SERVING TO THE PEOPLE SINCE 43 YEARS
RAHUL MULTISPECIALITY HOSPITAL
KOTHAKOTA - 509381 , Wanaparthy Dist.

ఆజాదీ కా అమృత్ మహోత్సవ్

# ఆత్మనిబ్బరి... ప్రస

**అనుకున్నది సాధించడం, అందుకు కుటుంబ సంబంధాలనైనా పణంగా పెట్టడం, జైలు శిక్షను తృణప్రాయంగా భావించడం ఆయన నైజం. పర పాలనలో సుషుప్తిలో ఉన్న జాతిని తన ఉపన్యాసాల ద్వారా జాగృత పరచడం ఈయన అభిమతం. తమతమ ఆశయాలను సాకారం చేసుకున్న ఆ ఇద్దరే... ఆత్మకూరి గోవిందా చార్యులు, చెరుకువాడ వెంకట నరసింహం.**

పశ్చిమ గోదావరి జిల్లాలో ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధునిగా, ఆంధ్ర, ఆంగ్ల సంస్కృత భాషా పండితునిగా, పలుగ్రంథ రచయితగా, పత్రికా సంపాదకునిగా, శాసనసభ్యుడిగా, దళితజనోద్ధార కునిగా సుప్రసిద్ధుడైన ఆత్మకూరి గోవిందాచార్యులు తాడేపల్లిగూడెం తాలూకా అగ్రహారం గోపవరంలో 1895లో సంపన్న వైష్ణవ కుటుంబంలో వెంకట కృష్ణమాచార్యులు, సుభద్ర దంపతులకు జన్మించారు.

జిల్లాలో స్వాతంత్ర్యోద్యమం త్రిమూర్తులుగా పిలిచే గోవిందా, గోపాలా, నారాయణ (ఆత్మకూరి గోవిందాచార్యులు, కొవ్వలి గోపాలరావు, దండు నారాయణరాజు) ఆధ్వర్యంలో నడిచింది. దండు నారాయణరాజుతో కలసి 1920లో కలకత్తా, నాగపూర్‌లో జరిగిన అఖిల భారత కాంగ్రెస్ సమావేశాలకు హాజరై సహాయనిరాకరణ ఉద్యమానికి మద్దతుగా జిల్లా ప్రజల తరపున వాణిని విని పించారు.

గాంధీజీ స్వాతంత్ర్య సమరశంఖారావంతో ఉపాధ్యాయ ట్రైనింగు కోర్సును మధ్యలో వదిలి 1920 అక్టోబరు 13న ఆత్మకూరి జాతివిమోచ నోద్యమంలో ప్రవేశించారు.ఏలూరులో గాంధీ జాతీయ విద్యాలయం (1921) స్థాపకులలో వీరూ ఒకరు. ఏలూరులో ఖాదీ ఉత్పత్తి కేంద్రాన్ని నెలకొల్పారు. జిల్లాలో అనేక గ్రంథాలయాల స్థాపనకు, వాటి మనుగడకు కృషి చేశారు. జిల్లాలో స్కౌట్ శిక్షణ ఉద్యమాన్ని తీర్చిదిద్ది యువతలో జాతీయ భావాలను నింపారు. దళితజనోద్ధరణ లక్ష్యంలో కుటుంబ సమస్యలు ఎదురైనా చలించలేదు. జోసఫ్ అనే దళిత బాలుడిని (1923) తమ ఇంటి వద్దనే ఉంచుకుని విద్యావసతులు చేకూర్చగా, అది నచ్చని భార్య విడాకులు ఇచ్చినా చలించని దృఢసంకల్పుడు ఆచార్యుల వారు.

జాతీయభావాల వ్యాప్తికి, ప్రజాభిప్రాయాన్ని కూడగట్టటానికి పత్రికల అవసరాన్ని గుర్తించి గాంధీ జాతీయ విద్యాలయంలో స్వీయ సంపాదకత్వంలో 'సత్యాగ్రహి' (1923) అనే వారపత్రికను స్థాపించారు. కొన్నాళ్లకు ప్రభుత్వం ఆ ముద్రణా లయంపై దాడి చేయించింది. అక్కడి పరికరాలను స్వాధీనం చేసుకుని, అపరాధం క్రింద దానిని జప్తు చేసినట్లు ప్రకటించింది. అనేక సంవత్సరాలు స్వాతంత్ర్య ఉద్యమ భావాలు వెదజిమ్మిన పత్రిక చరిత్ర అలా ముగిసిపోయింది.

సహాయ నిరాకరణ ఉద్యమంలో భాగంగా– ప్రభుత్వానికి ఎలాంటి పన్నులు చెల్లించరాదని దండు నారాయణరాజు, ముష్టి లక్ష్మీనారాయణ తదితర నాయకులతో కలసి భీమవరం తాలూకాలో ప్రచారం చేశారు. విజయవంతమైన ఈ ఉద్యమాన్ని గాంధీజీ 'భీమవరం రెండవ బార్డోలీ'గా అభివర్ణించారు. ఆత్మకూరి కార్యకలాపాలకు ఆగ్రహించిన ప్రభుత్వం ఆయనపై నిఘా పెట్టింది. పన్నుల నిరాకరణను ప్రబోధించే పత్రాలు కలిగి ఉన్న ఆయనను 1922 జనవరి 30న ఏలూరు రైల్వే స్టేషనులో పోలీసులు అరెస్టు చేయగా, మెజిస్ట్రేట్ ఏడాది కఠిన జైలు శిక్ష విధించారు. అదే ఏడాది జూలైలో ఆయన కీళ్ల నొప్పులు, క్షయవ్యాధితో తీవ్ర అనారోగ్యం పాలుకావడతో ముందుగానే జైలు నుంచి విడుదల చేశారు. కోలుకున్న తరువాత గాంధీజీ సిద్ధాంతాల నిర్మాణ కార్యక్రమాలపై నిరంతరం కృషి చేశారు.

ఖద్దరు ప్రచారంలో భాగంగా మహాత్మాగాంధీ 1929 ఏప్రిల్ 23 నుంచి 28వ తేదీ వరకు జిల్లాలో పర్యటించగా దండు నారాయణరాజు తదితర మిత్రులతో ఘన స్వాగతం పలికి, పర్యటన ఆసాంతం గాంధీజీ కారుకు దారిచూపుతూ ముందు నడిచారు. లాహోరు తీర్మానం ప్రకారం 1930 జనవరి 26న ఏలూరులో ప్రప్రథమంగా స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకున్నారు. గజవల్లి రామచంద్రరావు అధ్యక్షత వహించిన సమావేశంలో బందా వియ్యన్న త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. గోవిందాచార్యులు లాహోరు తీర్మానాన్ని ప్రజలకు చదివి వినిపించారు. అదే ఏడాది మార్చి 21న అహ్మదాబాద్‌లో జరిగిన అఖిల భారత కాంగ్రెస్ సమావేశానికి హాజరైన ఆయన మార్చి 28న ఏలూరులో తన అధ్యక్షతన కాంగ్రెస్ సభను నిర్వహించారు. అహ్మదాబాద్ సమావేశ విశేషాలను వివరిస్తూ 'మహాత్ముడు ఉప్పు శాసనోల్లంఘనకై దండికి బయలుదేరారు. ఆయన స్ఫూర్తితో మార్చి 31న ఏలూరు నుండి మట్లపాలెం బయలుదేరే ఉప్పు శాసనోల్లంఘన సత్యాగ్రహ దళంలో పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొనాలి' అని పిలుపునిచ్చారు.

ఆత్మకూరి, దండు నేతృత్వంలో శాసనోల్లంఘన దళం జయజయ ధ్వానాలతో మట్లపాలెం బయలు దేరింది.అనారోగ్యంతో, కీళ్ల నొప్పులతో ఉన్నా గోవిందాచార్యులు సత్యాగ్రహులను ఉత్సాహపరుస్తూ ముందుకు నడిపారు. శాసనోల్లంఘన ఆరోపణపై గోవిందాచార్యులను మరోసారి (1932 జనవరి 7) అరెస్టు చేయగా, ఏలూరు సబ్ మెజిస్ట్రేట్ ఆయనకు ఎనిమిది నెలలు కఠిన జైలు శిక్ష విధించారు. ఆయనకు అనారోగ్యం తిరగబెట్టడంతో వి.వరదరాజులునాయుడు వంటి మిత్రుల విన్నపం మేరకు ప్రభుత్వం మార్చి 1న విడుదల చేసింది.



ఆత్మకూరి గోవిందాచార్యులు

గాంధీజీ 1940 అక్టోబరు 17న ప్రారంభించిన వ్యక్తి సత్యాగ్రహ స్ఫూర్తితో ఆయన అనుమతిపై అదే ఏడాది డిసెంబర్ 10వ తేదీన పిప్పరలో ఆ తరహా కార్యక్రమాన్ని ప్రారంభించారు. 'ప్రపంచయుద్ధంలో బ్రిటీష్ ప్రభుత్వానికి సైనికులను పంపడం కానీ, ధన సహాయం కాని చేయరాదు. సహాయ నిరాకరణను అహింసా పద్ధతులలో పకడ్బందీగా ఆచరించాలి' అని ఉత్తేజిత ప్రసంగాలు ఇవ్వడంతో ప్రభుత్వం వెంటనే అరెస్టు చేసి 9 నెలలు సాధారణ

# ంగ కేసరి



**డా. గాదం గోపాలస్వామి**
**రిటైర్డ్ ప్రిన్సిపాల్**

కారాగార శిక్ష 200 రూపాయలు జరిమానా విధించి వెల్లూరు జైలుకు తరలించింది. అక్కడి నుంచి విడుదల అనంతరం నెల్లూరు జిల్లా పల్లిపాడు సత్యాగ్రహ శిబిరంలో ఒక సంవత్సరం గడిపారు. తీవ్ర అనారోగ్య పరిస్థితిలోనూ క్విట్ ఇండియా ఉద్యమానికి (1942) సహక రించారు.

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యునిగా, అఖిల భారత కాంగ్రెస్ కమిటీ సభ్యునిగా చిరకాలం విశిష్టసేవలు అందించారు ఆత్మకూరి. మదరాసు



చెరుకువాడ వెంకట నరసింహం

లెజిస్లేటివ్ సభ్యునిగా(1940–1952), పశ్చిమ గోదావరిజిల్లా బోర్డు మెంబరుగా ఆరేళ్లు వ్యవహరించారు. లండన్ 'రాయల్ ఏషియాటిక్ సొసైటీ' సభ్యుడిగా విద్యా రంగంలో నాణ్యతా ప్రమాణాల కల్పనకు కారకులయ్యారు.

'భారతదేశ ఆర్థిక చరిత్ర' అనే గ్రంథాన్ని రెండు సంపుటాలుగా 1934లో ప్రచురించారు. 'భారత రాజ్యాంగము' అనే గ్రంథాన్ని 3 సంపుటాలుగా రచించారు. 'మహాత్మా గాంధీ జీవితం' అనే గ్రంథాన్ని వెలువరించారు. వీరి ఆధ్యాత్మిక రచనలు 'గోవింద రామాయణము', 'ఉత్తర రామచరిత్ర' ప్రసిద్ధ గ్రంథాలు. స్వాతంత్ర్య సమరయోధుడిగా, ఆధ్యాత్మిక వేత్తగా ఘనకీర్తినొందిన ఆత్మకూరి గోవిందాచార్యులు తమ 78వ ఏట (1973 డిసెంబర్ 9) కీర్తి కాయులయ్యారు.

**మహావక్త 'చెరుకువాడ'**

గంగాఝరి వంటి ఉపన్యాస పటిమతో పర ప్రభుత్వంపై విమర్శల వర్షాన్ని కురిపించి, తెలుగు వారిలో జాతీయ భావాన్ని, స్వేచ్ఛా పిపాసను రగిల్చిన మహావక్త 'ఆంధ్ర డెమొస్తనీస్' చెరుకువాడ వెంకట నరసింహం. కృష్ణా జిల్లా దివి తాలూకా, ఘంటసాల గ్రామంలో మార్చి 1, 1887న సీతారామయ్య, లక్ష్మీనరసమ్మ దంపతులకు జన్మించిన ఆయన ప్రాథమిక విద్య మేనమామల ఇంట (యార్లగడ్డలో) సాగింది. బందరులో మెట్రిక్యులేషన్ చదివి మద్రాసు విశ్వ విద్యాలయ స్థాయిలో ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణు లయ్యారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా న్యాయశాస్త్ర చదువుకు స్వస్తి చెప్పారు. 1907లో జవారు పేట పాఠశాలలో కొద్ది కాలంలో ఉపాధ్యాయునిగా పనిచేశారు. గుంటూరు నుంచి వెలువడిన 'దేశాభి మాని' పత్రికలో (1908–09), మరికొంత కాలం 'కృష్ణా పత్రిక'లో ఉప సంపాదకునిగా పనిచేశారు. గుడివాడ తాలుకా, కౌతవరంలో 'ఆంధ్రలక్ష్మి జాతీయ విద్యాలయం' (1910–18) స్థాపించి ప్రధానోపాధ్యా యునిగా అనేక మంది ఉత్తమ విద్యార్థులను, దేశభక్తులను తయారుచేశారు. 1919లో బందరు జాతీయ కళాశాలలో అధ్యాపకునిగా చేరారు. ఆ తరువాత కొంతకాలానికే గాంధీజీ ఇచ్చిన సహాయ నిరాకరణ ఉద్యమానికి నాటి చాలా మంది నాయ కుల మాదిరిగా ప్రభావితులయ్యారు. ఆ ఉద్యమ ప్రచార సారథిగా అనేక జిల్లాలలో పర్యటించారు. 1920 అక్టోబరు 30న తణుకు తాలూకా కాంగ్రెస్ ప్రథమ సమావేశంలోను, ఆ మరునాడు నరసాపురం తాలూకా కాంగ్రెస్ సమావేశంలోను, ఆ వెంటనే (నవంబరు 1) తణుకు తాలూకా కాంగ్రెస్ ద్వితీయ సమావేశంలోను ఉద్వేగంగా ప్రసంగించారు.

ఖద్దరు ప్రచారయాత్రలో భాగంగా బందరులో (1929) గాంధీజీ చేసిన ప్రసంగాన్ని చెరకువాడ చక్కటి తెనుగులో అనువదించి సభికుల మన్ననలు అందుకున్నారు. ఆయన 1930 ఉప్పు సత్యా గ్రహంలో పాల్గొన్నందుకు రాజమండ్రి, నెల్లూరు, కడలూరు జైళ్లలో ఏడాది పాటు కఠిన శిక్షను అనుభవించారు.

1919 చట్ట ప్రకారం జరిగే ఎన్నికల్లో ఎవరూ పోటీ చేయరాదని, ఓటు వేయరాదని పిలుపు నిచ్చారు. ఆయన ప్రబోధం ప్రజల ఆమోదాన్ని పొందింది. జిల్లాలో 5 శాతానికి మించి ఓటింగులో పాల్గొనలేదు. సులభ, సత్వర న్యాయకోసం పంచాయతీ న్యాయస్థానాలు ఏర్పరచుకుని, ప్రభుత్వ కోర్టులను బహిష్కరించాలని ఏలూరులో జరిగిన (1921 జనవరి 1) మహాసభలో పిలుపునిచ్చారు. ఆయన ఉపన్యాసాలు వినటానికి ప్రజలు తండోపతండాలుగా తరలి రావడాన్నిబట్టి వారి వాక్ ప్రవాహ వైదుష్యం అర్థమౌతుంది.

చెరుకువాడ వారి ఉపన్యాస పటిమను ముచ్చటించేటప్పుడు ఒక సంఘటనను ఉదహ రిస్తుంటారు. ఒకనాడు 'కృష్ణాపత్రిక' కార్యాలయంలో భోగరాజు పట్టాభి సీతారామయ్య తదితర మిత్రులు సమావేశమైనప్పుడు కౌతా రామశాస్త్రి వారిని ఉద్దేశించి 'పట్టాభీ! నీవు అసంఖ్యాకంగా అంకెలు క్రోడీకరిస్తూ బ్రహ్మాండంగా ఉపన్యాసం సాగించినా, నేను సమాసాలు గుప్పుతూ కఠిన భాషా ప్రయోగంతో అనర్గళంగా ఉపన్యసించినా, కృష్ణారావు తన సంపాదకీయంలోనూ ప్రసంగించినా ప్రజలకు చేరేది తక్కువ. దీనికంటే మనం మనకు తెలిసిన విషయాలు నరసింహం గారికి చెబితే ఆయన ప్రజల హృదయా లకు హత్తుకొనేటట్లు పిట్టకథలతో, ఉపమానాలతో హాస్యరసాన్ని మిళితం చేస్తూ ఉపన్యసిస్తే ఎక్కువ లాభం ఉంటుంది. దాని వలన ప్రజలకు, దేశానికి ప్రయోజనం కలుగుతుంది' అన్నారట.

ఉపన్యాస ఝరితోపాటు అద్భుత రచనా పాటవం కలిగిన చెరుకువాడ స్వరాజ్యదర్పణ, శాసనసభలు, మల్లుతాను మహాసభ, అరణ్య రోదనము, హక్కు విడుదల దస్తావేజు, రాజకీయ పంచాంగం అనే గ్రంథాలను రాశారు. చెరకువాడను సమకాలీన సమాజం 'భీమడింఢిమ', 'ఉపన్యాస కేసరి', 'ఉపన్యాస చక్రవర్తి', 'చెరకురస ప్రవాహం' బిరుదులతో సత్కరించింది.


పరాయిపాలకులను గడగడలాడించి, జాతీయ ఉద్యమంలో సర్వస్వం త్యాగం చేసిన చెరకువాడ వంటి నేతలు స్వప్రజల మన్ననలు అందుకోలేక పోయారని, అవకాశవాద రాజకీయాలలో ఇమడలేక పోయారని వ్యాఖ్యలు ఉన్నాయి. 1952 ఎన్నికలలో ప్రజాపార్టీ తరఫున బందరు అసెంబ్లీ నియోజక వర్గం నుండి పోటీ చేసి ఓటమిపాలు కావడాన్ని ఇందుకు ఉదహరిస్తారు. కాంగ్రెస్ రాజకీయాలలో తలమున కలవుతూ, ఉపన్యాస కేసరిగా తిరిగిన 'నరసింహం' గారు ఆర్థిక ఇబ్బందుల్లో పడినప్పుడు ఆయన రాజకీయ శిష్యులు గొట్టిపాటి బ్రహ్మయ్య, నార్ల వెంక టేశ్వరరావు, మోటూరి సత్యనారాయణ మున్నగు వారు కొంత మొత్తం సమీకరించి అందించారు. శేష జీవితంలో మానసిక, ఆర్థిక, ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటూ చెరుకువాడ 1964 జూన్ 23వ తేదీన తనువు చాలించారు.

**'భారత స్వాతంత్ర్యోద్యమంలో పశ్చిమగోదావరి జిల్లా యోధులు' నుంచి**


BEST IN ACADEMICS - TOP IN PLACEMENTS
SREE VENKATESWARA
GROUP OF COMMERCE COLLEGES
Since 2007
M. Indira
Vishala Kulkarni
Durga Agarwal
INTER
MEC, MPC
CEC
DEGREE
B.COM
BBA
INTERGRATED COURSES
Civils
CA
Placement 100% Assistance
DILSUKHNAGAR-11277, NARAYANAGUDA-11093
84 66 99 58 10 / 11 / 12
www.svcollegeshyd.com


International
Yoga Day
(June 21)
VIRAT PRINTERS
Multicolour Offset Printer
Fathe Nagar, Hyderabad
OMPRAKASH JHAWAR - 092461 14011

# స్థితిమంత జీవితానికి స్థితప్రజ్ఞత




జీవితంలో పరిపూర్ణత సాధించి మనిషి 'మనీషి'గా ఎదగాలంటే స్థితప్రజ్ఞత అవసరం. అది లేనినాడు మనసు అదుపుతప్పి విపరీత పరిణామాలకు దారితీయవచ్చు. తొందరపాటు నిర్ణయాలు తీసుకోవడంలో వయో, లింగభేదాలు కనిపించడం లేదనేందుకు మాధ్యమాలలో తరచూ వచ్చే వార్తా కథనాలే రుజువు. పరీక్ష తప్పినందుకు, ఇష్టపడిన వారు ప్రేమించలేదని, వస్తువులు-దుస్తుల వంటివి కొనివ్వలేదని,సినిమాకు వెళ్లవద్దన్నారని, కూర రుచిగా వండలేదని...లాంటి కారణాలతో అనేకుల నూరేళ్ల జీవితాలు అర్ధాంతరంగా తెలవారుతున్నాయి. మనోస్థైర్యాన్ని పెంచుకొని ఇలాంటి వాటిని అధిగమించేందుకు యోగా దివ్యౌషధమని అనుభవజ్ఞులు చెబుతారు.

చిన్నపాటి కారణాలతో దంపతులు విడిపోవ డానికి, ఏవో సమస్యల పేరుతో ఆత్మహత్యలకు పాల్పడడానికి స్థితప్రజ్ఞత, ఆలోచన లేమి, తొందర పాటు నిర్ణయాలు వంటివి కారణమని చెబుతారు. 'ఇలా చేయడం అవసరమా? ఇది తగునా?' అని కొన్ని క్షణాలు ఆలోచిస్తే లేదా మనసులో విశ్లేషించు కుంటే ఇలాంటి అనర్థాలకు ఆస్కారమే ఉండదు..

***'జాతస్య మరణం ధ్రువమ్'***... జననం ఉన్నప్పుడు మరణమూ అనివార్యం. సహజ, హఠాన్మర ణాలో అయితే ఏమో కానీ, అందుకు భిన్నంగా భగవంతుడు ప్రసాదించిన జీవితాన్ని మధ్యలో తుంచేసుకోవడం ఎంత వరకు సబబు? అనేది ఆలోచనీయాంశం.

మనసు కోరికల పుట్ట. ఒక కోరిక తీరిన వెంటనే మరోటి పుట్టుకొస్తూనే ఉంటుంది. ఆ కోరికలను సాకారం చేసుకునేందుకు శక్తిమేరకు పాటుపడతారు, సాధిస్తారు. అదే సమయంలో ఏ మాత్రం చిన్న తేడా వచ్చినా భరించలేరు. ముఖ్యంగా సున్నిత మనస్కులకు అల్ప అంశం కూడా అనల్పం అనిపిస్తుంటుంది.

సమస్యలకు ఆత్మహత్యే పరిష్కారమనుకుంటే, పెద్దపెద్ద సమస్యలను అధిగమించి, తరతరాలకు ఆదర్శంగా నిలిచిన పురాణపురుషులు, ఆధునిక మహనీయుల మాటేమిటి? చిన్నపాటి కారణాలకే కుంగిపోయి నిరాశ నిస్పృహల పాలయ్యే నేటి తరం, ముఖ్యంగా యువత శ్రీరాముడు, శ్రీకృష్ణలాంటి పురాణపురుషుల, అవరోధాలను అధిగమించి విజయాలు సాధించిన మహనీయుల నుంచి గ్రహించవలసినవి ఎన్నో ఉన్నాయి.



**డా॥ ఆరవల్లి జగన్నాథస్వామి**
సీనియర్ జర్నలిస్ట్

'కుమారా! రేపు నీకు పట్టాభిషేకం. అందుకు దీక్ష ప్రక్రియ స్వీకరించు' అని దశరథుడు చెప్పగా 'సరే!' నంటూ వినయంగా తలూపాడు రాముడు. అంతలోనే..'రామా! నువ్వు జటాధారివై, మునివృత్తి స్వీకరించి పద్నాలుగేళ్లు వనవాసం గడపాలి. మీ తండ్రి నిర్ణయించిన పట్టాభిషేక ముహూర్తమే నీ వనవాసానికి ప్రయాణ ముహూర్తం' అని చెప్పింది పినతల్లి కైక. 'మీ ఆజ్ఞ శిరోధార్యం' అన్నాడు అంతే వినయంగా. తండ్రి చెప్పిన శుభవార్తకు పొంగలేదు, పినతల్లి వెల్లడించిన చేదు సమాచారానికి కుంగనూ లేదు. అదీ స్థితప్రజ్ఞత.

శ్రీకృష్ణుడు పుట్టినప్పటి నుంచి నిందలు, ఎత్తి పొడుపులు భరించాడు. విమర్శలు, అవమానాలను, అపజయాలను ఎదుర్కొన్నాడు. అడుగడుగున గండాలన్నీ ఎదురీది నిలిచాడు, శ్యమంతకమణి విషయంలో నిర్దోషిత్వాన్ని నిరూపించుకున్నాడు. సత్రాజిత్ పొరపాటు గ్రహించి మన్నింపు కోరాడు. నీలాపనింద తొలగించు కోవడంలో విజయం సాధించిన దేవకీనందనుడు ఆయన తెగడ్తకు కుంగలేదు. పొగడ్తకు పొంగలేదు. స్థితప్రజ్ఞతను ప్రదర్శించాడు. ఆ స్ఫూర్తితోనో ఏమో....

**'దుఃఖేష్వనుద్విగ్నమనాః సుఖేషు విగతస్పృహః**
**వీతరాగభయక్రోధః స్థితధీర్మునిరుచ్యతే'**...

కష్టాలు, దుఃఖం ఎదురైనప్పుడు కుంగిపోకుండా, ఐశ్వర్యం, సుఖాలు వచ్చినప్పుడు పొంగిపోకుండా స్థితప్రజ్ఞతగా ఉండాలని బోధించాడు.

**'శోకో నాశయతే ధైర్యం శోకో నాశయతే శ్రుతమ్**
**శోకో నాశయతే సర్వం నాస్తి శోకసమో రిపుః'**

(శోకం ధైర్యాన్ని పోగొడుతుంది. శోకం వల్ల ఎన్నెన్నో అనర్థాలు సంభవిస్తాయి. శోకం చదువును, విజ్ఞానాన్ని వివేకాన్ని కూడా పోగొడుతుంది. శోకంతో సమాన మైన శత్రువే వేరొకరు లేరు) అని రామాయణోక్తి ఉద్బోధిస్తోంది.

'గమ్యం స్థిరంగా ఉండాలి. మార్గం కచ్చితంగా నిర్ణయించుకోవాలి. ప్రయత్నంలో రాజీ పడకూడదు. అప్పుడే విజయం వారి సొంతమవుతుంది' అని రామకృష్ణ పరమహంస,

*'కలకానిది విలువైనది బ్రతుకు*
*కన్నీటి ధారలలోనే బలిచేయకు*
*........................*
*అగాధమౌ జలనిధిలోన*
*ఆణిముత్యమున్నటులే*
*శోకానా మరుగునదాగి*
*సుఖమున్నదిలే....'* అని ప్రతి సమస్యను శోధించి సాధించాలని సినీ కవి హితవు పలికారు.

జీవితం సముద్రం లాంటిది. సముద్రం అందరికి ఒకటే అనిపించినా కొందరికి ముత్యాలు లభిస్తే, కొందరికి మత్స్యాలు దొరకుతాయి. సంసార సాగరం కూడా అలాంటిదే. ఆశించినవన్నీ దక్కకపోవచ్చు. ఫలితం ఏదైనా సమదృష్టితో స్వీకరించగలగాలి. ముఖ్యంగా ఉజ్వల భవిష్యత్ ఉన్నవారు చిన్నపాటి కారణాలతో అర్ధాంతరంగా జీవనయాత్ర ముగిం చడం బాధాకరం. పిల్లల్లో ఆత్మస్థైర్యం నింపేందుకు తల్లిదండ్రులు వారిలో ఆధ్యాత్మిక భావనను అలవరచాలి, యోగాభ్యాసాన్ని ప్రోత్సహించాలి. జీవితం సవాళ్లమయమని, పొరపాట్లు, వైఫల్యాలు, అవమానాలు, నిరాశ, నిస్పృహ, తిరస్కారాలు బతుకుబాటలో భాగమేనని, వీటిని ఎదుర్కోకుండా ఎవరూ ఏదీ సాధించలేరని అనుభవజ్ఞులు చెబుతారు. వారి ఆ మాటల్లోనే స్థితప్రజ్ఞత ప్రాధాన్యం, ఆవశ్యకత దాగి ఉంది. దానిని ఒడిసి పట్టుకోవడం పైనే విజ్ఞత ఆధారపడి ఉంటుంది. ★

అవి ఏ మొక్క ఆకులో మరి, పక్కనే ఉన్న చిన్న గుడ్డ మూటలో నుంచి ఇంకో నాలుగు తీసి అరచేతిలో పెట్టుకుని ఒక్క నిమిషం బాగా నలిపి, వంచి ఉన్న బూతా ఎఱ్రేసు మెడ మీద పడేలా నాలుగు చుక్కలు పిండాడు ఉగ్గిరంగి రామన్న. ఒక ఘాటైన వాసన గుప్పుమంది. నెమ్మదిగా మొదలైన నెగళ్లు ఇప్పుడు చురచుర మండుతున్నాయి. మెడ మీద నుంచి భుజం మీదకి జారుతున్న పల్చటి పసరు మీద చేతులు వేసి వేగంగా మళ్లీ మర్దనా చేయడం మొదలు పెట్టాడు కారంగి నాగులు. ఇద్దరిదీ మఱ్రిపాలెమే. ఇద్దరూ దాదాపు పాతికేళ్ల వాళ్లే.

"ఎఱ్రేసు! ఎలా ఉందిరా?" రెండు నిమిషాలు మర్దనా చేసిన తరువాత అడిగాడు రామన్న. ఆ మాట వినపడనట్టు అటే చూస్తున్నాడు ఎఱ్రేసు. చలికి దాదాపు జ్వరం వచ్చినట్టే ఉంది అతడికి. "మాట్లాడ వేంటి?" పక్కనే గొంతుక్కూర్చుని ఉన్న అతడి భార్య బాధను దిగమింగుకుంటూ అంది. తన బలమైన చేతులతో రుద్దుతున్నాడు నాగులు. ఆ బాధను ఓర్చుకుంటూ మధ్య మధ్యలో కళ్లు మూస్తున్నా, నెగడులో నుంచి లేస్తున్న జ్వాలలనే తీక్షణంగా చూస్తున్నాడు ఎఱ్రేసు. అతడి కళ్లలో నెగడు బాపతు జ్వాల ప్రతిబింబిస్తోంది. అది నేల మీద నెగడుదేనా? అతడి గుండెలో మండుతున్న అగ్ని గుండానిది కూడా కావచ్చు. "ఎలా ఉందంటే మాట్లాడవేరా?" మళ్లీ అన్నాడు నాగులు. "రుద్దుతున్నంత సేపూ బాగానే ఉంటది. రుద్దుడు ఆపితే మళ్లీ మొదలు, నొప్పి" అన్నాడు ఎఱ్రేసు. "ఈ రోడ్డు పనైన తర్వాతైనా నర్సీపట్నం డాట్రుగారి దగ్గరకి ఎల్లిరారా! దేవుడంటోడు." సలహా ఇచ్చాడు రామన్న, రెండు నిమిషాలు ఆలోచించి. అంటే తేతలి సత్యనారాయణ మూర్తిగారన్న మాట.

బాస్టియన్ దెబ్బలకి ఇంటికెళ్లి మంచం పడుతున్నారు. పసర్లతో ఏది తగ్గుతుందో, ఏది తగ్గదో అతడికి తెలుసు. మనిషి ప్రాణమంటే గొప్పదనీ తెలుసు. కానీ డాక్టర్ మూర్తి ఇక్కడే తిరుగుతున్న విషయం వాళ్లకి తెలియదు.

* * *

రెండు కొండముచ్చులు మొండిగా అన్నం కుండల వైపు వస్తుంటే ఒక ముసలమ్మ చూసి, చటుక్కున లేచి కఱ్రతో కదిలింది. గాల్లో విసురుగా తిప్పింది. భయంకరంగా అరుస్తూ వెనక్కి తగ్గాయి. వచ్చి కూర్చుంటూ అందామె, బాధగా. "ఆడికి ఇంకా నూకలున్నాయి భూమ్మీద, అమ్మోరి దయుంది బతికాడు! అలా చేస్తే మడుసులు బతుకుతారా? "బూతా ఎఱ్రేసు మీద నిన్న జరిగిన ఘోరం గురించే అనుకుంటున్నారు వాళ్లు. "ఈ దొర అసలు కొండోళ్లని బతకనిస్తాడా? ఈయన కొట్టే దెబ్బలకి ఇంటికెళ్లి చచ్చిపోతన్నారంట!" మరో వృద్ధురాలు అంది. "కొండోళ్లని కాదే, అసలు అడవిని బతకనిస్తాడా అని అడుగు." అన్నాడు రామునాయుడు, ఒక్కసారిగా అతడి కళ్లలో నీళ్లు ఉబికాయి. "ఎలాంటి బతుకు ఎలాగయిపోయిందో చూసావంటే!? ఏం పాపం చేసారు ఈళ్లంతా!" దగ్గుత్తికతో అన్నాడు రామునాయుడు. ఆగిఆగి అంటున్నాడతడు. కాదు, అతడి జీవితానుభవం ముక్కలు ముక్కలుగా మాటలతో కలసి బయటపడుతోంది. "ఇదేదో కొండోళ్లకి శాపంలాగే ఉంది. నూరేళ్ల శాపమో, ఏమో! మీకు తెలుసంటే! నా చిన్నప్పుడు అడవి అంటుకుంటే మా కొంపల మీద పడి ఈడ్చుకు పోయేవారు ఎఱ్రబుట్టలోళ్లు. అంటుకున్న అడవిని మేం ఆర్పాలి. అడవి అంటుకోవడం అంటే ఎలా ఉంటది! దావాగ్ని అంటారు. భూమ్యాకాశాల కింద అంతా ఎఱ్రని మంట. భగభగలాడిపోతుంటది. అదేం ఆకలో అగ్నిదేవుడికి ! కసొచ్చినట్టు ఆడతాయి మంటలు. పిచ్చెత్తినట్టు ఎగురుతాయి. రెప్పపాటులో మండిపోతుంటదంతా. పచ్చని చెట్టనీ లేదు, ఎండు






# లంబసింగి రోడ్డు

డా॥ గోపరాజు నారాయణరావు

కొమ్మా లేదు. అంతా బూడిదే. కిందో, పక్కనో, పైనో ఎక్కడో ఉంటది జల. అక్కడ నుంచి రాత్రనక పగలనకా నీళ్లు పట్టుకెల్లి ఆర్పేవాళ్లం. అందుకు ఏదైనా ముట్టచెప్పేవారా? ఎర్రని ఏగాణి కూడా విదిల్చేవాళ్లు కాదు. కాలుతున్న అడవి దగ్గరకెళ్లడ మంటే చావుకు సిద్ధపడడమే. ఎంత వేడో. రెండు, మూడు రోజులు కాలతానే ఉంటాది. దాన్ని ఆర్పాలి. ఒళ్లు కాలేది. జాగర్తగా లేకపోతే బతుకే బుగ్గయ్యేది!" ఒక నిమిషం ఆగి అన్నాడు. "ఈళ్లు అడివిలో చెట్లు నరుకుతారు. వాటిని ముక్కలు చేసి, భుజాల మీద మోసుకుని కొండసంత కాడికో, కృష్ణదేవిపేటకో కొండోళ్లు మోసుకురావాలి. దానికీ చిల్లిగవ్వ ఇచ్చేవారు కాదు. భుజం జారినా, కాలు ఇరిగినా బతుకంతా అంతే." ఈసారి రోడ్డు పని చేస్తున్న వాళ్ల కేసి చూపుడు వేలితో చూపిస్తూ అన్నాడు. "ఆళ్లు చూడు. తలెత్తకుండా పనిచేస్తన్నారు. ఆళ్లంతా పులిబిడ్డలు. ఇప్పుడు కాడికింద ఎద్దులైపోయారు.

అందులో చిరతలని తరిమినోళ్లుంటారు. పులులని ఎదిరించిన వాళ్లుంటారు. ఎలుగొడ్లతో కలబడిన వాళ్లుంటారు. ఇప్పుడా పౌరుషం ఏమైంది? కర్మ. ఒకసారి బానిసయ్యాక మళ్లీ మామూలు మనిషి కావాలంటే తపస్సు చెయ్యాలి. ఈళ్లకి ఈ శాపం నుంచి మోక్షం ఎప్పుడో !?"

* * *

చుట్టూ వేసిన నెగళ్లు మండుతూనే ఉన్నాయి. ఆరోజు మాత్రం ఆ గూళ్ల మధ్య వేసిన పెద్ద మంటకి ఒక వైపే దగ్గర దగ్గరగా కూర్చున్నారు అంతా. ఒకింత భయంతోనే, మధ్యమధ్య చుట్టూ చూసుకుంటూ ఈ కథ చెప్పాడు రామన్న, గొంతు తగ్గించి ఆగిఆగి.

"చోడవరం దగ్గరున్న భూపతిపాలెం తమ్మనదొర ఎంతటోడో తెలుసా! ఓటెం (భయం) అంటే తెలీనోడు. చోడవరం పోలీట్టేషన్ తగలెట్టాడాయన" బ్రహ్మానందపడ్డారు అక్కడ ఉన్నవాళ్లంతా ఆ మాట విని. "అంతేనా!" అని ఒక నిమిషం మౌనంగా ఉండి మళ్లీ అన్నాడు రామన్న, "ఇద్దరు పోలీసులని మావెలి అమ్మోరి గుడి కాడ ఏటపోతుల్ని నరికినట్టు నరికాడు! ఒక్క వేటుతో తెగాలన్న కొండోళ్ల కట్టుబాటుని పాటించాడంట." కొందరి గుండెలు వేగంగా కొట్టు కున్నాయి. నోరెళ్లబెట్టి వినడం మొదలుపెట్టారంతా. కొండల నుంచి వచ్చిన వడగాలి కొట్టినంత విసురుగా కొత్త తమ్మనదొర పేరు పోలీసులకి తెలిసింది. పోలీసుల మీద పగ పట్టినట్టు ఉండే ఆ తమ్మనదొర గుర్తుకు వచ్చాడు. ఒక సబ్ ఇన్స్‌పెక్టర్ వచ్చాడంట. వాడి ఎనకాల తొమ్మిది మంది చోడవరం కానిస్టేబుల్లు. అంతా కలసి ఫితూరీదార్ల కోసం వేట మొదలు పెట్టారు.

మొదట గుర్రేడు సరిహద్దులలో వాకబు చేశారు. ఇక్కడికి ఎవరూ రాలేదని చెప్పారు జనం. ఆ పది మంది పోలీసులు బోడలూరు పరిగెత్తారు. అంబుల్ రెడ్డి అనేవోడు అప్పటికే అక్కడ పితూరీ లేవదీశాడు. అంతేనా, వాలమూరు ముఠాదారు రామిరెడ్డి, ముసురుమిల్లి ముఠా వాసి ఉగ్రిమిరెడ్డి కూడా వాళ్ల ఇలాకాలలో గొడవలే చేస్తున్నారు. అంబుల్ రెడ్డి ఆచూకీ దొరకలేదు గానీ, కుట్రవాడ నుంచి తన బృందంతో తిరుగుబాటు మొదలెట్టిన సర్దార్ పులికంట సాంబయ్య ...ఆ దగ్గరలోనే దేవరపల్లిలో ఉన్నాడంటే మళ్లీ అక్కడికి పరుగెత్తారు పోలీసులు. ఇంతకీ దేవరపల్లికి అట్టహాసంగా వెళ్లినా పోలీసులకు సాంబయ్య పట్టుబడలేదు. కానీ కారం తమ్మనదొరకి ఆ పది మంది పోలీసులు పట్టుబడి పోయారు. ఒళ్లు గగుర్పొడిచే అనుభవం ఎదురైంది పోలీసు బృందానికి. ఆకు రాల్చిన ఆ అడవిలో, భుగభుగలాడు తున్న ఎండలో వీళ్లందరినీ రంప దగ్గర ఓ అమ్మవారి ఆలయం దగ్గరకి తీసుకుపోయి నిలిపాడు తమ్మనదొర. రెండు వందల మంది ఫితూరీదారులు కక్ష కట్టినట్టు పోలీసులలో ఎవరు నోరెత్తినా కొడుతూ నడిపించారు. ఎండలో నడిచి నడిచి ప్రాణాలు పోతున్నట్టు ఉన్న సమయంలో ఆలయానికి చేరుకున్నారంతా. ఆ చిన్న ఆలయాన్ని గుర్తు పట్టి వణికిపోయారు పోలీసులు. నవనాడులు కుంగి పోయాయి. అది మావెలి ఆలయం.

మావెలి మనషులను తింటుందని నానుడి. వామాచార ఆరాధన అక్కడి సంప్రదాయం. భయపడినంతా అయింది కూడా.

అక్కడే ఓ చింతచెట్టు కింద ఉండే కొండగండి అనే చోట వామాచారం ప్రకారం ఒక కానిస్టేబుల్, ఒక హెడ్ కానిస్టేబుల్ తలలు తమ్మనదొరే స్వయంగా తెగ నరికాడు. అంటే అమ్మవారికి బలేశాడు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చినవాళ్లు కొండవాళ్ల ఆడవాళ్ల కేసి చూడ్డానికి కూడా వణికిపోవడం మొదలైంది అప్పటి నుంచే. ఆ ఇద్దరు పోలీసులు చేసిన తప్పు కూడా అదే. ఆ వెంటనే చోడవరం పోలీసు స్టేషన్ మీద తమ్మనదొర బృందం దాడికి వెళ్లింది. అక్కడే ఉన్న సబ్ కలెక్టర్, జిల్లా పోలీస్ సూపరింటిండెంట్ అతడిని వేడుకున్నారు. బందీలుగా ఉన్న మిగిలిన పోలీసులను విడిచిపెట్టవలసిందని అడిగారు. ఫితూరీదార్లు ఒప్పు కోలేదు. పోలీస్ స్టేషన్ మీద కాల్పులు జరిపారు. తెల్లదొరలు, పోలీసులు అంతా కకావికలైపోయారు. తరువాత ఆ స్టేషన్‌ను తగులబెట్టారు. మరునాడే పోలీసులు ప్రతీకారం తీర్చుకున్నారు. తమ్మనదొర సొంతూరు భూపతి పాలానికి నిప్పు పెట్టారు. అంటే ఏంటన్నమాట! ఒక పోలీట్టేషన్‌ని తగలబెడితే, ఒక ఊరినే తగులబెడతాం అని చెప్పారు." అక్కడ హఠాత్తుగా ఆపేశాడు రామన్న. దూరంగా ఏదో అలజడి. తోడేళ్ల గుంపు ఏదో వస్తోందని అనుమానం వచ్చింది. ఆ రాత్రికి కాపలా ఉండాలనుకున్న నలుగురు యువకులు కర్రలు, లాంతరు తీసుకుని ఆ శబ్దం వచ్చిన దిశగా వెళ్లారు.

* * *

"ఏంటి ఆలీసెం? రోజురోజుకీ పొద్దెక్కి వస్తన్నారు. బెస్టీను దొరకి తిక్క రేగిందంటే చస్తారు నాయాళ్లారా !" గట్టిగా అరుస్తున్నాడు కిష్టయ్య. ఆలస్యం ఏమీ లేదు. అది కిష్టయ్యకీ తెలుసు.

కానీ ఏదో ఒక రకంగా రోజూ తిట్టాలి. మామిడిచెట్టు కింద అన్నం ముంతలు పెట్టి గబగబా పనిలోకి వస్తున్నారు కూలీలు. అక్కడే ఉన్న తట్టలు, గునపాలు, పారలు, వంకర గునపాలు నేల మీద



వేయి మంది పితూరీదారులు ఈ మరపడవ మీద దాడి చేశారు. వెనక్కి పోవాలా? ముందుకు పోవాలా? ఆ పితూరీకి నాయకులు ఎవరను కున్నారు? భీమారెడ్డి, అంబుల్ రెడ్డి. వాళ్లిద్దరు గోదావరి ఉపనది శబరి దాటారు, రేకపల్లి పోలీస్ స్టేషన్ మీద దాడికి. శబరి గోదారిలో కలసినట్టు ఆ ఇద్దరి బలగాలు తమ్మనదొర బృందంలో కలసి పోయాయి. తమ్మనదొరను పట్టిస్తే ఇనాం ప్రకటించారు.

నుంచి లిప్తలో కూలీల చేతుల్లోకి వచ్చాయి. నాలుగు నిమిషాలు కాకుండానే పని మొదలయింది. మట్టిబుంగ అందుకుంటూ అంది సన్యాసమ్మ కసిగా, కొండమ్మతో. "ఏంటే ఈడు? మనిషేనా? బేప్టీను బంట్రోతైపోయాడు కోతెదవ. లేకపోతే పీక పిసికి చంపేద్దును'' ''ఊరుకోయేబాబు! ఆళ్లంతా సర్కారోళ్లు.!" అంటూ తను కూడా బుంగ తీసుకుని కదిలింది. అప్పుడే గప్పీ దొర బంగ్లా దగ్గర జరిగిందా సంఘటన. జెడుమూరు మల్లయ్య, సెట్టి రామయ్య, దాసగిరి అయ్యన్న గప్పిదొర బంగ్లా కొచ్చారు. వీళ్ల ముగ్గురూ కూడా పనిలోకి పంపించవలసిన కూలీలను పంపలేదు. ఇందులో మల్లయ్య భీమవరం మునసబు. "ఇళ్లు తాళాలు ఏసుకుపోతన్నారు దొర!" భయంభయంగా చెప్పాడు మల్లయ్య. "నువ్వేం చేశావ్? ఎవరి ఈకలు పీకావ్ ?" అవమానకరంగా సైగలు చేస్తూ అన్నాడు బాస్టియన్. ఒక్కసారిగా కుర్చీలో నుంచి లేచొచ్చి మునసబు జుట్టు పట్టుకుని దారుణంగా వంచేశాడు తల కిందకి. మెడ మీద బలంగా గుద్దాడు. "అబ్బా!" హృదయ విదారకంగా అరిచాడు మల్లయ్య. బెదిరిపోయారు మిగిలిన ఇద్దరు. పైగా అక్కడ నుంచి పారిపోయే ప్రయత్నం చేశారు. మల్లయ్యని వదిలేసి వాళ్ల జుట్లు పట్టుకున్నాడు బాస్టియన్. వాళ్ల మెడలు కూడా కిందకంటా వంచేశాడు. తట్టుకోలేకపోతున్నారు వాళ్లు. సెట్టి రామయ్యని గట్టిగా తన్నేసరికి కిందపడ్డాడు. దెసగిరి అయ్యన్న మెడ మీద పది గుద్దులైనా గుద్దాడు. ఇక ఓపిక లేక ఆగిపోయాడు బాస్టియన్.

* * *

ఒక నెగడులో కట్టెలని పైకి నెట్టుతూ మొదలుపెట్టాడు రామన్న. "తమ్మనదొర పోలీట్టేషను తగలేస్తే, పోలీసులు ఆయన సొంతూరే తగలెట్టారు. అప్పటికీ ఆళ్లకి కసి తీర్లేదు. రంపదేశమంతా కాలుగాలిన పిల్లుల్లా తిరగడం మొదలెట్టారు. వేటే అనుకోండి. తమ్మనదొర, ఆయన మనుషులు రేకపల్లిలో దాక్కోవలసి వచ్చింది. ఆ వర్షాకాలంలో మూడు మాసాలు ఎతికారంట. తమ్మనదొర, ఆయన మనుషులు దొరకలేదు గానీ, పోలీసోళ్లకి రోగాలొచ్చాయి. మంచాలెక్కారు. అయినా కొత్తోళ్లు దిగడం, రంపదేశమంతా గాలించడం. అయినా ఆళ్ల కన్నుగప్పి ఇంకో మూడు మాసాల తర్వాత తమ్మన దొర రంప నుంచి మల్కన్‌గిరి పారిపోయాడు. సీలేరు ఒడ్డున ఉంది ఇది. అక్కడ కూడా కోయోళ్లు ఆళ్ల జాతి వీరుడికి నీరాజనం పట్టారు. మరో రెండు మాసాలలోనే అందరినీ ఏకం చేసి పోడె పోలీట్టేషను మీద దాడి చేశాడు. మల్కన్‌గిరి రాజా అని పేరు తెచ్చుకున్నాడు తమ్మన. రంపదేశం, మల్కన్‌గిరి, తూర్పున ఈ మన్యం కొండల్లో గూడెం వరకు కూడా తమ్మనదొర పేరు కొండగాలిలా వీచేసింది. జనం ఆయన ఎంట పడతన్నారు. భద్రాచలం కాడి రేకపల్లి అడవుల్లో వాళ్లు కూడా నీ ఎనకే మేం అన్నారు. రేకపల్లి కొండల్లోనే అప్పటికే ఉన్నాడు ఇంకో వీరుడు. ఆయన కూడా పితూరీ చేయాలని అక్కడంతా తిరిగి చెబుతున్నాడు. సమయం కోసం కాచుకుని కాస్కొని ఉన్నాడు. ఆ వీరుడే కొండ్ల భీమారెడ్డి. రేకపల్లి రైతు. రంప గొడవల గురించీ, తమ్మన గురించీ చెవిన పడింది. ఆనందంతో ఉప్పొంగి పోయాడు. భీమారెడ్డిని అడవులు పట్టించినోడు యెజు కృష్ణయ్య. ఆడో ఫారెస్టాపీసరు, తహసీల్దారను రెచ్చగొట్టి భీమారెడ్డి మీద కేసు బనాయించాడు. తహసీల్దార్ భీమారెడ్డికి తాఖీదు ఇచ్చి, వచ్చి సంజాయిషీ ఇమ్మన్నాడు. భీమారెడ్డి వెళ్లలేదు. రాజమండ్రి కోర్టు కాయితం పంపింది. కొండలలోకి పారిపోయాడు భీమారెడ్డి. తరువాత బోడలూరు వెళ్లాడు. ఆ ముఠాదారు భీమారెడ్డి బంధువు. అతని కొడుకే అంబులరెడ్డి. ఆయన్ని సాయం చేయమని కోరాడు తమ్మన. అంబులరెడ్డి ఇచ్చిన యాభయ్ మంది బలగంతో తిరిగి రేకపల్లి చేరుకున్నాడు. ఇప్పుడు బగతలు, కోయలు కూడా భీమారెడ్డి వెనుక చేరారు. వేయి మంది. అంతా పోలీసులతో బాధపడతన్నోళ్లే. ఈళ్లంతా కల్సి పాపికొండల్లో దాక్కుని ఓసారి ఏం చేశారో తెలుసా? కొత్త నీళ్లతో గోదావరి బురద బురదగా ఉంది. రాజమండ్రిలో పోలీసు బలగాలను ఎక్కించుకుని పెద్ద పడవ బయలుదేరింది. అది మామూలు పడవ కాదు. స్టీమరంటారు. మరపడవ. దాని పేరు షామరాకు. గోదావరిలో రేకపల్లి బయలుదేరింది. మబ్బుమబ్బుగా ఉంది ఆకాశం. చినుకులు పడతాయని అంతా గుబులుగా ఉన్నారు. పాపికొండల మధ్యలో చిన్నగా శబ్దం చేసుకుంటూ పోతోంది మరపడవ. హఠాత్తుగా మొదలైంది వర్షం– మబ్బుల నుంచి కాదు. చెట్ల కొమ్మల మధ్య పొంచి ఉన్న ఫితూరీదారులు విల్లుల నుంచి బాణాల వర్షం.

వేయి మంది పితూరీదారులు ఈ మరపడవ మీద దాడి చేశారు. వెనక్కి పోవాలా? ముందుకు పోవాలా? ఆ పితూరీకి నాయకులు ఎవరను కున్నారు? భీమారెడ్డి, అంబుల్ రెడ్డి. వాళ్లిద్దరు గోదావరి ఉపనది శబరి దాటారు, రేకపల్లి పోలీస్ స్టేషన్ మీద దాడికి. శబరి గోదారిలో కలసినట్టు ఆ ఇద్దరి బలగాలు తమ్మనదొర బృందంలో కలసి పోయాయి.

తమ్మనదొరను పట్టిస్తే ఇనాం ప్రకటించారు. పోలీసులకి ఆయన తల కావాలి. దానికి తహతహలాడిపోతున్నారు. పోలీసుల తలలు అమ్మవారికి బలిచ్చిన తమ్మన ఇంకా బతికుంటాడా? అని పంతం. పోలీసుల తలలు తెగినప్పటి నుంచి పోలీసులకు తల కొట్టేసినట్టయింది. కానీ పోలీసులతో మనం తూగలేం. రేకపల్లి–రంప సరిహద్దులలో ఒకరోజు తమ్మనదొర దొరికి పోయాడు. తమ్మన దొరను తరిమి తరిమి పట్టుకుని కాల్చి చంపారు. పోలీసుల తలలు నరికాడు కాబట్టి తమ్మన తలను నరికారు. అదేదో మందునీళ్లు ఉన్న కుండలో పడేసి రాజమండ్రి పంపారు." ఏం వివాదమో మరి, వాళ్ల గుడిసెల మీదే ఉన్న చింతచెట్టు కొమ్మల్లో ఏవో పక్షులు పొదుచుకుంటూ అరుచుకున్నాయి.

మిగతా వచ్చేవారం






# యోగం.. ఓంకారం

చిత్తవృత్తులను నిగ్రహించటమే యోగ్ (చిత్తం = అంతఃకరణం)

ఇక్కడ కాస్త వివరించుకుందాం. చిత్తం, వృత్తులు అంటే ఏమిటో చూడలేవు. మెదడులో నేత్ర నాడీ కేంద్రముంటుంది. దాన్ని తీసివేయండి. కన్నులు మామూలుగానే ఉంటాయి. రెటీనా (నేత్రాంతః పటలం) కూడా చక్కగానే ఉంటుంది. దానిపై ప్రతిబింబాలు పడుతూనే ఉంటాయి. అయినా సరే, కన్నులు రూపాలను చూడలేవు. కాబట్టి కన్నులు అప్రధాన సాధనాలు. అవి చూచే ఇంద్రియాలు కావని తెలుతోంది కదా! మెదడులోని ఒక నాడీ కేంద్రంలో ఈ చూసే ఇంద్రియముంటుంది. కన్నులున్నంత మాత్రాన చూపుంటుందని చెప్పలేం. ఒక వ్యక్తి కన్నులు తెరచుకుని పడుకున్నాడు. చుట్టూతా మంచి వెలుతురుంది. వెలుపలి వస్తువుల నుండి ప్రతిబింబాలు కూడా ఏర్పడుతున్నాయి. అయినా వస్తువు కనిపించదు. కారణమేమంటే..వీటికి తోడుగా మరొకటి ఉండాలి. అదే మనసు ఇంద్రియంతో సంయోగం చెందాలి. అప్పుడే వస్తువు కనిపిస్తుంది.

**తస్య వాచకః ప్రణవః**

ఓంకారమే అతని నామధేయం. మనసులో కలిగే ప్రతి భావానికీ ప్రతిరూపం అనదగిన పదమొకటి ఉంటుంది. పదం, అర్థం రెండూ అవిభాజ్యాలై ఉంటాయి. ఒకే విషయానికి చెందిన బాహ్య రూపాన్ని పదమని, అంతర్భాగాన్ని అర్థమని అంటాం. అర్థాన్నుండి పదాన్ని ఎవ్వరూ విడదీయ లేరు. జనులు కొందరు ఒకచోట చేరి కూర్చుని పదాలను నిర్ణయించి, భాషను నిర్మించారన్న సిద్ధాంతం కేవలం హేతు విరుద్ధమని నిశ్చయించారు. సృష్టిలో మనుషులున్నంత కాలం మాటలు, భాష కూడా ఉంటాయి.

అర్థానికి, పదానికి (శబ్దానికి) ఉన్న సంబంధ మేమిటీ? భావాన్ని అనుసరించి, పదాలు ఏర్పడ్డాయని మనం ఊహించినా, ఒకానొక భావాన్ని తెలుపటానికి, ఒకానొక మాటే కావాలన్న నియమమేమీలేదు. ఒకే భావాన్ని తెలపటానికి ఇరవై దేశాల్లో ఇరవై వేరువేరు భాషలు ఉండవచ్చు. ఒక్కొక్క భావాన్ని తెలపటానికి ఒక్కొక్క మాట కావాలి. అయితే వీటికి ఒకే విధమైన శబ్దాలుండనక్కరలేదు. వివిధ దేశాల్లో శబ్దాలు వివిధంగా ఉంటాయి. "భావానికి, పదానికి సంపూర్ణంగా స్వాభావిక సంబంధమున్నా, ఒకానొక భావానికి, ఒకానొక శబ్దానికి అవినాభావ సంబంధం ఉండాలని ఊహింపరాదు'' అని వ్యాఖ్యాత చెబుతున్నాడు. శబ్దాలు వేరువేరై ఉన్నా, శబ్దాలకు, భావాలకు సహజ సంబంధం ఏర్పడి ఉంటుంది. సంజ్ఞకు, అది తెలిపే వస్తువు లేదా విషయానికి సరి అయిన సంబంధముంటేగానీ, శబ్దాలకు భావాలకు సమంజస సంబంధం ఏర్పడదు. అంతవరకూ ఆ సంజ్ఞ వాడుకలోకి రాదు. సంజ్ఞ అంటే, నిర్దేశిత వస్తువును లేదా విషయాన్ని తెలిపే పదం. నిర్దిష్ట వస్తువులకు ఇదివరకే ఒక సంజ్ఞ ఏర్పడి ఉంటే, ఆ సంజ్ఞతో ఆ వస్తువు అనేక పర్యాయాలు వెల్లడి అయినట్లు అనుభవపూర్వకంగా మనకు తెలిస్తే, ఆ రెంటికీ అన్యోన్య సంబంధముందని నిశ్చయింపవచ్చు. వస్తువులు తమ ఎదుట లేకున్నా, వాటిని గ్రహించే జనులు వేలకొలది ఉంటారు. సంజ్ఞకూ–అది నిర్దేశించే వస్తువుకూ స్వాభావిక సంబంధముండాలి. అప్పుడే, మనం సంజ్ఞముచ్చ రించగానే, అది నిర్దేశించే వస్తువు మనకు స్ఫురిస్తుంది.

ఓంకారం భగవంతుని తెలిపే సంజ్ఞ అని వ్యాఖ్యాత అంటాడు. వ్యాఖ్యాత ఓంకారాన్ని అంత ప్రధానంగా పరిగణించటానికి కారణమేమిటీ? భగవంతుని తెలుపడానికి వందల కొలది పదాలు న్నాయి. ఒకే భావం, వేయి పదాలతో సంబంధం కలిగి ఉండవచ్చు. భగవంతుడనే భావం వందల కొలది పదాలతో సంబంధం కలిగి ఉంది. వీటిలో ప్రతి పదం కూడా భగవంతునికీ ఒక సంజ్ఞగా ఉంది.

సరే, ఈ సంజ్ఞలనన్నింటినీ సమీకరిస్తూ, వీటికి మూలాధారంగా సంజ్ఞ ఒకటి ఉంటే, ఆ సంజ్ఞ వీటి భావాలనన్నింటినీ తెలుపుతూ ఉంటుంది; కాబట్టి అది ఉత్తమోత్తమ సంజ్ఞ అవుతుంది. శబ్దోచ్చారణలో మనం స్వరపేటికను, అంగిలిని, శబ్ద ఫలకాన్ని ఉపయోగిస్తాం. ఏ శబ్దం నుండి, ఇతర శబ్దాలన్నీ వ్యక్తమవుతున్నాయో, అలాంటి అత్యంత స్వాభావిక శబ్దం ఏదైనా ఉందా? అన్ని శబ్దాలకు మూలమైన ప్రణవం లేదా ఓంకారమే ఆ శబ్దం. దీనిలో మొదటి భాగం 'అ'కారం. నాలుకలోని, అంగిలిలోని ఏ భాగం కూడా 'అ' కార ఉచ్చారణకు తోడ్పడదు. ఇది ఓంకారానికి బీజంగా ఉంది. చివరిది 'మ'కారం. పెదవులను మూసి దీన్ని ఉచ్చరిస్తారు. నోటిలోని మూలభాగం నుండి అంత్యభాగం వరకు కూడా 'ఉ'కారం ఉచ్చారణ సమయంలో దొర్లుతూ ఉంటుంది. ఇలా శబ్ద ఉచ్చారణ ప్రక్రియనంతా ఓంకారం తెలియచేస్తున్నది. కాబట్టి ఇదే శబ్దా లన్నింటికీ మూలమైన స్వాభావిక సంజ్ఞయై ఉండాలి.

సమస్త శబ్దజాలం కూడా ఓంకారంతో ఇమిడి ఉంది. అంతేకాదు, భారతదేశంలోని వివిధ మతాభిప్రాయాలు అన్నీ ఓంకారం మీదే ఆధారపడే ఉన్నాయి. దీనివల్ల ఆంగ్లేయులుగానీ, ఇతర విదేశీయులు కానీ ఏం గ్రహించాలి? భారతదేశంలో మతాభివృద్ధి కలిగినప్పుడల్లా ఓంకారాన్ని ప్రధానంగా పరిగణించారు. అంతేకాదు, భగవంతుని గూర్చిన సాకార, నిరాకార భావాలన్నీ ఓంకారం ద్వారానే అన్వయించారు. వేదంలోని వివిధ మతాశయా లన్నింటికీ ఓంకారమే పట్టుకొమ్మ. ద్వైతులూ విశిష్టాద్వైతులూ శైవ, శాక్తేయాది స్వతంత్ర మతస్థులు, చివరికి నాస్తికులు కూడా ఓంకారాన్ని స్వీకరించి ఉన్నారు. జన బాహుళ్యానికి ఓంకారం మత పరమావధిని తెలిపే చిహ్నంగా ఏర్పడి ఉంది. ఉదాహరణకు, భగవంతుడు అనే అర్థం గల 'గాడ్' అనే ఆంగ్ల పదాన్ని తీసుకుందాం. "గాడ్" అనే పదం భగవంతుని సమగ్రభావాన్ని తెలుపజాలదు. సాకార నిరాకారాలను సూచించటానికి 'గాడ్' అనే పదానికి (పర్సనల్– ఇంపర్సనల్–అబసొల్యూట్ అనే) విశేషణాలు చేర్చవలసి ఉంటుంది. ఇతరభాష లన్నింట్లో కూడా, భగవంతుని తెలిపే పదాలన్నీ కూడా ఇలాంటివే. అవన్నీ అతిపరిమిత భావాన్ని మాత్రమే వ్యక్తం చేస్తుంటాయి. ఓంకారం అలా కాదు. భగవంతుని గూర్చిన వివిధ భావాలన్నీ దీనిలో కేంద్రీకృతమై ఉన్నాయి. కాబట్టి అందరూ ఓంకారాన్ని స్వీకరించవచ్చు. ★




ఆధునిక జీవనశైలిలో, దాని రాపిడిలో మనిషి దేహం శిథిలమయిపోతున్నది. వీటి కారణంగా ఆవరిస్తున్న ఆకర్షణలు, బలహీనతలు ఆరోగ్యం మీద తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. ఇవన్నీ కలిపి మనిషిని ప్రశాంతతకి దూరం చేస్తున్నాయి. కుటుంబాలలో సుఖశాంతులు లేకుండా చేస్తున్నాయి. వీటికి ఔషధాలు గొప్ప పరిష్కారం కాదని తేలిపోయింది. ఇలాంటి జీవనశైలిని సైతం తట్టుకుంటూ, ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి మన రుషి పరంపరం ఇచ్చిన దివ్య విధానమే యోగా. శతాబ్దాల క్రితం మన భారతభూమి మీద జనించిన ఈ యోగాసనాలు ఇప్పుడు ప్రపంచాన్ని కాపాడుతున్నాయి. ప్రపంచమంతా విశ్వసిస్తూ, పాటిస్తూ ఉంటే, ఈ దేశవాసులమైన మనం వాటి ఫలితాలని ఎందుకు అనుభవించకూడదు! యోగాభ్యాస సృష్టికర్త పతంజలిని స్మరించుకుని, వాటిని ఈ రోజు నుంచే ప్రారంభిద్దాం. వందలాది ఆసనాలు.. వందలాది భంగిమలు. ఇందులో ఈ నాలుగింటి గురించి తెలుసుకుందాం. తరువాత కొత్తవి నేర్చుకోవడానికి శరీరానికి సంసిద్ధతను ఇద్దాం. పైగా ఇవి కూర్చుని వేసేవే. అదికూడా జీవనశైలిని మన దేహం తట్టుకోవడానికి ఉపకరించే ఆసనాలివి. ఇవి ఇతరత్రా చేటు చేయకపోయినా, ఒక గురువు సమక్షంలో కొంతకాలం అభ్యసిస్తే మంచిదని సవినయంగా మనవి చేస్తున్నాం. ఇవన్నీ స్వామి వివేకానంద యోగా అనుసంధాన కేంద్రం (బెంగళూరు) యోగాసన శిక్షణ విధి అనే పుస్తకం నుంచి సంగ్రహించినవే.

# జీవనశైలి, దేహం, యోగా

**సుప్త వజ్రాసనం**

**కూ**ర్చుని వేసే ఆసనాలు చాలా ఉన్నాయి. వాటిలో మూడవది సుప్త వజ్రాసనం. సుప్త అంటే నిద్రావస్థ. ఈ స్థితిలో శరీరం మొత్తం నేలపై ఆనించి పాదాలని పిరుదుల కింద ఉంచి, వజ్రాసన స్థితిలో ఉంచాలి. ఎనిమిది విభాగాలలో ఆసనం వేయాలి. ఇది కాంప్లిమెంటరీ శశాంకాసనం. దండాసన స్థితిలో ఆసనం మొదలు పెట్టాలి. కాళ్లు చాచి, దగ్గరగా ఉంచి, రెండు చేతులను పిరుదుల పక్కన ఉంచి కూర్చోవాలి.

1. కుడికాలిని వెనక్కి మడిచి, పాదాన్ని పిరుదుల కింద అదిమి ఉంచాలి.




2. ఎడమకాలిని మడిచి, పాదాన్ని పిరుదుల కింద ఉంచి, మోకాళ్లు రెండు దగ్గరగా ఉంచి, వెన్నెముకని నిటారుగా ఉంచాలి. తల, భుజాలు, మెడ నిటారుగా ఉండాలి. అర చేతుల్ని మోకాళ్లపై ఉంచి వజ్రాసన స్థితికి రావాలి.

3. నెమ్మదిగా వెనక్కి వంగుతూ, శరీరం బరువంతా కుడి ఎడమ మోచేతులపైన ఉంచాలి.

4. వీపుపై వెల్లకిలా పడుకుని, చేతులను ఒకదానితో ఒకటి మడిచి, తలమీదుగా అమర్చాలి. ఈ స్థితిలో ఒక నిమిషం ఉండవచ్చు.

5. చేతులు తలపై నుంచి తీసి, శరీరం పక్కగా



ఉంచాలి.

6. నెమ్మదిగా మోచేతుల సాయంతో వజ్రాసన స్థితికి రావాలి.

7. ఎడమకాలిని తీసి, నేరుగా చాచి ఉంచాలి.

8. కుడికాలిని తీసి, నేరుగా చాచి, దండాసన స్థితిలో ఉండాలి. శిథిల దండాసన స్థితిలో ఒకదానితోఒకటి ఆనించి ఉంచాలి.

**గమనిక:** నేలపై మోకాళ్లు ఒకదానితో ఒకటి ఆనించి ఉంచాలి. వెనక్కి వంగినపుడు శ్వాస వెలుపలికి వదలాలి, పైకి లేచేటప్పుడు శ్వాస లోనికి తీసుకురావాలి. చివరి స్థితిలో సాధారణ శ్వాస తీసుకోవాలి.

**ఉపయోగం:** వెన్నముకకు శక్తి. ఉదర భాగంలోని అవయవాలకు, తుంటి భాగానికి, బలం చేకూర్చి, తొడలకూ, పిరుదులకు రక్తప్రసరణ కలిగించి, సులభంగా కదలడానికి వీలు కలిగిస్తుంది. నిలబడి పనిచేసేవారికి ఉపయోగకరం. మలబద్ధకం నివారిస్తుంది. వెన్నెముక పీఠంలో నిద్రాణమైన శక్తులలో కదలిక తెస్తుంది. సాధన వల్ల మళ్లీ విశ్రాంతి స్థితి కలుగుతుంది.


**పరిమితులు :** స్లిప్ డిస్క్, స్పాండిలోసిస్, మోకాళ్ల నొప్పులు ఉన్నవారు వేయకూడదు.

**పశ్చిమోత్తనాసన్**

**కూ**ర్చుని అభ్యాసం చేసే నాలుగవ ఆసనం పశ్చిమోత్తనాసన్. వెనుక భాగం సాగదీయటం, లాగటం, ఆసనం చివరి దశలో శరీరాంగాలన్నీ మడమలనించి, మెడవరకూ, చాచి ఉంచగలుగుతాయి. ఎనిమిది దశలలో వేయాలి. ఇది కాంప్లమెంటరీ ఉష్ట్రాసనం. దండాసన స్థితి నుంచి ఆసనం మొదలుపెట్టాలి.

1. రెండు చేతులను భుజంవరకు ఎత్తాలి, అరచేతులు నేలను చూస్తుండాలి. మోచేతులు వంచకూడదు.

2. అరచేతులు ముందుకు ఉండేట్లుగా, చేతులను



చెవులకు ఆనిస్తూ, పైకి నిటారుగా లేపి ఉంచాలి.

3. శ్వాస వదులుతూ, నడుం పైభాగం వంచుతూ ముందుకు వంగాలి. నేలకు సమాంతరంగా చేతులు చాచి ఉంచాలి.

4. శ్వాస వదులుతూ, చూపుడువేళ్లతో కాలి బొటన వేళ్లని పట్టుకుని ఇంకాస్త ముందుకు వంగాలి. వీపు భాగాన్ని సాగదీస్తూ, ముఖాన్ని మోకాళ్లపై ఉంచాలి. ఈ స్థితిలో నిమిషం ఉండి సాధారణ శ్వాస తీస్తూ ఉండాలి.

5. శ్వాస తీస్తూ, చేతులని విడిచి, నేలకి సమాంతరంగా వంగి ఉండాలి.

6. చేతులని పైకి తీసుకు వస్తూ, నేలకు నిటారుగా కూర్చుని ఉండాలి.
7. శ్వాస వదులుతూ, చేతుల్ని నేలకి సమాంతరంగా తీసుకురావాలి.
8. శ్వాస పూర్తిగా వదలాలి. చేతుల్ని కిందికి తీసుకువచ్చి అరచేతుల్ని నేలపై ఉంచి, దండాసన స్థితిలోకి రావాలి.

**గమనిక:** మోకాళ్లు వంచకూడదు.

**ఉపయోగాలు :** కాలేయం, జఠరగ్రంథి జాగృతమవుతాయి. ఉదరభాగం దృఢమవుతుంది. పిల్లలు పొడవు పెరగడానికి ఉపయోగపడుతుంది. అజీర్ణం, మలబద్ధకం, సియాటికా, పుంసత్వ సమస్యలు, మొలలు, డయాబెటిక్ లాంటి వ్యాధులు దూరమవుతాయి. మూలాధారంలోని, సుప్తావస్థలోని ఆధ్యాత్మిక శక్తులు జాగృతమవుతాయి. 'అనాహిత ధ్వని' వినగలుగుతారు.

**పరిమితులు :** రక్తపోటు, స్పాండిలైటిస్, తీవ్ర మలబద్ధకం ఉన్నవారు వేయకూడదు. 'ఉడ్డీయాన బంధం' దీర్ఘకాలం చేయకుండా ఆసనం చేస్తే జీర్ణ సంబంధమైన ఇబ్బందులు కలుగుతాయి.

**ఉష్ట్రాసనం**

వాటిలో అయిదవది ఉష్ట్రాసనం. ఉష్ట్రం అంటే ఒంటె. ఆసనాంతానికి శరీరం ఒంటె ఆకృతికి వస్తుంది. ఎనిమిది విభాగాలలో ఆసనం వేయాలి. దీనికి ఉప ఆసనం పశ్చిమోత్తనాసన్. దండాసన స్థితిలో ఆసనం మొదలుపెట్టాలి.


1. శ్వాస తీస్తూ, కుడికాలిని వంచి, పాదాన్ని పిరుదుల కిందకి తీసుకురావాలి.
2. అలాగే ఎడమకాలిని వంచి, పాదాన్ని పిరుదుల కిందికి తీసుకువచ్చి వజ్రాసన స్థితికి రావాలి.
3. శ్వాసతీస్తూ, శరీరాన్ని నిలువుగా, నిటారుగా ఉంచి మోకాళ్లపై నిలబడాలి.
4. శ్వాస వదులుతూ, నెమ్మదిగా వెనక్కి వంగుతూ, అరచేతులతో పాదాలని పట్టుకోవాలి. నిమిషం ఈ స్థితిలో ఉండి సాధారణ శ్వాస తీస్తూ ఉండాలి.
5. శ్వాసతీస్తూ, నెమ్మదిగా చేతులు వెనక్కితీస్తూ నిటారుగా రావాలి.


వక్రాసనం

6. మడమలపై కూర్చుని, వజ్రాసన స్థితికి రావాలి.
7. ఎడమకాలిని ముందుకు చాచాలి.
8. కుడికాలిని ముందుకి చాచి, దండాసన స్థితిలో కూర్చోవాలి.

**గమనిక :** మోకాళ్లు దగ్గరగా ఉండాలి. తొడలు నేలకు నిటారుగా ఉంచాలి.

**ఉపయోగం :** వెన్నెముకకు శక్తి, మెదడుకి రక్తప్రసరణ. పక్కటెముకలకు బలం. కీళ్లనొప్పులు, నడుం నొప్పి, సయాటికా, శ్వాస సంబంధ వ్యాధులకు మంచిది. తమోగుణాన్ని తగ్గించి, అభ్యాసిని ఉత్తేజ పరుస్తుంది. ఆత్మవిశ్వాసం కలిగిస్తుంది.


① ఉష్ట్రాసనం

**పరిమితులు:** ఆరునెలల క్రితం ఛాతి, ఉదరభాగాలలో శస్త్ర చికిత్స చేయించుకున్నవారు, హెర్నియా ఉన్నవారు వేయరాదు. గుండెజబ్బు, నడుమునొప్పి ఉన్నవారు జాగ్రత్తలు పాటించాలి.


**వక్రాసనం**

కూర్చుని వేసే ఆరవ ఆసనం వక్రాసనం. వక్ర అంటే వంకర అని అర్థం. ఆసనం చివరి భంగిమలో శరీరం మెలి తిరిగి వంకరగా ఉంటుంది. నాలుగు దశలలో వేయాలి. ఇది సెల్ఫ్ కాంప్లిమెంటరీ ఆసనం. దీనిని రెండు వైపులా చేయాలి. దండాసన స్థితి నుండి ఆసనం మొదలు పెట్టాలి.

1. శ్వాస తీస్తూ, కుడికాలుని వంచి, చాచిన ఎడమ మోకాలి పక్కన, కుడిపాదాన్ని ఉంచాలి.
2. శ్వాస వదులుతూ, శరీరాన్ని కుడివైపు తిప్పుతూ, ఎడమచేతిని కుడి మోకాలి పైనించి తీసుకువచ్చి కుడి మోకాలి బొటనవ్రేలు పట్టుకోవాలి. కుడిచేతిని వీపు వెనుక ఉంచి, అరచేతిని నేలకు అదిమి, కుడివైపు చూస్తూ ఉండాలి– సాధారణ శ్వాస తీస్తూ ఒక నిమిషం భంగిమలో ఉండే ప్రయత్నం చేయాలి.
3. శ్వాస తీస్తూ, కుడిబొటన వ్రేలు వదిలి ఎడమ చేయిని, శరీరం ఎడమవైపు నేల మీద ఆనించి, శరీరాన్ని నిటారుగా ఉంచాలి.
4. శ్వాసతీస్తూ, మడచివున్న కుడికాలుని నిటారుగా చాపి, మామూలు స్థితికి తీసుకువచ్చి– దండాసన స్థితికి రావాలి. శిథిల దండాసన స్థితిలో విశ్రాంతి తీసుకోవాలి.

**ఉపయోగం:** వెన్నెముకకు మర్దనను కలిగించి శక్తినిస్తుంది. కాలేయానికీ, చిన్న ప్రేవులకూ, జీర్ణ గ్రంథులకూ శక్తినిస్తుంది. మలబద్ధకం, డయాబెటిస్, మూత్ర పిండాల వ్యాధి, కాలేయ సంబంధిత వ్యాధులూ, నడుము కండరాల నొప్పి, తుంటి కీళ్ల నొప్పులు పోతాయి. బద్ధకం వదిలిపోతుంది.

**పరిమితులు:** ఉదర సంబంధ వ్యాధులతో ఆరుమాసాల క్రితం శస్త్ర చికిత్స చేయించుకున్న వారు, హెర్నియా ఉన్న వారు వేయరాదు. ★



② ఉష్ట్రాసనం



# పర్వతారోప
# రికార్డుల

'పూర్ణ'ది పేరుకు తగిన తీరు. ఇరవై రెండేళ్ల ఈ అమ్మాయిది ఖండాంతర ఖ్యాతి. 'సమస్త శక్తీ నిండి ఉన్నది' అని తన పేరుకు అర్థం. సంపూర్ణం, పరిపూర్ణం అనేవి అందరికీ తెలిసిన అర్థాలు. ప్రతి ఒక్కరూ తెలుసుకుని తీరాల్సిన అంశాలెన్నో తనలో ఇంకా ఉన్నాయి. ప్రపంచ దేశాల్లోని తెలుగువారంతా గర్వపడేంత అపార అపూర్వ అపురూప శక్తి సామర్థ్యాలవి. అందుకే పూర్ణ ఓ పతాక శీర్షిక పర్వతారోహణ రంగాన భారత కీర్తిపతాకను శిఖరస్థాయికి చేర్చిన మహిళామణి దీపిక. నిజామాబాద్ యువతి మలావత్ పూర్ణ పేరు ప్రఖ్యాతులు ఒక్క మన దేశంలోనే కాదు; ఆసియా ఖండంలో మాత్రమే కాదు; ఆఫ్రికా, ఐరోపా, ఆస్ట్రేలియా, అంటార్కిటికా, ఉత్తర, దక్షిణ అమెరికా ప్రాంతాలన్నింటా మారు మోగుతున్నాయి. ఏడు ఖండాల్లోని పర్వతాల అధిరోహకురాలిగా ఈమె సృష్టించిన రికార్డుల పరంపర చరిత్రాత్మకం; సువర్ణ అక్షరాలతో లిఖించాల్సిన మహా అధ్యాయం!

ఎవరెస్ట్, కిలిమంజారో, విన్సన్, డెనాలీ, ఎల్‌బ్రస్ కార్‌స్టెన్జ్‌పిరమిడ్, అక్రోన్ కగువా.. వీటి పేర్లన్నీ కాకున్నా తొలి రెండూ మనం వినే ఉంటాం. ఎవరెస్ట్ పర్వతం ఆసియాలో, కిలిమంజారో ఆఫ్రికా ఖండంలో ఉన్నాయనీ చెప్పగలం. వీటితో కలిపి మొత్తం ఏడు ఖండాల్లోని, ఏడు శిఖరాలనూ అధిరోహించిన నారీ రత్నం ఎవరో తెలుసా? పూర్ణ. ఎవరెస్ట్‌తో ఆరంభించిన ఆరోహణ క్రీడా ప్రక్రియను ఈ మధ్య-డెనాలీ (అమెరికాలోని అలస్కా ప్రాంతంలో ఉన్న వేలాది అడుగుల పర్వత శిఖరం)తో ముగించి ప్రపంచ ప్రజలందరితోనూ 'ఔరా' అనిపించింది. తెలంగాణకు చెందిన ఈ అమ్మాయి ఆంధ్రప్రదేశ్ సహ ఇతర రాష్ట్రాలన్నింటా, దేశ విదేశాల్లోని తెలుగువారి మనోమందిరాలంతటా ఈ పేరే. సిరికొండలో పుట్టి, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో చదివి, సాహసాలను సృజించిన ధీరనాయిక. రికార్డులు సృష్టించడమన్నది తనకు వెన్నతో పెట్టిన విద్య. మరిన్ని ఉదాహరణలు కావాలా?


2014. అప్పుడు ఈమెకు 14 ఏళ్ళు తాద్వాయి బడిలో తొమ్మిదో తరగతి విద్యార్థిని. వ్యవసాయ కుటుంబం. పలు సంస్థల స్ఫూర్తితో శిఖరారోహణపై ఆసక్తిని, ఆశక్తినీ పెంచుకుంది. అత్యంత కఠినమైన శిక్షణను ఎంతో మక్కువతో మరీ పూర్తి చేసింది. పెద్దలందరి తోడ్పాటూ, ఉత్సాహ ప్రోత్సాహా లన్నీ జతకూడి నేపాల్ చేరుకుంది. అక్కడే ఎవరెస్ట్ అధిరోహణ. ఎంతో చిన్న వయసులో అత్యంత పెద్ద లక్ష్యం చేరిక. నిర్ణీత సమయం కన్నా ముందుగానే శిఖరాగ్రాన నిలిచి మువ్వన్నెల భారత పతాకను విజయగర్వంతో ఎగురవేసింది పూర్ణ. జాతీయ గీతాలాపనతో సమస్త ప్రజానీకం చేత జయహో అనిపించుకుందీ మేటి.

అటు తర్వాత 2016, 2017, 2019, 2022 సంవత్సరాల్లో అన్నీ ఘనాఘనా విజయాలే. రోజుల తరబడి, నెలల పర్యంతం శిఖరారోహణయాత్ర సాగించడం పూర్ణకు అలవాటుగా మారింది. ఎటు చూస్తే అటు చుట్టూరా ఆవరించిన మంచు, రక్తాన్ని ఒక ఉదుటన గడ్డ కట్టించేంతగా వణికించే చలి, అనుకోని పరిణామాలు, పలు రకాల సందేహాలు, సమస్యలూ... వీటన్నింటినీ అధిగమించటం; పర్వత శిఖరాలను అధిరోహించడం సహజ సిద్ధంగా అలవడింది. అసలు పర్వతారోహణ అంటే మాటలా? ప్రాణాలకు తెగించి, చేసే నిరంతర సాహసోపేత విన్యాసం. ఎందరు ఎన్ని మాటలైనా చెప్పవచ్చు. ఎన్నెన్ని పుస్తకాలైనా రాయవచ్చు. నానా విధాల ఆలోచనలూ చేయవచ్చు. ఒక్క పని చేసినప్పుడే తెలుస్తుంది సత్తా! అందునా ఎంతెంతో ఎత్తయిన పర్వత ప్రాంతానికి చేరడం, పైభాగాన నిలిచి విజయహాసం చేయడం పూర్ణకే చెల్లింది. పట్టుమని పాతికేళ్ళయినా లేని యువతి, చిన్నప్పటి నుంచీ సాహసాలే ప్రవృత్తిగా కలిగిన పడతి నాడూ నేడూ కూడా ఆ ఘనతలోనే కొనసాగుతోంది. నిజానికిది ఎవరి ఊహకైనా అందని జీవితాంశం. ఊహనే వాస్తవంగా మలచుకున్న ఈమెకివి సర్వ సాధారణం.

'పూర్ణ ఒక అసాధారణ' అంటున్నారు ప్రధాన శిక్షకుడు శేఖర్ చాబు. 'ఆమె రణోత్సహి. జీవన సమరం తనకొక క్రీడ' అని చెప్తున్నారు సంబంధిత గురుకుల వ్యవస్థ కార్యదర్శి ప్రవీణ్‌కుమార్. వీరికితోడు ఆమె గురువులు, సహాధ్యాయులు సైతం పూర్ణను విలక్షణ శక్తిగా భావిస్తున్నారు. ఇందులో ఆశ్చర్యమేముందీ? సంకల్ప బలం ముందు శిఖరాగ్రాలైనా తలవంచాల్సిందే కదా! పాఠశాల దశలోనైనా, ఇప్పుడైనా తనలో దీక్షాదక్షతలు వెల్లివిరుస్తూ వస్తున్నాయి. మొట్టమొదట ఎవరెస్ట్ అధిరోహించిన సందర్భంలో 'ఇక్కడి నుంచి (శిఖరాగ్రం) చూస్తుంటే ఈ ప్రపంచమంతా చాలా చిన్నదిగా కనిపిస్తోంది' అందామె. నిజమే. సాధకుల ముందు ఎంత పెద్ద లక్ష్యమైనా చిన్నదిగానే మారి పోతుంది. చిన్నపిల్ల అయినా ఆ ఒక్క వాక్యమూ ఎంతెంతో పెద్దరికాన్ని పరిపూర్ణత్వాన్ని వెల్లడిస్తోంది. మీరేమంటారు?

**జైత్ర యాత్రికురాలు**

అమ్మా నాన్న రైతు కూలీలు. కాయకష్టం చేసుకునే అతి సాధారణ వ్యక్తులు. ఇవన్నీ పైకి కనిపించేవైతే, అంతర్లీనంగా వారిద్దరూ ఆశయాల చక్రవర్తులు. బిడ్డల భవిష్యత్తును అద్భుతంగా తీర్చిదిద్దిన ఆదర్శాల శ్రీమంతులు. సోదరుడూ పూర్ణకెప్పుడూ అండదండ. ఐదో తరగతి దాకా తన ఊళ్ళోనే చదివిందా అమ్మాయి. ఆ తర్వాత ఇంటర్ వరకు గురుకుల విద్యాలయంలో చదువుకుంది. కామారెడ్డిలో పట్టభద్రురాలైంది. ప్రస్తుతం ఉస్మానియా విశ్వవిద్యాలయ పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యార్థిని. బాల్యం గురించి అడిగితే బహు మక్కువగా బదులిస్తుంది. కొండలూ గుట్టలున్న ప్రాంతమే తన స్వస్థలం. నడక తొలి నుంచీ



**జంధ్యాల శరత్‌బాబు**
సీనియర్ జర్నలిస్ట్



# ...ాక ... రారాణి పూర్ణ

ఉన్నదే. తాడ్వాయిలో చదువుకుంటున్నప్పుడు, పర్వతారోహణ శాస్త్రీయ వివరాలన్నీ తెలుసుకుంది. తగినంత శిక్షణనిచ్చే భువనగిరి కేంద్రానికి ఎంపికైంది. అనంతర సమగ్ర శిక్షణను లడఖ్ సంస్థ నుంచి పొందింది. సంవత్సరమైనా తిరక్కుండానే ఎవరెస్ట్ పర్వతారోహక బృందంలో స్థానం సాధించుకుంది. అప్పుడు ఆరంభమైన జైత్రయాత్ర ఇప్పటికీ దిగ్విజయ రీతిన సాగుతోంది. ఎనిమిదేళ్ళ కాలవ్యవధిలో ఏడు మహాశిఖరాల అధిరోహణ స్వప్నాన్ని సాకారం చేసుకుంది పూర్ణ. 'పిన్న వయస్కురాలు – పెద్ద లక్ష్యాల సాధకురాలు' అంటూ అభినందనలందిస్తే వినమ్రంగా నవ్వుతుంది. జాతి నగర్వానికి మూలకారకమైన మధురహాసమది.

**విశ్వ కథానాయిక**

ప్రపంచ స్థాయిలో పేరొందిన 'సెవెన్ సమ్మిట్ ఛాలెంజ్'ను మీరు వినే ఉంటారు. ఆ సవాలును స్వీకరించి పరిపూర్తి చేసిన నారీరత్నం పూర్ణ. తన సాహసయాత్రకు సర్వవిధాలా సహాయ సహకారాలందించిన హైదరాబాద్ సంస్థకు సదా రుణపడి ఉంటానంది. నిరుడు తెలంగాణ మంత్రి కేటీఆర్‌ను కలిసి మాట్లాడినప్పుడు భవిష్యత్ ప్రణాళిక వివరాలడిగారు. 'మరింత ముందుకు ఉన్నతికి వెళ్లడమే' అని సమాధానమివ్వడం ఆమె ఆత్మవిశ్వాస సూచిక. గట్టి పట్టుదల, నిత్య అంకిత భావం, ఎడతెగని పోరాట పటిమే తనతో అద్భుతాలు చేయించాయి, చేయిస్తున్నాయి. అందుకనే 'పూర్ణ' పేరిట ఇప్పటికే పుస్తకం వెలువడింది. బయోపిక్ చలనచిత్రం నిర్మితమైంది. అరుదైన రికార్డులను సొంతం చేసుకుంటూ వస్తున్నందుకు అభివాదాల ధారాపాతం నేటికీ కురుస్తూనే ఉంది. క్రీడాంశాల పరంగా పర్వతారోహణది ప్రత్యేక స్థానం. ఉపరితలం పైన భూస్వరూప రీత్యా, కొండకన్నా పర్వతం మిన్న అని అందరికీ తెలుసు. రెండువేల అడుగుల ఎత్తున ఉన్నదాన్నే పర్వత ప్రాంతంగా పరిగణిస్తున్నప్పుడు, ఇరవైవేల అడుగులకు పైగా అధిరోహణ ఎంత అద్భుతమో వేరే చెప్పాలా? హిమాలయ, వింధ్య,ఆరావళాది పర్వతాల పేర్లు వినడమేకానీ చూసిన వారెందరు? ప్రపంచవ్యాప్తంగా ఉన్నవాటిలో కొన్నింటి శిఖరాగ్రాలకైనా చేరగలిగేది ఎంతమంది? ఎందరెందరికో కలగా మిగిలిన పర్వతారోహణను నిజం చేయగలిగిన సత్తా, సత్తువ ఉన్నందునే పూర్ణ విశ్వ కథానాయకురాలైంది. ఎన్నెన్నో ప్రశ్నలకు ఏకైక సమాధానంగా నిలిచి పేరును సార్థకం చేసుకుంటోంది. తిప్ప, గుట్ట, కొండ... వాటిని మించిన పర్వతం పలు సంపదల నిలయం. వనమూలికలైనా జీవనదులైనా అక్కడే. అరణ్యాల నిలయమైనా ఖనిజాల నెలవైనా అదే. విహార, వికాస, విజ్ఞానాల ఆలవాలమే కదా పర్వతమంటే! ఆ శిఖర ఆరోహణను జీవనకృత్యంగా చేసుకున్న పూర్ణ అక్కడే భరతజాతి పతాకాన్ని



రెపరెపలాడించటం విశ్వమంతటికీ అభినందనీయం.

**క్రీడాప్రపూర్ణ**

కాంచనగంగ, నందదేవి, బదరీనాథ్, త్రిశూల.. ఇలా భారతీయత ఉట్టిపడే శిఖరాలు ఇంకెన్నో ఉన్నాయి. ప్రపంచంలోని అత్యంత ఎత్తున గల ఎవరెస్ట్‌ను సాగరమాత, గౌరీశంకర శిఖరంగానూ పిలిచేవారున్నారు. ఇరవై తొమ్మిదివేల అడుగులకు మించి ఎత్తునుంది. ఇతర ఖండాల్లోని పర్వతాల పైకీ చేరి గెలుపు బావుటా చేపట్టిన తెలుగు అతివ పూర్ణ గురించి ఎంత చెప్పినా ఇంకా ఎంతో కొంత మిగిలే ఉంటుంది. ఆమెది నిస్సందేహంగా అద్భుత చరిత్ర, రికార్డులను బద్దలుకొట్టిన భారతీయతా ఘనత. ఎనిమిదేళ్ల క్రితమే తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ఘనంగా సత్కరించి అభివర్ణించినట్లు – శాశ్వత కథానాయిక పూర్ణ. జాతీయ స్థాయిలోనూ నేతల ప్రశంసలందుకున్న ఈ పర్వతారోహక ప్రముఖురాలు జాతిజనుల ఆశాదీపం,కాంతి తోరణం. వయసులో పిన్న, ఘనతలో మిన్న. అన్ని రంగాలలోనూ (విద్య, క్రీడలు, నిర్వహణ, సాహసయాత్ర) శిఖర సమానురాలైన పూర్ణ ఒకే ఒక్క మాటలో – పరిపూర్ణ! ★





# ఫ్రంట్ వెనక్కి.. కొత్త

తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ మళ్లీ జాతీయ రాజకీయాల గురించి చర్చను లేవనెత్తారు. అయితే, ఈ సారి మాత్రం ఆయన వ్యూహంలో ఓ ప్రత్యేకత కనిపించింది. ఇన్నాళ్లు కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ లక్ష్యంగా విమర్శలు కురిపించడం, ఆయా రాష్ట్రాల్లో బీజేపీయేతర పార్టీల ముఖ్యనేతలతో భేటీలు కావడం వంటివి చేశారు. సందర్భం దొరికినప్పుడల్లా, అవకాశం చిక్కినప్పుడల్లా బీజేపీపైనా, ప్రధాని నరేంద్రమోదీపైనా విమర్శల వర్షం కురిపించారు. ఇప్పుడు మాత్రం ఏకంగా జాతీయ పార్టీ ఏర్పాటుకు సంబంధించి సంకేతాలు ఇచ్చారు. అంతేకాదు, కొన్ని అనూహ్యమైన, ఆసక్తికర పరిణామాలను కూడా సృష్టించారు.

వాస్తవానికి దాదాపు ఐదారేళ్ల నుంచే కేసీఆర్ జాతీయ రాజకీయాల్లో చక్రం తిప్పుతానంటూ, థర్డ్ ఫ్రంట్ అంటూ హడావిడి చేస్తున్నారు. కానీ, ఎప్పుడూ దానిని సీరియస్‌గా తీసుకున్న దాఖలాలు కనిపించ లేదు. అప్పుడప్పుడూ ఈ అంశంపై మాట్లాడటం, బహిరంగ సభల్లో ప్రస్తావించడం, కొన్నిసార్లు ఆయా రాష్ట్రాలకు వెళ్లి బీజేపీయేతర పార్టీల నేతలను, రాష్ట్ర ప్రభుత్వాల అధినేతలను కలవడానికే పరిమిత మయ్యారు. మొన్నటికి మొన్న కూడా ఉత్తర భారత పర్యటన, కర్ణాటక, మహారాష్ట్ర యాత్ర పేరిట కేసీఆర్ హల్‌చల్ చేశారు. ఉత్తరాది టూర్‌ను అర్ధాంతరంగా ముగించుకున్నారు. షెడ్యూల్‌ను మార్చుకొని హైదరాబాద్ నుంచి కర్ణాటక వెళ్లి వచ్చారు. అయితే, ఈ పర్యటనలో కేసీఆర్ ఓ ఆసక్తికర ప్రకటన చేశారు. త్వరలోనే సంచలన ప్రకటన ఉంటుందని రాజకీయంగా చర్చను లేవనెత్తారు. ఇప్పుడు జరుగుతున్న పరిణామాలు చూస్తే కేసీఆర్ చేయదలచుకున్న సంచలన ప్రకటన ఇదే అయి ఉంటుందని విశ్లేషకులు అంచనాకు వచ్చారు.

ఇటీవల మంత్రులు, ముఖ్యనేతలతో ప్రగతి భవన్‌లో భేటీ అయిన కేసీఆర్.. చాలాసేపు మంతనాలు సాగించారు. ఐదు గంటలకు పైగా సాగిన ఆ సమావేశంలోనే జాతీయ పార్టీ అంశానికి సంబంధించిన చర్చను లేవనెత్తారు. అంతేకాదు, ఆ సమావేశంలో పాల్గొన్న వాళ్ల అభిప్రాయాలు అడిగారు. తర్వాత అయినా అభిప్రాయాలు వెల్లడించాలని సూచించారు. అయితే, కొత్తగా పార్టీ పెట్టే బదులు తెలంగాణ రాష్ట్ర సమితినే జాతీయ పార్టీగా ప్రకటించవచ్చన్న ప్రతిపాదన వచ్చింది. కానీ, టీఆర్ఎస్‌కు సంబంధం లేకుండా కొత్త పార్టీని స్థాపించాల్సిన అవసరం ఉందని సీఎం కేసీఆర్ అభిప్రాయపడ్డట్లు తెలిసింది. దేశంలో బీజేపీ పాలనలో నష్టాలు జరుగుతున్నాయని, ఆ పార్టీ వల్ల ప్రయోజనం లేదని విమర్శించిన కేసీఆర్.. విపక్ష హోదాలో కాంగ్రెస్ పార్టీ కూడా బీజేపీని నిలువరించడంలో విఫలమైందని అభిప్రాయపడ్డారు. అందుకే దేశ ప్రజల కోసం ప్రత్యామ్నాయ రాజకీయ పార్టీ ఏర్పాటు చేసే పరిస్థితి ఏర్పడిందని వ్యాఖ్యానించారు. వివిధ పార్టీలను ఏకంచేసి రాష్ట్రపతి ఎన్నికలో ఎన్డీయే అభ్యర్థిని ఓడించడం ద్వారా బీజేపీకి గుణపాఠం చెప్పవచ్చని ముఖ్యమంత్రి కేసీఆర్ అభిప్రాయపడ్డారు.

జాతీయ స్థాయిలో నెలకొల్పనున్న కొత్త పార్టీకి జై భారత్, నయాభారత్, భారత్ రాష్ట్రీయ సమితి వంటి పేర్లు ఎలా ఉంటాయన్న అంశంపై చర్చ జరిగింది. పార్టీ పేరు, జెండా, ఎజెండా వంటి అంశాల కూర్పును గురించి కూడా కేసీఆర్ నేతల అభిప్రాయాలు కోరారు. ఒకవేళ కొత్త పార్టీ పెడితే పేరు మాత్రం టీఆర్ఎస్‌కు సామీప్యంగా ఉండేలా.. భారత్ రాష్ట్రీయ సమితి (బీఆర్ఎస్) ఖరారు చేయవచ్చన్న అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. కేసీఆర్ కూడా ఈ పేరుకే మొగ్గుచూపినట్లు సమాచారం. అంతేకాదు, ఈ పార్టీని దేశ రాజధాని ఢిల్లీలో ప్రకటించాలన్న ఆలోచనను కూడా నేతలతో పంచుకున్నారు ఆయన.

తెలంగాణపై ప్రత్యేక దృష్టి సారించిన భారతీయ జనతాపార్టీ అధిష్ఠానం వచ్చే నెల మొదటివారంలో జాతీయ కార్యవర్గ సమావేశాలను హైదరాబాద్‌లో నిర్వహించేందుకు ప్రణాళిక రూపొందించింది. ఆ సమావేశాలు బీజేపీకి దక్షిణాదిలో ప్రాధాన్యాన్ని పెంచేలా జరగనున్నాయి. దేశం నలుమూలల నుంచీ భారతీయ జనతాపార్టీ ముఖ్యనేతలు ఈ సమావేశానికి తరలివస్తారు. అంతేకాదు.. బీజేపీకి చెందిన కేంద్రమంత్రులు అందరూ ఈ సమావేశాల్లో పాల్గొంటారు. అంటే సమావేశాలు జరిగే మూడు రోజుల పాటు హైదరాబాద్ కాషాయమయం అయిపోతుందన్నమాట. అయితే, ఇదే సందర్భంలో కేసీఆర్ కొత్త వ్యూహం అమలు చేయనున్నట్లుగా విశ్లేషకులు చెబుతున్నారు. బీజేపీ జాతీయ కార్యవర్గ సమావేశాలు జరగకముందే.. ఈ నెలాఖరులోనే ఢిల్లీ వెళ్లి జాతీయ పార్టీగా భారత్ రాష్ట్రీయ సమితిని ప్రకటించే అవకాశాలున్నాయని చెబుతున్నారు. కేసీఆర్, టీఆర్ఎస్ శ్రేణులు ఈ మేరకు లీకులు ఇస్తున్నప్పటికీ.. గతంలో మాదిరిగానే కొన్నాళ్లు

జాతీయ స్థాయిలో నెలకొల్పనున్న కొత్త పార్టీకి జై భారత్, నయాభారత్, భారత్ రాష్ట్రీయ సమితి వంటి పేర్లు ఎలా ఉంటాయన్న అంశంపై చర్చ జరిగింది. పార్టీ పేరు, జెండా, ఎజెండా వంటి అంశాల కూర్పును గురించి కూడా కేసీఆర్ నేతల అభిప్రాయాలు కోరారు. ఒకవేళ కొత్త పార్టీ పెడితే పేరు మాత్రం టీఆర్ఎస్‌కు సామీప్యంగా ఉండేలా.. భారత్ రాష్ట్రీయ సమితి (బీఆర్ఎస్) ఖరారు చేయవచ్చన్న అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. కేసీఆర్ కూడా ఈ పేరుకే మొగ్గుచూపినట్లు సమాచారం. అంతేకాదు, ఈ పార్టీని దేశ రాజధాని ఢిల్లీలో ప్రకటించాలన్న ఆలోచనను కూడా నేతలతో పంచుకున్నారు, ఆయన.

సుజాత గోపగోని, 6302164068

# పార్టీ ముందుకు!

హడావిడి చేసేందుకు మాత్రమే ఈ ప్రచారం చేయించారన్న చర్చ కూడా జోరుగానే సాగుతోంది.

జాతీయ పార్టీ ఏర్పాటు కసరత్తులో మునిగి పోయిన కేసీఆర్ ఎంతవరకు విజయం సాధించ వచ్చు? అన్న చర్చ దేశవ్యాప్తంగా జరుగుతోంది. తెలంగాణలో ఉద్యమ నేపథ్యం, ప్రజల భావోద్వే గాలు, పార్టీ ఆవశ్యకత, ప్రత్యేక రాష్ట్రం ఆకాంక్ష, ఈ ఆకాంక్ష కోసం పోటీగా మరే పార్టీ లేకపోవడం వంటి అనేక అంశాలు టీఆర్ఎస్‌కు కలిసివచ్చాయి. అందుకే కొత్త రాష్ట్రం ఆవిర్భావం తర్వాత ఒకటి కాదు, రెండుసార్లు తెలంగాణ రాష్ట్రసమితి అధికారాన్ని చేజిక్కించుకుంది. కానీ, జాతీయ స్థాయిలో అలాకాదు. ప్రజల ఆలోచనతీరు భిన్నంగా ఉంటుంది. విభిన్న మనస్తత్వాలు, వేర్వేరు ఆకాంక్షలు, అనేక అభిప్రాయ భేదాలు ప్రతికూల ప్రభావాన్ని చూపుతాయి. తెలంగాణ ప్రజలను ఎన్నికల వేళ 'లోకల్' అన్న సెంటిమెంట్ మాయలో పడేసే కేసీఆర్, మిగతా రాష్ట్రాల ప్రజలను తనకు అనుకూలంగా మార్చుకోవడం అంత సులభం కాదని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. కేసీఆర్ జాతీయ స్థాయిలో విజయం సాధించడం నల్లేరు మీద నడక కాదన్న విశ్లేషణలు సాగుతున్నాయి.

నిజానికి కేసీఆర్ ప్రాంతీయ పార్టీల కూటమి పేరుతో తొలినుంచీ ప్రకటనలు చేస్తున్నారు. దాదాపు ఐదారేళ్లుగా ఈ తంతు కొనసాగుతోంది. ఫెడరల్ ఫ్రంట్ అంటూ ఆ కూటమికి నామకరణం కూడా చేసేశారు. అనేక సార్లు సభల్లో, సమావేశాల్లో ఫెడరల్ ఫ్రంట్ గురించిన ప్రస్తావన చేశారు. కానీ, ఇప్పుడు హఠాత్తుగా జాతీయ స్థాయిలోనూ సొంత కుంపటి నయమని కేసీఆర్ భావించడం వెనుక పరిణామా లను కూడా గమనించాల్సిన అవసరం ఉంది. ఇన్నాళ్లుగా ఉద్దండులు అనుకున్న, బీజేపీకి చుక్కలు చూపిస్తారనుకున్న, జాతీయస్థాయిలో చక్రం తిప్పగలుగుతారనుకున్న ఆయా రాష్ట్రాలకు చెందిన అనేకమందిని కేసీఆర్ కలిశారు. ప్రత్యేకంగా భేటీ అయ్యారు. కానీ, ఇప్పటివరకు ఆయన కలిసిన వాళ్లలో కొందరు అసలు ఫెడరల్ ఫ్రంట్ అనే అంశమే తమ మధ్య చర్చకు రాలేదని, కేసీఆర్ జాతీయ రాజకీయాల గురించి చర్చించలేదని కూడా ప్రకటించిన సందర్భాలున్నాయి. అంటే, కేసీఆర్ తొలుత ప్రతిపాదించినట్లు ఫెడరల్ ఫ్రంట్, ప్రాంతీయ పార్టీల కూటమి అసాధ్యం అనుకున్నట్లు అర్థమవుతోంది. అన్ని పార్టీలు ఒకే తాటిపైకి రావడం, ఒకే ఆశయం, లక్ష్యం కోసం పోరాడటం ఆచరణలో సాధ్యం కాదన్న ఆలోచనకు ఆయన వచ్చారని స్పష్టంగా తెలుస్తోంది. అంతేకాదు, తెలంగాణ ప్రజల ఆలోచనలకు, ఇతర ప్రాంతాలలో ప్రజల ఆలోచనలకు చాలా భిన్నత్వం ఉంటుందని, రాష్ట్ర ప్రజలు తెలంగాణ సెంటిమెంటుతో కేసీఆర్‌కు పట్టం కట్టారని, మిగతా రాష్ట్రాల ప్రజలు అంతగా కేసీఆర్‌ను ఆదరించకపోవచ్చన్న చర్చ కూడా రాజకీయాల్లో సాగుతోంది. అందుకే పార్టీలను ఏకం చేసేకన్నా, తానే పార్టీ పెడితే తన పార్టీ కోసం, తన కోసం, తన ఆశయం కోసం, తన ఆలోచన విధానం కోసం కార్యాచరణ రూపొందించుకోవచ్చన్న భావన తోనే కేసీఆర్ బీఆర్ఎస్ నిర్ణయానికి మొగ్గుచూపినట్లు విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. మరో విషయం ఏమంటే, ఆయా ప్రాంతీయ పార్టీల నేతల ముందు కేసీఆర్ తనకు తానుగా రూపొందించుకున్న ఎజెండా, ప్రతిపాదనలు, లక్ష్యాలపై ఏకాభిప్రాయం కుదరలేదని కూడా తెలుస్తోంది.

టీఆర్ఎస్ వర్గాల నుంచి వస్తున్న సమాచారం ప్రకారం కేసీఆర్ కొత్త జాతీయ పార్టీకి కార్యవర్గాన్ని ఏర్పాటుచేసే విషయం మీద దృష్టి సారించా రని చెబుతున్నారు. పార్టీలకు అతీతంగా పలువురితో రహ స్యంగా భేటీ కావడం, మేధావు లను ఆహ్వానించి.. జాతీయ కార్యవర్గం కూర్పు గురించి సమాలోచనలు సాగిస్తున్నారని అంటున్నారు. రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ (పీకే) సలహాలతో జాతీయ రాజకీయా లలో కీలక భూమిక పోషించేలా వ్యూహాలు రచిస్తున్నట్లుగా చెబుతున్నారు.

కేసీఆర్ జాతీయ పార్టీ వ్యూహం వెనక మరో ఆలోచన కూడా ఉందంటున్నారు, విశ్లేషకులు. తన కుమారుడు కేటీఆర్ (కల్వకుంట్ల తారక రామారావు)ను సీఎం చేయడం కోసమే కేసీఆర్ జాతీయ రాజకీయాలపై దృష్టి పెట్టారని చెబుతున్నారు. గతంలోనూ చాలాసార్లు కేటీఆర్‌కు ముఖ్య మంత్రి పీఠం అప్పగిస్తారన్న ప్రచారం జరిగింది. కానీ, ఎప్పటి కప్పుడు ఆ ప్రతిపాదనకు అడ్డుకట్ట పడుతోంది. ఇప్పుడు జాతీయ పార్టీ ఏర్పాటు చేసి, కేసీఆర్ ఢిల్లీ బాట పడితే.. అనివార్యంగా కేటీఆర్‌ను సీఎం చేయవచ్చుని, అప్పుడు రాజకీయంగా వచ్చే విమర్శలకు, ప్రతిపక్షాల ఆరోపణలకు కౌంటర్ ఇవ్వవచ్చన్నది కేసీఆర్ వ్యూహంగా చెబుతున్నారు.

రాష్ట్రంలో ప్రతిపక్షాలు ఇప్పుడు చాలా దూకుడుగా వ్యవహరిస్తున్నాయి. బీజేపీ తరచూ టీఆర్ఎస్‌కు వెన్నులో వణుకు పుట్టించే విజయాలను సొంతం చేసుకుంటోంది. క్షేత్రస్థాయిలోనూ గతంలో కన్నా ఇప్పుడు ఆ పార్టీ బలపడిందన్న సంకేతాలు కేసీఆర్‌కు కూడా అందాయి. సంజయ్ పాదయాత్ర, ప్రధానమంత్రి సహా, అగ్రనేతలందరూ సందర్భం వచ్చినప్పుడల్లా తెలంగాణలో పర్యటించడం వంటి పరిణామాలు టీఆర్ఎస్‌కు ప్రతికూలంగా మారాయి. కాంగ్రెస్ పార్టీ కూడా అధికార టీఆర్ఎస్ వైఫల్యాలపై గతంలో కన్నా ఇప్పుడు గట్టిగా స్పందిస్తోంది. ఈ పరిణామాలతో టీఆర్ఎస్ భవితవ్యం గురించి ఆలోచించాల్సిందే అంటున్నారు విశ్లేషకులు. ముందు ఇల్లు చక్కదిద్దుకొని– అంటే తెలంగాణలో పరిస్థితులు బాగు చేసుకొని, కేసీఆర్ జాతీయ రాజకీయాల నినాదం ఎత్తుకుంటే బాగుంటుందని చెబుతున్నారు.

**వ్యాసకర్త: సీనియర్ జర్నలిస్ట్**



పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులలో సృజనాత్మక ప్రతిభను వెలికి తీసే ప్రయత్నం జరగాలనీ, అప్పుడే వారు బాగా ఆలోచించగలుగుతారనీ విద్యాభారతి అధ్యక్షులు దూసి రామకృష్ణ చెప్పారు. నూతన జాతీయ విద్యా విధాన రూపకల్పనలో విద్యాభారతి కీలక పాత్ర వహించిన సంగతి తెలిసినదే. చరిత్ర పాఠ్య పుస్తకాలలో మార్పును అంతా కోరుకుంటున్నారనీ, సాహిత్యంలో ఇప్పటి పరిస్థితిని బట్టి దేశీయమైన కంటెంట్ తీసుకోవడమే సరైనదని నూతన జాతీయ విద్యా విధానం అభిప్రాయమని ఆయన చెప్పారు. దేశ అవసరాలకు అనుగుణంగా వృత్తి విద్యలలో పిల్లలకు పరిచయం ఉండాలని కూడా కొత్త విద్యా విధానం భావిస్తోంది. వ్యాయామం, యోగా, కళలకు ప్రాధాన్యం ఇస్తారని, పరిశోధనలను దేశ అవసరాలకు అనుగుణంగా మలుస్తారని కూడా చెప్పారు. బీజేపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ జాతీయ విద్యా విధానం మీద బీజేపీయేతర రాష్ట్రాల మాటలలో ఉన్న వ్యతిరేకత అమలు దగ్గర లేదని కూడా రామకృష్ణ తెలియచేశారు. నూతన జాతీయ విద్యావిధానం 2020 గురించి ఆయనతో **జాగృతి** జరిపిన ముఖాముఖిలో చివరి భాగమిది:

# విద్యా విధానం 2020లో సృ

**పిల్లల్లో సృజన పెంచడానికి కొత్త జాతీయ విద్యావిధానం 2020 ప్రత్యేకంగా చూపించిన శ్రద్ధ ఏమిటి?**

సాధారణంగా 21వ శతాబ్దపు నైపుణ్యాలు– క్రిటికల్ థింకింగ్, క్రియేటివ్ థింకింగ్, కమ్యూనికేషన్ స్కిల్ – వీటన్నింటి విస్తరణకు ఈ విధానంలో ఎంతో చక్కగా యోజన చేశారు. ఇందుకోసం సీబీఎస్‌సీ, విద్యారంగ నిపుణులు కలసి ముందుగానే చక్కటి పుస్తకాలు సేకరించి పెట్టారు. మిగిలిన పాఠశాలలకు వెళ్లి వాళ్లు చేసిన ప్రయోగాలను కూడా సంగ్రహించి పెట్టారు. ఇప్పుడు విద్యా విధానంలో మూల్యాంకనకి ప్రాధాన్యం ఇస్తున్నారు. అసలు పిల్లలూ, వాళ్ల సృజనాత్మక ప్రతిభ అని ఆలోచిస్తే– రెండు రకాల ఇంటెలిజెన్స్ ఉంటాయి. అవి, దేశీయం, సహజం. సాధారణంగా ప్రతి ఒక్కడి రక్తంలోనూ ఈ రెండూ ఉంటాయి. కానీ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వచ్చిన కారణంగా అవి పక్కన పెట్టేస్తున్నారు. ఉదాహరణకు ఓ కుర్రాడు రాత్రివేళ టార్చ్‌లైట్ వెలుగులో అమ్మమ్మని తీసుకుని వెళ్తున్నాడు. దారిలో గొయ్యి. అందులో వాళ్ల అమ్మమ్మ పడి, కాలు విరిగింది. వాడికి దు:ఖం, ప్రశ్న ఒకేసారి వచ్చాయి. టార్చ్‌లైట్ ఉన్నా ఆమె ఎలా పడిపోయింది? వాడు ఆరునెలల తర్వాత అదే టార్చ్‌లో అసలు బల్బు కింద ఇంకో చిన్న బల్బు అమర్చాడు. ఫోకస్ చేస్తే దారే కాదు, టార్చ్ కింద నేల కూడా కనిపించేటట్టుగా చేశాడు. ఇది సృజనాత్మక శక్తి కాదా! ఇలాంటి సృజనశీలతని పాఠశాలల్లో ప్రోత్సహిస్తే, ఆ దశ నుంచే పిల్లలు పెద్దగా ఆలోచించగలుగుతారు. ఇప్పుడు విద్యార్థి యాటిట్యూడ్, యాప్టిట్యూడ్–ఇవన్నీ తీసుకొని, వాటిని వికసింపచేయడానికి అవకాశాలు ఇచ్చారు. దానికి వాళ్లు రకరకాల పేర్లు పెట్టారు. ఇంటర్ డిసిప్లెయినరీ అప్రోచ్, మల్టీ డిసిప్లెయినరీ అప్రోచ్, ఇంటిగ్రేషన్ ఇలా. ఈ విధానంలో జరిగినదేమిటి అంటే– కేవలం తరగతికే పరిమితం కాకుండా, ఇంటి ప్రమేయం ఉండాలన్నారు. నిజానికి ఇల్లే పెద్ద తర్ఫీదు కేంద్రం.

ఇప్పుడు ప్రాజెక్టు వర్క్‌కు ప్రాధాన్యం పెరిగింది. ఇంతవరకు ఏమిటంటే అందరం ఏదో చెప్పాం. అది వాళ్లు రాసుకురావడం. ఇప్పుడు అలా కాదు. మేము టీచర్స్ ట్రైనింగ్ పెడుతున్నాం. ముందర ప్రాజెక్ట్ ఎలా తయారు చేయాలో చెప్పాలి. అంటే ఉపాధ్యాయునికి పరిచయంచలేనిదే పిల్లలతో చేయించలేడు కదా! ఈ విద్యా విధానంలో ఇవన్నీ స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఇంకా ముఖ్యమైనది– ప్రజలను చైతన్యవంతులను చేయడం. విద్యా రంగంలో, దాని పురోగతిలో వారి ప్రమేయం పెంచడం. ఈ విధానం వచ్చిన మూడు నెలల కాలంలో ఎంతమందిని విద్యాభారతి చైతన్యవంతం చేయడానికి ప్రయత్నించిందో చెప్పలేం. ఉదాహరణకు ఈ విధానం వెలువడిన వెంటనే తెలంగాణ ప్రాంతంలోనే 3 నెలల కాలంలోనే 16 వేల మందిని కలిశాం. చిన్న చిన్న బృందాలుగా విభజించి ఈ విషయాలన్నీ వివరించి చెప్పాం. అలా దేశం మొత్తం జరిగింది. కొత్త విధానం ఫలితం ఎలా ఉంటుందని ప్రజలు ఎదురు చూడటానికి కారణం ఇదే. ఎంత కష్టపడి మనం చేశామంటే విద్యాప్రవేశ్ అనే ఒక పుస్తకాన్ని విడుదల చేశాం.



ఇది ప్రభుత్వ ప్రచురణే. దానికోసం 28 మంది ఉపాధ్యాయులను దేశం మొత్తం నుంచి ఏర్పాటు చేశాం. భారతీయ పద్ధతుల్లో చేశాం. మనం చేసిన ప్రయోగాలన్నింటిని చూసి ఇప్పుడున్న స్టీరింగ్ కమిటీ కూడా సంతోషించింది.

**ఇప్పుడు చరిత్ర రచన, దృష్టికోణం వీటి మీదే చర్చంతా నడుస్తున్నది. కాబట్టి చరిత్రకు సంబంధించిన యోజన ఏమిటి?**

కొత్త జాతీయ విద్యావిధానంలో చరిత్ర అంశానికి సంబంధించి పెద్ద ఎత్తున మార్పును ఆశించవచ్చు. చరిత్రనంతా ఒక చోట చేర్చి, సరైన పద్ధతుల్లో రాసే ప్రక్రియకు అవకాశం ఇవ్వాలన్నదే ప్రభుత్వం కోరిక. ఇందుకు సంబంధించి కార్యశాలలు కూడా నిర్వహిస్తున్నది. 6,7,8 తరగతులకి చెన్నైలో చేశాం. మనం కూడా ప్రత్యేకంగా చేశాం. ఆ పుస్తకాల్ని గవర్నమెంట్‌కి ఇచ్చేస్తున్నాం. ప్రభుత్వం కూడా దాన్ని అంగీకరించింది. దీని మీద మనం కూడా సమావేశం ఏర్పాటు చేశాం. గవర్నమెంట్, ఇతరులని కూడా పిలిచాం. విషయం చెప్పాం. వాళ్లు అంగీకరించారు. అయితే ఆ విషయం మీద తమకు పరిజ్ఞానం లేదు కాబట్టి అది ఇమ్మన్నారు. ప్రభుత్వంతో పాటు మనం కూడా పరిశోధకులని, ఎడిటర్లని గుర్తించాం. చరిత్ర పుస్తకాలలో మార్పు రావాలన్న ఆకాంక్ష ప్రజలలో బలంగా ఉంది.

**ఇప్పుడు సాహిత్యమే పెద్ద ప్రశ్నార్థకం. దాని దిశ ఇంకా పెద్ద ప్రశ్నార్థకంగా ఉంది. భారతీయమైన చింతన తగ్గి, విదేశీ సిద్ధాంతాల ప్రభావంతో ఉన్న సాహిత్యమే గొప్పదన్న ప్రచారం జరుగుతోంది. ఇంకా చెప్పాలంటే సంఘర్షణే సాహిత్యానికి కేంద్ర బిందువు కావాలన్న ప్రచారం. దీనికి కొత్త జాతీయ విద్యావిధానంలో సమాధానం ఏదైనా ఉందా?**

ఇక అలాంటి వాతావరణమైతే నిలబడదు. దీని మీద చర్చ జరిగింది. విదేశాల నుంచి తీసుకునే రిఫరెన్సులు తగ్గాలన్నది ఒక తీర్మానం కూడా. మిచిల్ డేనియల్ అని మనతోనే ఇందులో పని చేశారు. ఫ్రెంచ్ దేశీయుడు. 1975 నుంచి భారత్‌ను ప్రేమిస్తూ ఇక్కడే ఉండిపోయారు. ఇప్పటి పరిస్థితిని బట్టి భారతీయమైన కంటెంట్‌ను మాత్రమే తీసుకో

# జనాత్మక ప్రతిభకు పెద్ద పీట



వాలని ఆయన అన్నారు. నిజానికి ఇలా విదేశీ ఆలోచనల మీద ఆధారపడడం అనేది ఇక్కడ తప్ప ఎక్కడా కానరాదని ఆయనే మనకు చెప్పారు. చాలా దేశాలను చూసి వచ్చిన తరువాత, ఆ అనుభవంతో ఆయన చెప్పిన మాట ఇది. వీటి ప్రాతిపదికగానే నేను సిఫారసులు చేశాను. ఒకటి అంగీకరించాలి. సాహిత్యం కంటే భాష అనే అంశం మీద ఎక్కువ దృష్టి పడింది. సాహిత్యం మీద తక్కువే. భాషకు ఒక కమిటీ ఉంది. దాని అధ్యక్షులు వృషభ్ జైన్. దానిని సమావేశపరిచాం. కానీ హయ్యర్ ఎడ్యుకేషన్ మీద ఇంకా సమావేశం కాలేదు. ఆ సమావేశాలలో సాహిత్యం మీద దృష్టి కేంద్రీకరిస్తారు. కానీ కింది తరగతులలో కూడా సాహిత్య పరిచయం ఉండాలి. ఇక పిల్లలకోసం నాలెడ్జ్ ఆఫ్ ఇండియా పథకం ఉంది. దానినే వాళ్లు ఇండియన్ నాలెడ్జ్ సిస్టమ్ అంటున్నారు. చిన్న పిల్లలకు భారతీయమైన పరిజ్ఞానం అందాలి. కపిల్ కపూర్, డేనియల్ దీని మీదే పనిచేస్తున్నారు. మనదైనది ఏమిటో తెలిస్తే బయటివాటి జోలికి వెళ్లరు.

**వృత్తి విద్య గురించి జాతీయ విద్యా విధానం ఏమంటుంది?**

స్కిల్లింగ్ బై స్కూలింగ్ అనేది ఉంది. వృత్తివిద్యకి ఈ కొత్త విద్యా విధానంలో అధిక ప్రాధాన్యమే ఉంది. మన యువతకి దేశ అవసరాలను బట్టి ఏదో ఒక వృత్తి నైపుణ్యం ఉండాలి. ప్రాథమిక స్థాయిలో వృత్తి విద్య అంటూ ఇక విడిగా ఉండదు. 6 నుండి 8వ తరగతి వరకు పాఠ్యాంశాలతో పాటే వృత్తి విద్యా ప్రణాళికను జోడించి, బోధించే పద్ధతి, దానికి అవసరమైన ప్రాక్టికల్ క్లాసెస్ ఉంటాయి. అలాగే సెకండరీ లెవల్ దేనినైనా ఎంచుకోవచ్చు. హయ్యర్ ఎడ్యుకేషన్‌లో ఇక తన ఇష్టం. ఎన్నెన్ని అవకాశా లున్నాయో అవన్ని కూడా అక్కడ కనిపిస్తాయి. ఒక ప్రత్యేక విద్యా విధానం తయారుచేయడం కోసం National Skill Qualification Framework పరిధిలో వీటికోసం పని చేస్తున్నారు. దానికి ఒక టీం వేసి, ఆ టీం ద్వారా అధ్యయనం చేసి, ఇప్పటివరకు జరుగుతున్న ప్రయోగాలన్నింటికి కూడా నివేదిక ఇవ్వాల్సిందిగా కోరారు. కాబట్టి రాబోయే రోజుల్లో దీంట్లో మంచి మార్పులు వస్తాయని మనం ఆశించవచ్చు. ప్రాథమిక స్థాయిలో మనం చేసే పనుల ద్వారా వృత్తి విద్య పట్ల ఆకర్షణ కలగడం, మిడిల్ స్కూల్ స్థాయిలో, అంటే 6 నుండి 8వ తరగతి వరకు కూడా బోధనాంశాలతో పాటే వృత్తి విద్యా నైపుణ్యాల్ని జోడించే ప్రయత్నం జరుగుతున్నది. సెకండరీ లెవల్‌లో ఏ సబ్జెక్టు అయినా తీసుకోవచ్చు.

**ప్రభుత్వ పాఠశాలల్లో వ్యాయామ విద్యను పూర్తిగా విస్మరిస్తున్నారన్న విమర్శ ఉంది. ఇక ప్రైవేటు పాఠశాలల సంగతి సరే. కొత్త జాతీయ విద్యా విధానంలో వ్యాయామం, యోగాలకు ఎలాంటి స్థానం ఉండబోతోంది?**

ఈ మధ్య యునెస్కో విడుదల చేసిన నివేదిక ప్రకారం భారతదేశంలో ఎక్కువ మంది వ్యాయామం, యోగా, సంగీతం ఇతర కళల పట్ల ఆసక్తి చూపుతున్నారు. వీటి కోసం ఆచార్యులను నియమించాలన్న యోచన ఉంది. అది తప్పకుండా జరగాలి కూడా. ఇందుకు సంబంధించిన ప్రశిక్షణ కూడా గాఢంగా జరగాలి. ఆ పని జరుగుతుందని ఆశిస్తున్నాం.

**పరిశోధనలో ఎలాంటి మార్పులు రాబోతున్నాయి?**

చక్కటి పరిశోధక వ్యవస్థ దేశానికి అవసరం. మారుతున్న ప్రపంచ పరిస్థితులు, స్థానికంగా ఉండే అవసరాలు దృష్టిలో ఉంచుకొని నేషనల్ రిసెర్చ్ ఫౌండేషన్ రాబోతున్నది. సమాజంలో నేటి అవసరాలను దృష్టిలో ఉంచుకొని మాత్రమే దాని ఆధ్వర్యంలో పరిశోధనలు జరుగుతాయి. పరిశ్రమలు లేదా సమాజంలో ఉండే ఇతర వ్యవస్థలు, పర్యావరణ పరిస్థితులు, ఇతర సమస్యలు దృష్టిలో ఉంచుకొని పరిశోధన జరగాలన్నదే కోరిక. భారతీయ జ్ఞాన పరంపరలో ఉండే పద్ధతి ప్రకారం నేడు దేశానికి ఉపయోగపడే పరిశోధనలు రావాలి. దాని ద్వారా మన దేశం కూడా పెద్ద జ్ఞాన సమాజంగా ప్రపంచం మొత్తం వెలుగొందాలని ఆశ. ఇప్పటికే భారతదేశం లోకల్ ప్లేయర్‌గా ఉంది. రాబోయే రోజుల్లో విశ్వ నాయకత్వం వహించడానికి కావల్సిన మార్గాల్లో రిసెర్చ్ వ్యవస్థపై దృష్టి పెట్టడం ప్రధానం. దానికి కావలసిన ప్రయత్నాలు, కమిటీలు ఇవన్నీ కూడా ఇప్పుడు ఏర్పాటు చేసే ప్రయత్నం జరుగుతున్నది. అదే కనుక జరిగితే హయ్యర్ ఎడ్యుకేషన్‌లో ఒక పెద్ద మార్పు రాబోతున్నట్టు లెక్క.

**సమాజంలోని అన్ని వర్గాల వారి పిల్లలు, తరతమ భేదం లేకుండా ఒకే బడిలో చదవాలన్న విధానం అమలుకు ఎలాంటి సూచనలు ఉన్నాయి?**

నిజానికి ఇక్కడ అన్ని వర్గాల పిల్లలు ఒకే బడికి అనే విధానమే ఉండేది. కానీ స్వతంత్ర్యం వచ్చిన తర్వాత ఇది దారి తప్పింది. ఒక్కొక్క వర్గానికి ఒక్కొక్క పాఠశాల అనే పద్ధతిని ప్రోత్సహించింది కూడా ప్రభుత్వమే. ఉదాహరణకి కేంద్రీయ విద్యాలయాలనే పేరుతో, నవోదయ, మోడల్ స్కూల్స్ పేరుతో ఇలా ఒక్కొక్క వర్గానికి పాఠశాలలు వచ్చాయి. అందరికీ ఒకే రకమైన విద్య ఉన్నప్పుడే ఏకరూపమైన పెద్ద మార్పు సాధ్యం. అయితే నేటి విద్యా విధానంలో దానికంత పెద్ద ప్రోత్సాహం లేదు. అయితే ఒక ప్రయత్నం ఏమిటంటే, ఇప్పుడున్న అంగన్‌వాడీ పాఠశాలలు, ప్రీ ప్రైమరీ వీటన్నింటినీ ప్రధాన స్రవంతి విద్యారంగంతో అనుసంధానం చేశారు. ప్రభుత్వ విద్యా సంస్థలు బలపడినట్టయితే అందరికీ ఒకే బడి, అందరికీ ఒకే విద్య అన్న విధానం అమలులోకి వస్తుంది. అరమరికలు లేని పద్ధతుల్లో ఒకే రకమైన విద్యావ్యవస్థకు అవకాశం ఉంటుంది. దానికోసం ఎదురుచూద్దాం. మనవంతు ప్రయత్నం కూడా మనం చేద్దాం.

**బీజేపీ ఏం చేసినా కాషాయం అన్న ఆరోపణ సిద్ధంగా ఉంటుంది. కొన్ని రాష్ట్రాలలో అధికారంలో ఉన్న విపక్షాలు బీజేపీ మీద గుడ్డి వ్యతిరేకతతో ఉన్నాయి. అవి కొత్త జాతీయ విద్యా విధానాన్ని ఎలా తీసుకుంటాయి?**

ఆ రాష్ట్రాలలో ఆయా ప్రభుత్వాల ఇష్టం. ముందే చెప్పుకున్నాం. ఇది సిఫారసు మాత్రమే. ఆదేశం మాత్రం కాదు. అయితే మా పద్ధతుల్లో మేము విద్యావిధానాన్ని అమలు చేస్తామని చెప్పేవారు కూడా రాబోయే రోజుల్లో ఈ కొత్త జాతీయ విద్యా విధానం గురించి ఆలోచించే పరిస్థితి ఏర్పడుతుంది. కేరళలో కూడా హయ్యర్ ఎడ్యుకేషన్‌లో తెచ్చిన మార్పులు, నియమాలు చూసుకున్న తర్వాత, అవసరాల దృష్ట్యా కొంత యూటర్న్ తీసుకున్నట్టుగా అనిపిస్తుంది. కేరళ మాత్రమే కాదు, మిగిలిన చోట్ల కూడా ఈ పాలసీలో ఉండే మంచిని తీసుకొని, ముందుకి వెళ్లే యోచనలో ఉన్నారు. వాస్తవంగా, బయటికి కనిపించే వ్యతిరేకత అంతర్గతంగా లేదు. విధానం అమలులోను ఆ వ్యతిరేకత గోచరించటం లేదు. ★

## కథ

“హనుమా! నీవు చెప్పినది నిజమా? పదునాలుగు సంవత్సరాల రామ వియోగ అనావృష్టిని చూచిన యీ కన్నులకు రామదర్శన వృష్టి కలగబోతున్నదా? వానరులకు సహజమైన చాంచల్యం నీలో లేదుకదా?

దనుజవి రాముడైన నా రాముడెక్కడ? భ్రాతృ సేవా సుగుణుడు లక్ష్మణుడెక్కడ? పతివ్రతాచరిత సీతామాత యెక్కడ?” సుదూరంగా చూస్తూ, ఆదుర్దాగా ప్రశ్నించాడు భరతుడు, రామాగమన వార్తను మోసుకొొచ్చిన హనుమతో.

“సత్యసంధా! భరతా! భరద్వాజ ముని శ్రీరాము నితో పాటు ఆయన పరివారానికి, షడ్రసోపేతమైన భోజనాలను సమకూర్చాడు.

పరివారం అలసట దీర్చుకుంటున్నారు కాబోలు. భరద్వాజ ముని అనుగ్రహంతో రాముడు వచ్చే మార్గంలోని వృక్షాలు పరిమళ పుష్పాలతో, మధుర మైన తేనెలతో అలరారుతున్నాయి. ఆ మకరంద పానమదోన్మత్త భ్రమరఝుంకారనాదాలు అడవి అంతటా నిండాయి.

బహుశా తీయని పండ్లను తింటూ, చెట్ల ఛాయల కింద వానరులు సేదదీరుతున్నట్లున్నారు కాబోలు.

అదిగో భరతా! వినుము! గోమతీ నదిని దాటిన కోలాహలం ఇక్కడికి వినబడుతున్నది. సాలవనము లందలి వృక్షాల కదలికలచే, వాటి పూల నుండి రాలినపుప్పొడుల వాసనలు ఇక్కడి దాకా వస్తున్నవి” అంటూ ప్రత్యుత్తర మిచ్చాడు హనుమ.

“ఔను పావనీ! నీ మాటలు నిజమే అనిపిస్తున్నది. నాకు కూడా శుభ శకునములు గోచరిస్తున్నాయి” అన్నాడు ఆనందంగా భరతుడు.

“మహాత్మా! అదిగో అల్లంత దూరాన బ్రహ్మ సంకల్పానుసారం చంద్రకాంతిని ధిక్కరిస్తూ, విశ్వకర్మచే నిర్మితమైన పుష్పకవిమానం వస్తున్నది. పూర్వం బ్రహ్మ కుబేరునికివ్వగా, విభీషణుడు యుద్ధానంతరం మన స్వామికి ఇచ్చాడు.

ఆ విమానంలో విభీషణ, సుగ్రీవాదులతో, సీతాలక్ష్మణ సమేతుడై నన్నేలగా, నిన్నేలగా శ్రీరామ చంద్రుడు వస్తున్నాడు” అన్నాడు హనుమ ఉద్వేగంతో.

హనుమ సాధు వచనములకు ఉప్పొంగిన భరతుడు “తమ్ముడా! శత్రుఘ్నా! ఉత్సవ సమయం ఆసన్నమైనది. నేను చెప్పినట్లు చేయుము. రాముని రాకను నగరానికి తెలియజేయుము. రేపు సూర్యోదయంలోపు, సదాచార సంపన్నులైన వారు అయోధ్యలో గల కులదేవతలను, దైవమందిరాలను, మండపాలను పూలమాలలతో అలంకరించవలెనని తెలుపుము. మంగళవాయిద్యాలు మ్రోగుతుండగా, సద్బ్రాహ్మణులు సుస్వర మంత్రోచ్చారణలతో పూజలు చేయునట్లుగా చూడుము. అదేవిధంగా మంగళ తూర్యారవాలతో, బంగారు కలశాలలో పవిత్ర జలాలతో భూసురులు, కులగురువులు, పురాణ విద్వాంసులు, వంధిమాగదులు, దేవదాసీలు, కవిగాయకులు, పురప్రముఖులు, చంద్రవదనుడైన శ్రీరామచంద్రుని ఎదుర్కోలు పలికేందుకు బయలు దేరవలెను” అని ఆజ్ఞను ఇచ్చాడు.

అన్న చెప్పిన మాట ప్రకారం శత్రుఘ్నుడు, మంత్రులను, అధికారులను, పౌరులను, స్వచ్ఛంద సేవకులను పిలిపించి, “రాముడు వచ్చే వేళయినది. నందిగ్రామం నుండి అయోధ్య వరకు గల మార్గములందు మిట్టపల్లములను సరిచేయండి. నేలను మంచు వంటి జలములతో చల్లబరుచండి. వీధులలో సుగంధ పుష్పములను చల్లండి. ఈ రంగవల్లికలను దిద్దించండి. వాటి పైన విడి పూలను పెట్టించండి. వీధులను ధ్వజ పతాకములతో, పూలమాలలతో అలంకరించండి” అని ఆజ్ఞాపించాడు.

పౌరులు, అధికారులు సేవాతత్పరులై ఉండగా, భరతుడు పంపిన శీఘ్ర వార్తాహరుల వల్ల తెలిపిన సమాచారం వలన గుర్రపు గిట్టల చప్పుళ్లతో, రథ చక్రపు సవ్వడులతో, శంఖదుందుభి నాదాలతో, భూసురుల మంత్రోచ్చరణలతో నేల మారు మ్రోగుతుండగా, గాయకుల గంధర్వగానాలు, నృత్యాంగనల కమనీయ నృత్యాలు, వంధిమాగదుల స్తోత్రాలు, జానపదుల పల్లెపాటలు వీధులలో నడిచే వారిని అలరిస్తుండగా, రాజమాతలు, బ్రాహ్మణులు, అమాత్యులు, రాకుమారులు, అంతఃపురస్త్రీలు, అధికారులు, పురప్రముఖులు వివిధ రకాల రథాలలో, పల్లకీలు, మేనాలలో అక్కడికి వచ్చారు.

దృష్టి, జయంతుడు, విజయుడు, సిద్ధార్థుడు, అర్థసాధకుడు, అశోకుడు, మంత్రపాలుడు, సుమంత్రుడు మొదలగు మంత్రులు చిత్ర విచిత్ర అలంకారాలతో, రత్నాలంకార భూషణాలతో రథాలు, గుర్రాలు, ఏనుగులపైన వచ్చారు.

అసంఖ్యాక పదాతిదళాలు, కత్తులు, ఈటెలు



ధరించి కవాతు చేస్తూ వచ్చారు.

సామాన్య పౌరులు పిల్లాజెల్లాతో వీలైన వాహనాలలో వచ్చారు. దానితో నందీగ్రామం నేల ఈనినట్లయినది.

*  *  *

కులగురువు వశిష్ఠుల వారు చేతిలో పూలమాలలతో, మధురమైన పదార్థాలతో ముందుకు దారితీశారు. మంత్రులు, వణిక్ప్రముఖులు, అధికారులు ముందుకు కదిలారు. శత్రుఘ్నుడు ఛత్రచామరములతో ఉండగా, నార చీరలు ధరించి ఉపవాసాలచే కృశించిన భరతుడు దప్పిగొన్న ఏనుగు నీటికై పరుగులు తీసినట్లు శ్రీరామచంద్రుని పాదుకలు శిరస్సున దాల్చి రామునికి ఎదుర్కోలు పలికేందుకు బయలుదేరాడు.

''అదిగో రామయ్య తండ్రి, సీతమ్మతల్లి వస్తున్నారు" అన్న ఆబాలగోపాల శబ్దాలు ఆకాశాన్ని అంటాయి.

పండ్లతో, పూలతో నిండిన కొండ నేలకు దిగినట్లుగా పుష్పక విమానం నేలను తాకింది.

రాముడిని ఆహ్వానించటానికి వచ్చిన వారు రామదర్శన కుతూహలముతో తమ తమ వాహనాలు విడిచి నేలపైన నడవసాగారు.


భరతుడు వజ్రాయుధం ధరించిన దేవేంద్రుని వలె ప్రకాశిస్తూ, మేరు పర్వత శిఖరంపై ఉదయిస్తున్న సూర్యుని వలె ఉన్న శ్రీరామచంద్రుని వద్దకు చేరాడు. అర్ఘ్యపాద్యాలు సమర్పించాడు. సాష్టాంగం సమర్పించాడు.

శ్రీరాముడు భరతుని లేవదీసి అక్కున చేర్చు కున్నాడు. భరతుడు ఆనందబాష్పాలు రాలుస్తూ, సీతమ్మకు ప్రవరనామాలు చెప్పి భక్తితో నమస్కరించాడు లక్ష్మణుని ఆలింగనం చేసుకున్నాడు. అటు పైన భరత శత్రుఘ్నులు మనుష్య రూపంలో ఉన్న జాంబవంతుని, అంగదుని, మైందుని, నలుని, నీలుని, ద్వివిదుని, గంధమాదనుని కౌగిలించుకొని కుశలప్రశ్నలు వేశారు.

భరతుడు సుగ్రీవునితో, "సుగ్రీవా! ఆత్మీయతతో ఆదుకోవటం మిత్రుని లక్షణం. అపకారం చేయుట శత్రు స్వభావం. నీమంచి మనసుతో మాకు సోదరుడవైనావు. నేటి నుండి మనం ఐదుగురం" అని సాదరంగా పలికాడు

శత్రఘ్నుడు విభీషణునితో, "అన్నా! నీ సాయం వల్ల మా అన్నగారు దుష్కర కార్యం సాధించారు" అని ప్రియోక్తులు పలికాడు.

శ్రీరామచంద్రుడు, సీతా, లక్ష్మణులు అక్కడ ఉన్న రాజమాతల, కులగురువుల, భూసురుల ఆశీర్వాదాలు పొందారు. మర్యాద పురుషోత్తముడైన శ్రీరాముడు మంత్రులను, పుర ప్రముఖులను పేరు పేరున పలకరించాడు.



ఆ తరువాత "మహాబాహూ! కౌసల్యావర్ధనా! స్వాగతం !" అన్న ప్రజల వాత్సల్య సాగర వాగ్ఘోష ఆకాశానికి అంటుతుండగా, పుష్పకం భరతాదులతో ఆశ్రమానికి చేరుకున్నది.

శ్రీరాముని ఆజ్ఞమేరకు పుష్పకవిమానం కుబేరుని సీమకై ఉత్తరం వైపునకు వెళ్లిపోయినది.

* * *

భరతుని ఆశ్రమంలో ఆసనాలపైన, ఆస్తరణాలపైన అందరూ సుఖాసీను లయ్యారు.

దేవేంద్రునికి బృహస్పతి వలె శ్రీరామునికి గురువైన వసిష్ఠునికి భరతుడు ప్రణామాలు అర్పించాడు. శ్రీరాముని వైపు తిరిగి, "ఓ రామా! మా తల్లి తృప్తికై నీవు వనవాసం స్వీకరించావు. ఈ రాజ్యపాలనం నాకు న్యాసంగా అప్పగించావు" అంటూ ప్రాంజలియై పలికాడు.

భరతుని పలుకులను శ్రీరాముడు వాత్సల్యంతో, రాజమాతలు ఆసక్తితో, సుగ్రీవ విభీషణాదులు గౌరవాదరాలతో వినసాగారు. హనుమ ఆనందంతో శ్రీరామచంద్రుని పాద పంకజాలపైన చూపులు నిలిపి భక్తి పారవశ్యంలో ఉన్నాడు.

వసిష్ఠుడు భరతునితో, "భరతా! రామధ్యాన తపోవ్రతా! రాముడు దుర్జనాటవిలో, నీవు జనాటవిలో ఇంతకాలం హింసలు అనుభవించారు. మనసులో ఉన్న మాటలు చెప్పుకొని ఊరడిల్లండి" అన్నాడు.

"అన్నా! కోసలేంద్రా! బలీయమైన వృషభం ఒంటరిగా భారం మోయగలదు. కానీ దూడ ఆ భారం మోయలేదు. అంతటి మహారాజ్య పాలనకు నేను అశక్తుడను" అంటూ కాసేపు ఆగాడు. శ్రీరాముడు భరతునివైపు ప్రసన్నంగా చూస్తున్నాడు.

నిండారిన సోదర ప్రేమతో బరువెక్కిన ఆ అశ్రమ వాతావరణాన్ని చూసి సుగ్రీవుడు ఆనందబాష్పాలు ఒలుకించాడు. "భరతా! నేటి ఈ న్యాస ఘట్టం భరతఖండ చరిత్రలో సువర్ణాధ్యాయమై నిలుస్తుంది. మీ సోదరుల జీవితాలు, భ్రాతృ వాత్సల్యానికి, విశ్వాస పాత్రతకు ఉదాహరణగా, జాతికి మార్గదర్శకంగా నిలుస్తాయి" అని పలికాడు.



ఎడారి లాంటి తమ జీవితంలోకి వసంతంలా నడచి వచ్చిన రాముడిని రాజమాతలు కన్నార్పకుండా చూస్తున్నారు. భరతుడు, "అన్నా! గుర్రం వేగాన్ని గాడిద, హంస గమనాన్ని కాకి అందుకోలేదు. అలాగే రాజ్య రక్షణలో నీ సామర్థ్యాన్ని నేను అందుకోలేను" అంటూ లక్ష్మణ శత్రుఘ్నులవైపు చూశాడు. వారు అతడిని చూపులతో అభినందిస్తున్నారు.

భరతుడు, ''ఇక్ష్వాకుల తిలకా! జానకీ ప్రాణనాయకా! ఒక మహానుభావుడు ఒక మొక్కను తన ఇంటిలో నాటాడు. అది శాఖోపశాఖలుగా పెరిగి, పూలతో విరాజిల్లుతూ మహావృక్షమైనది. కానీ ఆ వృక్షం పండ్లనీయకుండా శిథిలమైతే ఆ సజ్జనుని లక్ష్యం నెరవేరదు కదా? అన్నా! నా ఆంతర్యం నీకు తెలుసు. ఆ మహానుభావుడు మన తండ్రిగారు. ఆ వృక్షం మీరు. మీరు రాజ్యాధికారం స్వీకరించి, ప్రజలకు సుఖ సంతోషాలను ఈయనిచో ఆయన కలలు కల్లలు అవుతాయి.

పురుషోత్తమా! పూజ్యులైన మీరు అప్పగించిన రాజ్యాన్ని పాలిస్తూ, కోశాగారాన్ని ధాన్యాగారాన్ని, సైన్యాన్ని పదింతలు చేశాను. ప్రజలు సుఖసంతోషాలతో విలసిల్లుతున్నారు. నీ పాదుకలనే నిర్ణయ వేదికలుగా చేసుకొని, ఇంతకాలం ఈ బరువు మోశాను. ఇంక ఈ అల్పుణ్ణి రాజ్యభార విముక్తుణ్ణి చేసి, నీ నిజ పాదారవింద సేవను అనుగ్రహించాలి.

నీవు పట్టాభిషిక్తుడవై నీ భక్తులం, భృత్యులమైన మమ్ము పాలింపుము" అంటూ గద్గదుడై మరొక్కసారి రామ పాదాలను తాకాడు.

రాముడు భరతుడిని ఒడిలోకి తీసుకున్నాడు. కన్నీరు తుడిచాడు.

వసిష్ఠుడు ''రామా! నీవు పట్టాభిషిక్తుడవై సకల రాజ్యభోగాలు అనుభవించు. అనుదినం వందిమాగధుల స్తోత్రపాఠాలతో భూసురుల మంత్రోచ్చరణలతో, యువతుల కటి భూషణముల సవ్వడులతో, కాలి అందెల రవళులతో మేలుకో. జ్యోతిశ్చక్రం తిరుగుతున్నంతవరకు, నాలుగు దిక్కులా సాగరంను కలిగిన నేలను జనరంజకంగా పాలించుము. రాజ్యమన్న రామునిది, పరిపాలన అన్న రామునిది అన్న కీర్తిని పొందుము" అని పలికాడు.

నిండారిన సోదర ప్రేమతో బరువెక్కిన ఆ అశ్రమ వాతావరణాన్ని చూసి సుగ్రీవుడు ఆనందబాష్పాలు ఒలుకించాడు. "భరతా! నేటి ఈ న్యాస ఘట్టం భరతఖండ చరిత్రలో సువర్ణాధ్యాయమై నిలుస్తుంది. మీ సోదరుల జీవితాలు, భ్రాతృ వాత్సల్యానికి, విశ్వాస పాత్రతకు ఉదాహరణగా, జాతికి మార్గదర్శకంగా నిలుస్తాయి" అని పలికాడు.


విభీషణుడు ఆనందబాష్పాలతో "మీ సోదరుల అవ్యాజానురాగం, వాత్సల్యాలను ఆదర్శంగా తీసుకున్న కుటుంబాలలో రాజ్యకాంక్ష, అహంకార ధోరణి, వ్యర్థ కలహాలు ఉండవు. ఈ ఘటన నాకూ, సుగ్రీవునికే కాక దుస్తర పరిస్థితులలో విడిపోయే అన్నదమ్ములకు దారి దీపం అవుతుంది. మీ సోదరుల జీవితాలు రాబోయే యుగాలకు దిక్సూచులు అవుతాయి.

ఈ న్యాస ఘట్టం మహాభారతీయ చరిత్రలో మహోపన్యాసమై నిలిచిపోతుంది" అని పలికాడు ఉద్విగ్నంగా. సుహృద్భావ వాతావరణంలో జరుగుతున్న ఆ సంభాషణలను అందరూ ఆసక్తి, ఉత్సాహాలతో ఆలకిస్తున్నారు.

శ్రీరామ రాజ్యానికై ఎదురుచూస్తున్న సోదరులు, మంత్రులు, ప్రజానీకం ముకుళిత హస్తాలతో శ్రీరామునివైపు చూస్తున్నారు. కరుణాజలధి దాశరథి రాజమాతలకు, గురువులకు నమస్కరిస్తూ, సోదరులవైపు, మంత్రులవైపు, ప్రజానీకం వైపు చూస్తూ, చిరునవ్వుతో, "తథాస్తు" అని పలికాడు.

ఆశ్రమంలో పుష్పవర్షం కురిసింది. దేవ దుందుభులు మ్రోగాయి.

శ్రీరామరాజ్యం ప్రారంభమైనది. ★





International day of yoga
21st June
Yoga for Harmony & Peace
ఉత్తర్ ప్రదేశ్ నుండి రాజ్యసభ సభ్యునిగా ఎన్నికైన
డా॥ కె. లక్ష్మణ్ గారికి
హృదయపూర్వక అభినందనలు
అంతర్జాతీయ
యోగా దినోత్సవ
శుభాకాంక్షలు
జూన్ 21
పూస రాజు
ముషిరాబాద్ నియోజకవర్గం
జాతీయ ఓబిసి మోర్చ కార్యవర్గ సభ్యులు,
అండమాన్ నికోబార్ సహ ప్రభారి

అరుణ

హీరో నానికి గత కొన్నేళ్లుగా సరైన సక్సెస్ లేదు. కరోనా కారణంగా అతని రెండు సినిమాలు ఓటీటీలో స్ట్రీమింగ్ అయితే, దాని తర్వాత వచ్చిన 'శ్యామ్ సింగరాయ్' థియేటర్లలో రిలీజైంది. మేకింగ్ పరంగా మూవీకి పేరొచ్చినా, ధర్మ వ్యతిరేకమైన సన్నివేశాలు ఉండటంతో సామాన్య ప్రేక్షకులు దాన్ని తిరస్కరించారు. తాజాగా వచ్చిన నాని చిత్రం 'అంటే సుందరానికీ...' కూడా హిందువుల మనోభావాలను దెబ్బతీసేలానే ఉంది. దీనిని బట్టి నాని కథల ఎంపికలో లోతుగా ఆలోచించడం లేదేమో అనిపిస్తుంది. చక్కని గుర్తింపు ఉన్న హీరో నాని దర్శక నిర్మాతలకు తనవంతు సలహాలను ఇవ్వడం లేదేమోననే సందేహం కలుగుతోంది. ఇదే బాటలో నాని నడిస్తే మాత్రం అతని కెరీర్‌కు ఇబ్బందే!






# అబద్ధాలెక్కువ!

ఇది బ్రాహ్మణ యువకుడు సుందరం (నాని), క్రైస్తవ అమ్మాయి లీలా థామస్ (నజ్రియా)కి మధ్య సాగే ప్రేమకథ. ఇటు బ్రాహ్మణ కుటుంబంలోని వారు సంప్రదాయాలకు ఎంత ప్రాధాన్యం ఇస్తారో, అటు క్రైస్తవ కుటుంబంలోని వారు ఆచార వ్యవహారాల్లో అంతే పట్టుదలగా ఉంటారు. చివరకు హిందువులు ఇచ్చే ప్రసాదాన్ని కూడా హీరోయిన్ తండ్రి స్వీకరించడు. స్కూల్ డేస్ నుండే లీల అంటే ఓ ప్రత్యేక అభిమానం ఉన్న సుందరం యుక్తవయసు రాగానే ఆమెతో ప్రేమలో పడతాడు. అయితే లీలకు అలాంటి ఆలోచన ఏదీ ఉండదు. కానీ తాను ప్రేమించిన యువకుడు మోసం చేస్తున్నాడని తెలిశాక, సుందరానికి తన మనసులో చోటు ఇస్తుంది. ఇద్దరూ కలిసి ఇంట్లో అబద్ధం చెప్పేసి అమెరికా వెళ్తారు. అయితే వారు తమ డెస్టినేషన్ ఐలాండ్‌కు చేరుకోలేకపోతారు. దాంతో నిరాశతో ఇండియా తిరిగి వస్తుంటే వాళ్లకో ఆలోచన వస్తుంది. అప్పటికే ఇంట్లో చాలా అబద్ధాలు ఆడిన వాళ్లిద్దరూ మరో రెండు అబద్ధాలు ఆడేసి, తమ ప్రేమను పెళ్లిపీటలపైకి తీసుకెళ్లిపోవచ్చునని కలలు కంటారు. అయితే వీరు ఆడే ఆ దారుణమైన అబద్ధాలు వారి కుటుంబాలను కలవరానికి గురిచేస్తాయి. ఈ అబద్ధాల పర్యవసానం ఏమిటనేదే ఈ సినిమా!

కుటుంబం పట్ల, కుటుంబంలోని పెద్దల పట్ల ప్రేమ ఉన్న వారు ఎవరూ చెప్పని అబద్ధాన్ని ఇటు హీరో, అటు హీరోయిన్ చెప్పడమే ఈ సినిమాకు సంబంధించిన పెద్ద మైనస్ పాయింట్. దానిని క్యాజువల్‌గా చెప్పేసి, ఆ తర్వాత తప్పు ఒప్పుకుంటే బాగానే ఉండేది. దర్శకుడు వివేక్ ఆత్రేయ ఈ సినిమా ద్వితీయార్థం మొత్తాన్ని అదే పాయింట్ మీద నడిపాడు. దాంతో ప్రేక్షకులు ఏ మాత్రం అంగీకారయోగ్యం కాని ఆ అబద్ధాన్ని, దాని తదనంతర పరిణామాలను ఎంజాయ్ చేయలేని పరిస్థితి నెలకొంది. ప్రథమార్థంలో స్కూల్ ఎపిసోడ్, హీరోయిన్ అక్కకు సంబంధించిన సన్నివేశం, హీరోయిన్ మొదటి ప్రేమకథ... నిజానికి మెయిన్ స్టోరీని పెద్దంతగా సపోర్ట్ చేసేవి కాదు. కానీ వాటికి దర్శకుడు ఇవ్వాల్సిన దాని కంటే ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వడంతో సినిమా నిడివి పెరిగిపోయింది. ఇక కామెడీ కోసం కొన్ని అసమంజసమైన సన్నివేశాలను రాసుకోవడంతో బలవంతంగా వాటిని ప్రేక్షకుల మీద రుద్దినట్టు అయ్యింది. ఈ కాలంలో కూడా బ్రాహ్మణుల కుటుంబంలోని పెద్దలు పిల్లలను సముద్రాలు దాటకూడదని చెబుతున్నట్టు చూపడం హాస్యాస్పదంగా ఉంది. ఇవాళ ఆ సామాజిక వర్గంలోనూ అభ్యుదయ భావాలు మనకు కనిపిస్తాయి. అలానే కొందరు తమకు వచ్చిన కష్టం నుండి బయట పడటానికి కొన్ని నివారణ మార్గాలను ఎంచుకుంటారు. జ్యోతిష్యం, హోమం, గ్రహశాంతి... ఇలాంటివి వారి వారి నమ్మకాలకు సంబంధించినవి. ఈ మధ్య మన సినిమాల్లో ఇదంతా మూర్ఖుల వ్యవహారంగా చూపించే ప్రయత్నం జరుగుతోంది. ఈ సినిమాలోనూ జ్యోతిష్యం చెప్పే వ్యక్తిని స్వార్థపరుడిలా, సమయానుకూలంగా మారిపోయే వ్యక్తిగానూ చూపించారు. నిజానికి ఈ కథకు అలా చూపాల్సిన అవసరమే లేదు. ఇక హీరోయిన్ చుట్టూ అల్లిన కథ కూడా చాలా పేలవంగా ఉంది. ఆమె గర్భవతి అని తెలిసి కూడా పెళ్లి చేసుకోవడానికి తాను సిద్ధమంటూ ఓ యువకుడు చెప్పడానికి ఎలాంటి లాజిక్ కనిపించదు. అలాంటి సన్నివేశాలు ఇందులో ఎన్నో ఉన్నాయి.

నటీనటుల విషయానికి వస్తే నాని సుందరం పాత్రలో బాగానే ఒదిగిపోయాడు. మలయాళీ భామ నజ్రియా టాలీవుడ్ ఎంట్రీ గురించి దర్శక నిర్మాతలు విపరీతమైన ప్రచారం చేశారు. కానీ ఆ స్థాయిలో ఆమె నటన లేదు. జస్ట్ ఓకే! నరేశ్ చాలా సన్నివేశాలలో నానితో పోటీ పడి కామెడీ పండించాడు. హర్షవర్ధన్ తనదైన టైమింగ్‌తో అదరగొట్టాడు. ఇక ప్రధాన పాత్రలను రోహిణి, నదియా, అళగమ్ పెరుమాళ్, అరుణ బిక్షు, పృథ్వీరాజ్, రాహుల్ రామకృష్ణ, తన్వీరామ్, అలీ, సాయిరోనక్, శ్రీకాంత్ అయ్యంగార్ తదితరులు పోషించారు. చిత్రం ఏమంటే ఈ సినిమాలో మరో కీలక పాత్రను అనుపమా పరమేశ్వరన్ చేసింది. అయితే ఆమె ఈ చిత్రంలో ఉన్నట్టు ఎక్కడా ఎలాంటి ప్రచారం చేయలేదు. ఈ సినిమాకు మరో బలహీనత వివేక్ సాగర్ సమకూర్చిన బాణీలు. ఏ ఒక్క పాట కూడా ఆకట్టుకునేలా లేదు. నేపథ్య సంగీతం ఫర్వాలేదు. నికేత్ బొమ్మిరెడ్డి సినిమాటోగ్రఫీ బాగుంది. ఎడిటర్ రవితేజ గిరిజాల కాస్తంత పట్టుపట్టి కనీసం 30 నిమిషాల నిడివి తగ్గించి ఉంటే.. మూవీ ఫలితం మరోలా ఉండేది. ఏదేమైనా... జరగాల్సిన డ్యామేజ్ జరిగిపోయింది. మైత్రీమూవీ మేకర్స్ అధినేతలు ఎర్నేని నవీన్, రవిశంకర్ యలమంచిలి కేవలం పాయింట్ విని ఊరుకోకుండా బౌండ్ స్క్రిప్ట్‌ను చదివి, ఎవరి మనోభావాలూ దెబ్బతినకుండా ఉండేలా జాగ్రత్త తీసుకుంటే మంచిది. ఈ మధ్య కాలంలో ఈ సంస్థ నుండి వస్తున్న చిత్రాలు విమర్శలకు గురి అవుతున్నాయి. కేవలం డబ్బులు పెట్టిన నిర్మాతలుగానే వీరు మిగిలిపోకుండా, గుడ్ ఫిలిమ్ మేకర్స్‌గా గుర్తింపు తెచ్చుకుంటే బాగుంటుంది.

**వ్యాసకర్త : సీనియర్ జర్నలిస్ట్**




# ఖేలో ఇండియాలో తెలుగు వెలుగులు!

దేశవ్యాప్తంగా గ్రామీణ యువ క్రీడాకారుల ప్రతిభను వెలుగులోకి తీసుకురావడమే లక్ష్యంగా భారత ప్రభుత్వం నిర్వహిస్తున్న 'ఖేలో ఇండియా యువజన క్రీడలు' ఆశించిన ఫలితాలను ఇస్తున్నాయి. హర్యానాలోని పంచకుల వేదికగా ముగిసిన 4వ యువజన క్రీడా సంరంభంలో తెలుగు రాష్ట్రాల క్రీడాకారులు సత్తా చాటారు.

మారుమూల ప్రాంతాల్లోని నిరుపేద, రైతు కుటుంబాలకు చెందిన యువజన క్రీడాకారులలోని ప్రతిభాపాటవాలను వెలికితీయడమే లక్ష్యంగా నరేంద్ర మోదీ ప్రభుత్వం గత కొన్ని సంవత్సరాలుగా ఖేలో ఇండియా యువజన క్రీడలను నిర్వహిస్తూ వస్తోంది. పాఠశాల స్థాయిలో 17 సంవత్సరాల లోపు, విశ్వవిద్యాలయ స్థాయిలో 21 సంవత్సరాలలోపు యువత కోసం కోట్లాది రూపాయలు వ్యయం చేస్తోంది. ఈ పరంపరలో భాగంగా హర్యానాలోని పంచకుల వేదికగా నిర్వహించిన 2021 ఖేలో ఇండియా క్రీడల కోసం కేంద్ర క్రీడలు, యువజన వ్యవహారాల శాఖ 20 కోట్ల రూపాయలు కేటాయించింది.

ఈ క్రీడల్లో 29 రాష్ట్రాలు, పలు కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన మొత్తం 9 వేలమంది క్రీడాకారులు వివిధ అంశాలలో పాల్గొని సత్తా చాటారు. ఆయా ప్రాంతాలలో సంప్రదాయ క్రీడలుగా పేరుపొందిన ఘటక్, థాంగ్-టా, యోగాసన, కలారిపట్టు, మల్కాంబ్ క్రీడలను తొలిసారిగా పతకం అంశాలుగా నిర్వహించారు. 107 పతకాలతో మహారాష్ట్ర ఓవరాల్ విజేతగా నిలిచింది. 41 బంగారు, 36 రజత, 30 కాంస్యాలు సహా ఆ రాష్ట్ర క్రీడాకారులు పలు రికార్డులు నమోదు చేశారు. జిమ్నాస్టిక్స్ బాలికల విభాగంలో మహారాష్ట్రకు చెందిన సంయుక్త కాలె ఐదు స్వర్ణపతకాలతో అత్యుత్తమ క్రీడాకారిణిగా నిలిచింది. రిథమిక్ జిమ్నాస్టిక్స్ విభాగంలో 16 ఏళ్ల సంయుక్త.. హూప్, బాల్, క్లబ్స్, రిబ్బన్ రిథమిక్ ఈవెంట్లలో బంగారు పతకాల మోత మోగించింది.

**తెలంగాణ స్విమ్మర్‌కు జంట స్వర్ణాలు**

బాలికల అండర్-18 విభాగం 800 మీటర్ల ఫ్రీస్టయిల్ ఈతలో తెలంగాణ స్విమ్మర్ వ్రితీ అగర్వాల్ పసిడి పతకంతో మెరిసింది. ఆది నుంచే తనదైన జోరు కనబరిచిన వ్రితీ 9:24:32 టైమింగ్‌తో అగ్రస్థానంలో నిలిచింది. ఈ క్రమంలో ఖుషి దినేశ్ (కర్ణాటక) పేరిట ఉన్న గతరికార్డు (9:26:19)ను అధిగమించింది. 1500 మీటర్ల ఫ్రీస్టయిల్‌లో ఈతలో సైతం వ్రితీ బంగారు మోత మోగించింది. 18:01:45 సెకన్లలో లక్ష్యాన్ని చేరింది. ఈ క్రమంలో ఖేలో ఇండియా యూత్ గేమ్స్ రికార్డు (18 నిమిషాల 31 సెకన్లు)ను బద్దలు కొట్టింది. రికార్డు సమయంలో గమ్యాన్ని చేరి రెండో స్వర్ణం సాధించింది.

**విలువిద్యలో ఏపీ ఆర్చర్‌కు పసిడి**

ఆర్చరీలో అండర్-18 పురుషుల కాంపౌండ్ వ్యక్తిగత విభాగంలో ఆంధ్రప్రదేశ్ విలుకాడు కుందేరు వెంకటాద్రి బంగారు పతకం సొంతం చేసుకున్నాడు. ఫైనల్లో వెంకటాద్రి 144-141తో కోర్డె పార్థ్ సునీల్ (మహారాష్ట్ర)పై విజయం సాధించాడు.

**కుంజా రజితకు స్వర్ణం**

బాలికల అండర్-20 విభాగం 400 మీటర్ల పరుగులో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన గిరిజన బిడ్డ రజిత 56.07 సెకన్లలో గమ్యాన్ని చేరి బంగారు పతకం సొంతం చేసుకొంది. మన్యంలో కట్టెలు అమ్ముకొని జీవించే ఓ కుటుంబం నుంచి వచ్చిన రజిత అసాధారణ ప్రతిభ కనబరచింది.

**బాలికల కబడ్డీలో రైతుబిడ్డలు**

అండర్-18 మహిళల కబడ్డీ పోటీల్లో ఆంధ్రప్రదేశ్ కాంస్య పతకంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. ఫైనల్లో చోటు కోసం ఆతిథ్య హర్యానాతో జరిగిన పోరులో ఆంధ్రప్రదేశ్ జట్టు 15-50 పాయింట్ల తేడాతో ఓటమి చవిచూసింది. ఆంధ్రప్రదేశ్ జట్టులో ఆడుతున్న 12 మందిలో పది మంది రైతు కూలీ బిడ్డలే కావటం విశేషం. వీరంతా విజయనగరం జిల్లాలోని కాపుసంభం గ్రామం నుంచి వచ్చినవారే. ఇదే జిల్లాకు చెందిన వందన సూర్యకళ అసాధారణ ఆల్ రౌండ్ ప్రతిభతో అందరి దృష్టి ఆకట్టుకొంది. 'బి' గ్రూప్ చివరి లీగ్ మ్యాచ్‌లో ఆంధ్రప్రదేశ్ 40-28తో చత్తీస్‌గఢ్‌ను ఓడించింది. ఇందులో రైడర్‌గా సూర్యకళ 14 పాయింట్లు సాధించింది. తన తల్లిదండ్రులు వ్యవసాయ కూలీలుగా పనిచేస్తూ తనను క్రీడల్లో ప్రోత్సహిస్తున్నారంటూ సంతృప్తి వ్యక్తంచేసిందామె.



క్రీడా కృష్ణ, 84668 64969

వ్యక్తిగత విభాగాలలో తెలుగు రాష్ట్రాల క్రీడాకారులు అంచనాలకు మించి రాణించినా పతకాల పట్టికలో 14వ స్థానంలో ఆంధ్రప్రదేశ్, 20వ స్థానంలో తెలంగాణ నిలిచాయి. ఆంధ్రప్రదేశ్ క్రీడాకారులు 4 స్వర్ణ, 3 రజత, 5 కాంస్యాలు సహా మొత్తం 12 పతకాలు సాధించారు. తెలంగాణ అథ్లెట్లు 2 స్వర్ణ, 3 రజత, 7 కాంస్యాలతో 12 పతకాలు సాధించి 20వ స్థానంలో నిలిచారు. మహారాష్ట్ర, హర్యానా, కర్ణాటక, కేరళ, మణిపూర్ రాష్ట్రాల జట్లు మొదటి ఐదుస్థానాలలో నిలిచాయి. ఖేలో ఇండియా యువజన క్రీడల్లో అత్యుత్తమంగా రాణించిన క్రీడాకారులకు కేంద్రం అత్యాధునిక శిక్షణతో పాటు నెలనెలా ఉపకారవేతనాలు అందచేయనుంది.

వ్యాసకర్త : సీనియర్ జర్నలిస్ట్



తనువు, మనస్సు, ఆత్మను ఏకం చేసే ఒక సాధనమే యోగా....
అంతర్జాతీయ
యోగా దినోత్సవ
(జూన్ 21)
శుభాకాంక్షలు...
రాజ్య సభ సభ్యుడిగా (ఉత్తరప్రదేశ్ నుంచి) ఎన్నికైన డా॥ కె.లక్ష్మణ్ గారికి అభినందనలు...
కార్పొరేటర్, బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్, రాష్ట్ర ఉపాధ్యక్షులు బిజెవైఎం, మేడ్చల్-మల్కాజిగిరి, తెలంగాణ.
సామల పవన్ రెడ్డి




అంతర్జాతీయ
యోగా దినోత్సవ
(జూన్ 21)
శుభాకాంక్షలు...
రాజ్య సభ సభ్యుడిగా (ఉత్తరప్రదేశ్ నుంచి) ఎన్నికైన డా॥ కె.లక్ష్మణ్ గారికి అభినందనలు...
మాధవరం కాంతారావు
కూకట్‌పల్లి నియోజకవర్గం ఇన్‌చార్జ్, నారాయణపేట జిల్లా ఇన్‌చార్జ్




రాజ్య సభ సభ్యుడిగా (ఉత్తరప్రదేశ్ నుంచి) ఎన్నికైన డా॥ కె.లక్ష్మణ్ గారికి అభినందనలు...
అంతర్జాతీయ
యోగా దినోత్సవ
(జూన్ 21)
శుభాకాంక్షలు...
కొలను శంకర్‌రెడ్డి రాష్ట్ర బిజెపి నాయకులు, సింగిల్ విండో మాజీ చైర్మన్

**Admissions open**
**Nursery to 8th Grade**

**Education Inspired by Nature.**
**Powered by Technology &**
**Global Expertise.**

SRI VIDYA VIHAR SCHOOL

http://www.srividyaviharschool.com

# HEALTHY ENVIRONMENT
# HAPPY SCHOOLING

## Facilities

- Spacious concept based smart class rooms
- Computer lab, library and academic laboratories
- Play areas and activity center
- Outdoor sports facility
- Safe and secure transport
- Surveillance and security systems
- Hygienic boarding facility with food and medical care
- Residential and Semi residential
- Day care facility

Admissions open




**CBSE Affiliated - Affiliation No. 3630349**

# SRI VIDYA VIHAR SCHOOL

**e-mail : srividyavihar.rvk@gmail.com | Contact: 98492 97954, 94928 49223**

**R.V.K, NTPC 'X' Roads, Annojiguda, Ghatkesar Medchal - Malkagiri Dist, TS -500088**

**భారతదేశ ఎల్లలు దాటి విదేశాలలో సంఘం బీజాలు 1947 నాటికే పడినవి. కెన్యా అనే దేశంలో మొట్టమొదటి శాఖ 1947లో ప్రారంభమైంది. కెన్యా తరువాత సంఘం ప్రారంభమైన దేశం మయన్మార్‌గా చెప్పుకునే బర్మా.**




# అ'ద్వితీయ' సంఘ శా

డాక్టర్ మంగల్ సేన్ ద్వారా సంఘం బర్మా దేశానికి పరిచయమైంది. ఆయన నిష్ఠాగరిష్ఠుడైన సంఘ ప్రచారక్, యువకుడు, అత్యంత ఆకర్షణీయ వ్యక్తిత్వం కలవాడు. సాహసి, ధైర్యవంతుడు. 19 సంవత్సరాలకే పంజాబు ప్రావిన్స్‌లో అభోటాబాద్ (నేడు పాకిస్తాన్‌లో ఉంది)కు ప్రచారక్ వెళ్లి దేశ విభజన సమయంలో అత్యంత ధైర్యసాహసాలతో తోటి స్వయంసేవకుల ద్వారా హిందూ సమాజాన్ని రక్షించి సురక్షితంగా భారత్‌కు చేర్చినవాడు. సంఘ మొదటి నిషేధ సమయంలో కారాగార జీవితాన్ని అనుభవించి విడుదలయ్యాక, అప్పటికే ఉపాధి కొరకు బర్మా వచ్చిన తల్లిదండ్రులను కలుసుకునేందుకు అక్కడి చేరుకున్నారు. డాక్టర్ మంగల్ సేన్ తల్లిదండ్రులు ఉన్న మాండలే (తిలక్ జీవితం గడిపిన స్థలం) నగరానికి వెళ్లి చిన్ననాటి మిత్రులతో తన అనుభవాలను పంచుకున్నారు. మాండలే నగరం దగ్గర్లోనే ఉన్న మేమ్యో ప్రస్తుతం (ప్యిన్ ఊc ల్విన్) నగరాలలోని హిందూ యువకులు సంఘం పట్ల ఆకర్షితులయ్యారు. రంగూన్ నగరం దేశ రాజధానితోపాటు హిందూ జనసాంద్రత గల పట్టణం కావడతో అక్కడి నుండి సంఘాన్నే స్థాపించి పటిష్టం చేయాలనుకున్నారు. అప్పటికే భారతదేశం నుండి వివిధ పనులు, వ్యాపారం కొరకు వలస వచ్చిన శిక్షితులైన స్వయంసేవకులు తోడవటంతో ఆయన పని సులువైంది. 1950 జనవరి 14 మకర సంక్రాంతి నాడు భారతీయ స్వయంసేవక్ సంఘ పేరుతో సంఘం ప్రారంభమయ్యింది.


సంఘ కార్యక్రమాలు, కార్యపద్ధతి, ప్రార్థన, గణవేష... అన్నీ భారత్‌లోని రాష్ట్రీయ స్వయంసేవక సంఘ మాదిరిగానే ఉండే విధంగా నిర్ణయమయ్యాయి. అనతికాలంలోనే డా॥ మంగల్ సేన్ కృషితో వివిధ నగరాలకు సంఘ శాఖలు విస్తరించాయి. ఈ విధంగా కెన్యా తరువాత సంఘం ప్రారంభమైన రెండవ దేశంగా బర్మా నిలిచిపోయింది. ఆయన బర్మాలో నివసించింది కొద్ది కాలమే అయినా సంఘానికి పటిష్టమైన పునాది వేయగలిగారు. తన వీసా పొడగింపు లభించక 1957లోనే ఆయన భారత్‌కు తిరిగి రావలసి వచ్చింది. అయినా సంఘ కార్యక్రమాలు యథావిధిగా జరుగుచూనే ఉండేవి.


ధీర్‌జీ రాక నూతన అధ్యాయానికి నాంది 1952లో శ్యామప్రసాద్ ముఖర్జీ తన బర్మా దేశ యాత్రలో సంఘ కార్య విస్తరణ అవకాశాలు, అవసరాన్ని గుర్తించి భారత్ వచ్చాక గురూజీతో చర్చిస్తూ ఒక యువక ప్రచారక్‌ను బర్మా సంఘ కార్యం కొరకు కేటాయిస్తే బాగుంటుందని చెప్పారు. అప్పటి నుండి ప్రయత్నాలు జరిగినా 1956లో రాంప్రకాశ్ ధీర్‌జీను పంపారు. ధీర్‌జీ అక్కడే జన్మించడం, తల్లిదండ్రులు అక్కడే ఉండటంతో పని ఇంకా సులువైంది. అప్పటికే పంజాబ్‌లోని రోహతక్ (ప్రస్తుతం హర్యానా) జిల్లా ప్రచారక్‌గా ఉన్న అనుభవం ఆయనకు తోడైంది.

ప్రచారక్‌గా ధీర్‌జీ రాక స్థానిక కార్యకర్తలకు ఎంతో ఉత్సాహాన్నిచ్చింది. నూతన ప్రదేశాలలోకి సంఘ శాఖలు విస్తరించాయి. హిందువులు ఎక్కువగా ఉండే చౌతగా, జియాహడీ నగరాలలోని గ్రామాలకు కూడా సంఘ శాఖల విస్తరణ ప్రారంభమయ్యింది. 1957వ సంవత్సరంలో మొదటిసారిగా శిక్షావర్గ ప్రారంభమయ్యింది. అదే సంవత్సరంలో శిబిరాలు కూడా ప్రారంభమయ్యాయి. స్థానిక యువకులు తమ జీవితాలను సంఘ కార్యం కొరకు, ధర్మకార్యం కొరకు కేటాయిస్తూ ప్రచారకులుగా రావటం మొదలైంది. అందులో అనిరుధ్ యాదవ్ జీ, భగవాన్ వర్మ, రామేశ్వర్, గంగా ప్రసాద్‌జీ, సుభాష్‌జీ ఆహుజా, గజాధర్ రాయ్‌లు ప్రముఖులు.

భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన కొన్నాళ్లకే బర్మా దేశానికీ స్వాతంత్ర్యం వచ్చింది. బ్రిటీష్ వలస పాలన నుండి 1948 జనవరి 4న బర్మా విముక్తి పొందింది. స్వాతంత్ర్యం పొందిన తొలినాళ్ల నుండే బర్మా వేర్పాటువాదశక్తుల సమస్యలను ఎదుర్కొంటోంది. ఆ దేశంలో ముఖ్యంగా 9 భాషల ప్రజలున్నారు. వారు తమ భాషకు ప్రాధాన్యం ఇవ్వాలని, స్వతంత్రంగా పాలించుకుంటామని పోరాటాలు ప్రారంభించారు. ఆ పరిస్థితులలో దేశాన్ని ఒక్కటిగా నిలుపుతూ, 'భాష ఏదైనా మనమంతా ఒక్కటే' అనే భావాన్ని వారిలో కలిగించాలన్నదే అక్కడి దేశ నాయకులను వేధించిన ప్రశ్న. సరిగ్గా ఆ సమయంలోనే సంఘ కార్యకలాపాలు బర్మాలో వ్రేళ్లూనుకోవడం అక్కడి నాయకత్వాన్ని ఆలోచింపచేసింది. వారు సంఘాన్ని నిశితంగా పరిశీలించటం మొదలుపెట్టారు. అందులో ముఖ్యంగా 'జస్టిన్ ఊ ఛాన్ థూన్' (U chan htun) ఒకరు. 1952లో శ్యామాప్రసాద్ ముఖర్జీ బర్మా పర్యటన నుండి సంఘ కార్యాన్ని నిశితంగా పరిశీలించటం మొదలుపెట్టారు. ధీర్‌జీ బర్మా వచ్చాక ఆయన సంఘానికి ఇంకా సన్నిహితుడైనాడు. గురూజీ 50 సంవత్సరాల జయంతి సందర్భంగా విడుదలైన రెండు పుస్తకాలను చదివి గురూజీ ఆలోచనలు, సంఘ భావాలతో ప్రేరణ పొందారు. 1956వ సంవత్సరములో జరిగిన 6వ ప్రపంచ బౌద్ధ మహాసమ్మేళనంలో సంఘం ద్వారా ప్రదర్శితమైన బుద్ధ ప్రదర్శన ఆయనను ఎంతగానో ప్రభావితం చేసింది. నియమితంగా సంఘ కార్యక్రమంలో పాల్గొంటూ, సంఘ శిక్షావర్గలకు దేశ నాయకులను తీసుకురావటం ప్రారంభించారు. అప్పటికే అనేక అంతర్గత సమస్యలతో సతమతమవుతున్న దేశాన్ని ఒక్క త్రాటిపైకి తీసుకురావడానికి యువత ద్వారా దేశభక్తి నిర్మాణం చేయటమే మార్గం అని తోచింది. రాష్ట్రీయ స్వయంసేవక సంఘ సర్‌సంఘచాలక్ శ్రీ గురూజీతో కలిసి చర్చించడానికి 1959 డిసెంబర్‌లో రాంప్రకాశ్ ధీర్‌జీతో పాటు భారత్ వచ్చారు. గురూజీతో చర్చిస్తూ, సంఘం కేవలం భారతీయతకే

బండి జగన్మోహన్


గురూజీ


శ్యామప్రసాద్ ముఖర్జీ


డా॥ మంగల్ సేన్


ధీర్‌జీ

కాదు, తమకూ అవసరమన్నారు. అయితే సంఘం తన పేరుతోపాటు ప్రార్థనను కూడా మార్చాల్సి ఉంటుంది. కారణం అప్పట్లో సంఘం పేరు 'భారతీయ స్వయంసేవక సంఘ్'. ప్రార్థన కూడా 'నమస్తే సదా వత్సలే మాతృభూమే'తో ప్రారంభమై 'భారత్ మాతాకీ జై' అనే నినాదంతో ముగుస్తుంది.

# ఖ బర్మా

కనుక బర్మా యువతకు ఎలా చేరగలుగుతుందనే అభిప్రాయం వ్యక్తమైంది. గురూజీ సానుకూలంగా స్పందించారు. శ్రీ భాయీ మహావీర్‌ను బర్మా పంపిస్తూ, వారి పర్యటనలో చర్చించి నిర్ణయించ వలసిందిగా సూచించారు.

1961లో జరిగిన భాయి మహావీర్‌జీ పర్యటన బర్మా సంఘ చరిత్రలో ఒక మైలురాయి. సంఘం పేరును 'సనాతన ధర్మ స్వయంసేవక సంఘం'గా నిర్ణయించారు. అప్పటికే గురూజీ ప్రార్థనలోని భావాలు ఏ మాత్రం మార కుండా 'వందామహే సకల మంగళ ధర్మ సూత్రాన్" అని రాయించారు... చేసే ప్రతిజ్ఞ కూడా తదనుగుణంగా మారింది. దాంతో.. ఇపుడు బర్మాలోని స్థానిక బౌద్ధులు కూడా సంఘానికి రావచ్చు. సానుకూల వాతావరణం ఏర్పడుతున్న ఆ సమయంలోనే దేశాన్ని దురదృష్టం వెంటాడింది. చక్కగా సాగుతున్న ప్రభుత్వాన్ని కూలదోసి 1962లో సైన్యం రాజ్యాన్ని హస్తగతం చేసుకుంది. అయినా సంఘం స్థానిక యువతను ఆకర్షిస్తూ 'శ్వేబో' అనే నగరంలో స్థానిక నాగా ప్రజల కోసం అనాథ శరణాలయాన్ని ప్రారంభించింది. ఆ శరణాలయ కేంద్రంగా 'శ్వేబో' నగరంలో స్థానిక యువకులతో నాలుగు శాఖలు కూడా ప్రారంభ మయ్యాయి. ఈ వాతావరణ మంతా కొద్దిరోజులే. 1964లో సైనిక పాలన ద్వారా వస్తువుల జాతీయకరణ జరగడంతో దేశం ఒక్కసారిగా అగాథంలోకి పడిపోయింది. ప్రజల వ్యాపారా లన్నిటిని ప్రభుత్వం హస్తగతం చేసుకుంది. బౌద్ధులను తప్ప అన్యులనందరినీ ప్రభుత్వోద్యోగాల నుంచి తొలగించింది. ప్రైవేటు పాఠశాలలను స్వాధీన పరచుకుంది. రూ.100, రూ.50 నోట్లను రద్దు చేసి వాటి స్థానంలో రూ.90, రూ.45 నోటును ప్రవేశపెట్టింది. సామాజిక వ్యవస్థ ఛిన్నాభిన్నమైంది. వలసలు ప్రారంభమయ్యాయి. హిందువులు పెద్ద సంఖ్యలో భారతదేశానికి వలస వచ్చారు. అలా సముద్ర మార్గం ద్వారా వచ్చినవారి సంఖ్య 4 లక్షలు కాగా, టమ్మూ – మోరే మార్గం ద్వారా నడకపై వచ్చిన వారి సంఖ్య కూడా అంతే ఉంటుంది.

**క్లిష్ట సమయంలో సంఘం విధులు**

కార్యకర్తల కుటుంబాలు అనేకం భారత్‌కు వెళ్లటంతో శాఖలు అన్నీ ఆగిపోయాయి. ప్రచార కులందరూ రంగూన్‌కు చేరుకున్నారు. హిందువు లంతా పలాయనమవడంతో ప్రచారకులు వెళుతున్న ఆ ఒక్క శాఖే నిలిచింది. ఆర్థిక వనరులు లేక ప్రచారకుల భోజనమే కష్టమైన పరిస్థితిలో... ఇబ్బందిగా ఉంటే ప్రచారకులందరు భారత్‌కు వచ్చేయాలని అప్పటి సర్ కార్యవాహ మాధవరావు మూలే ఒక ఉత్తరంలో పేర్కొన్నారు. అటువంటి పరిస్థితులలో అక్కడ మిగిలి ఉన్న హిందువులను సంఘటిత పరుస్తూ అక్కడే ఉండాలనీ నిర్ణయించు కుని పనిని తిరిగి ప్రారంభించారు ధీర్‌జీ. 'గృహ నిర్బంధంలో' ఉన్న జస్టిస్ ఊ ఛాన్ థూన్‌ను ధీర్‌జీ కలిసినపుడు "ఎలాగైనా సంఘాన్ని కాపాడండి. అవసరమైతే కొంతకాలం నిశ్శబ్దంగా ఉన్నా సరే – అదే ఈ దేశంతో పాటు దక్షిణ తూర్పు ఆసియా దేశాలకు ఆశాకిరణం"అని అన్నారు. ఆ మాటల ప్రేరణతో అనేక కష్టాలను ఓరుస్తూ సంఘ ప్రచారకులు తమ పనిని తిరిగి ప్రారంభించారు.

**హిందూ ధర్మరక్షణ సమితి ఏర్పాటు**

విదేశంలో ఉన్న కారణంగా హిందూ బాలబాలిక లకు హైందవ ధర్మం పట్ల, ఆచారాల శాస్త్రీయత గురించి అవగాహన తక్కువగా ఉంటుంది. మయ న్మార్‌లో హిందువులు తమ పండుగలు, పబ్బాలు జరుపుకుంటున్నా వాటిపట్ల సరియైన అవగాహన ఉండేది కాదు. ఈ కారణంగా హిందువు అంటే ఇతర మతాల కన్నా తక్కువ అనే అపోహ బాల బాలికల్లో ఏర్పడుతుండేది. వారిలోని ఆత్మన్యూనతా భావనలు తొలగించి హిందూ ధర్మం పట్ల సరైన అవగాహన కలిగించేందుకు 1971లో హిందూ ధర్మశిక్షా సమితి ఏర్పడింది. ప్రతి సంవత్సరం వేసవి సెలవులలో బాలబాలికలకు ప్రత్యేక తరగతులు నిర్వహించి ధర్మబోధ చేయటం ప్రారంభించింది. నాలుగు స్థాయిలలో పరీక్షలు జరిగేవి. అందుకోసం తగు పాఠ్య పుస్తకాలు శిశు, ఒకటవ భాగం, రెండవ భాగము, ప్రగతి భాగం అనే భాగాలుగా రూపొం దాయి. బర్మా హిందువులలోని వివిధ భాషలను దృష్టిలో పెట్టుకుని హిందీ, తమిళం, తెలుగు, బర్మీస్ భాషలలో బోధన, పరీక్షలు ఉండేవి. చక్కటి అంశాలతో ఉత్తీర్ణులైన బాలబాలికలకు ప్రోత్సాహక బహుమానాలు ఉండేవి.


1971లో రంగూన్‌లో చిన్నగా ప్రారంభమైన హిందూ ధర్మశిక్షణ కేంద్రాలు దేశ వ్యాప్తంగా విస్తరించాయి. ఇప్పటికీ ప్రతి సంవత్సరము 1500–2000 మంది బాలబాలికలు ఈ పరీక్షలలో పాల్గొంటూ ఉంటారు.

1961లో జరిగిన భాయి మహావీర్‌జీ పర్యటన బర్మా సంఘ చరిత్రలో ఒక మైలురాయి. సంఘం పేరును 'సనాతన ధర్మ స్వయంసేవక సంఘం'గా నిర్ణయించారు. అప్పటికే గురూజీ ప్రార్థనలోని భావాలు ఏ మాత్రం మార కుండా 'వందామహే సకల మంగళ ధర్మ సూత్రాన్" అని రాయించారు... చేసే ప్రతిజ్ఞ కూడా తదనుగుణంగా మారింది. దాంతో.. ఇపుడు బర్మాలోని స్థానిక బౌద్ధులు కూడా సంఘానికి రావచ్చు. సానుకూల వాతావరణం ఏర్పడుతున్న ఆ సమయంలోనే దేశాన్ని దురదృష్టం వెంటాడింది.

వ్యాసకర్త : ఆర్ఎస్ఎస్ ప్రచారక్, విశ్వవిభాగ్



యోగా అంటే ఎక్సర్‌సైజ్ కాదు, అది తనువును,
మనస్సును, ఆత్మను ఏకం చేసి మనిషిలో దివ్యత్వాన్ని నింపే ఏకైక సాధనం!!
అంతర్జాతీయ
యోగా దినోత్సవ
(జూన్ 21)
శుభాకాంక్షలు...
ULN MURTHY (Nani), Yoga Diploma
Home Loan Advisor, LICHFL, HDFC, PNBHFL
Office Address : Flat No. 203, R.K. Apartment, (Near) Vasan Eyecare, Dilusukhnagar, Hyd-36.
ulnmurthy1963@gmail.com, Cell : 9247564428 / 9640864428.

International Yoga Day (June 21)
Yoga for Harmony & Peace
TATA AIA LIFE INSURANCE
LIC INSURANCE
LIC
RELIGARE HEALTH INSURANCE
For Your Bright Children Education, Marriage or Your Retirement Fund
Contact : B. JAGADEESH BABU - 9491303385




అంతర్జాతీయ
యోగా దినోత్సవ
(జూన్ 21)
శుభాకాంక్షలు...
రాజ్య సభ సభ్యుడిగా (ఉత్తరప్రదేశ్ నుంచి) ఎన్నికైన డా॥ కె.లక్ష్మణ్ గారికి అభినందనలు...
బొజ్జపల్లి రాజయ్య మాజీ MLA
స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గం
బొజ్జపల్లి సుభాష్ M.A., M.phil
రాష్ట్ర బిజెపి నాయకులు - స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గం




# ఖేలో ఇండియాలో తెలుగు వెలుగులు!

దేశవ్యాప్తంగా గ్రామీణ యువ క్రీడాకారుల ప్రతిభను వెలుగులోకి తీసుకురావడమే లక్ష్యంగా భారత ప్రభుత్వం నిర్వహిస్తున్న 'ఖేలో ఇండియా యువజన క్రీడలు' ఆశించిన ఫలితాలను ఇస్తున్నాయి. హర్యానాలోని పంచకుల వేదికగా ముగిసిన 4వ యువజన క్రీడా సంరంభంలో తెలుగు రాష్ట్రాల క్రీడాకారులు సత్తా చాటారు.

మారుమూల ప్రాంతాల్లోని నిరుపేద, రైతు కుటుంబాలకు చెందిన యువజన క్రీడాకారులలోని ప్రతిభాపాటవాలను వెలికితీయడమే లక్ష్యంగా నరేంద్ర మోదీ ప్రభుత్వం గత కొన్ని సంవత్సరాలుగా ఖేలో ఇండియా యువజన క్రీడలను నిర్వహిస్తూ వస్తోంది. పాఠశాల స్థాయిలో 17 సంవత్సరాల లోపు, విశ్వవిద్యాలయ స్థాయిలో 21 సంవత్సరాలలోపు యువత కోసం కోట్లాది రూపాయలు వ్యయం చేస్తోంది. ఈ పరంపరలో భాగంగా హర్యానాలోని పంచకుల వేదికగా నిర్వహించిన 2021 ఖేలో ఇండియా క్రీడల కోసం కేంద్ర క్రీడలు, యువజన వ్యవహారాల శాఖ 20 కోట్ల రూపాయలు కేటాయించింది.

ఈ క్రీడల్లో 29 రాష్ట్రాలు, పలు కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన మొత్తం 9 వేలమంది క్రీడాకారులు వివిధ అంశాలలో పాల్గొని సత్తా చాటారు. ఆయా ప్రాంతాలలో సంప్రదాయ క్రీడలుగా పేరుపొందిన ఘటక్, థాంగ్-టా, యోగాసన, కలారిపట్టు, మల్కాంబ్ క్రీడలను తొలిసారిగా పతకం అంశాలుగా నిర్వహించారు. 107 పతకాలతో మహారాష్ట్ర ఓవరాల్ విజేతగా నిలిచింది. 41 బంగారు, 36 రజత, 30 కాంస్యాలు సహా ఆ రాష్ట్ర క్రీడాకారులు పలు రికార్డులు నమోదు చేశారు. జిమ్నాస్టిక్స్ బాలికల విభాగంలో మహారాష్ట్రకు చెందిన సంయుక్త కాలె ఐదు స్వర్ణపతకాలతో అత్యుత్తమ క్రీడాకారిణిగా నిలిచింది. రిథమిక్ జిమ్నాస్టిక్స్ విభాగంలో 16 ఏళ్ల సంయుక్త.. హూప్, బాల్, క్లబ్స్, రిబ్బన్ రిథమిక్ ఈవెంట్లలో బంగారు పతకాల మోత మోగించింది.

## తెలంగాణ స్విమ్మర్‌కు జంట స్వర్ణాలు

బాలికల అండర్-18 విభాగం 800 మీటర్ల ఫ్రీటస్టైల్ ఈతలో తెలంగాణ స్విమ్మర్ వృత్తి అగర్వాల్ పసిడి పతకంతో మెరిసింది. ఆది నుంచే తనదైన జోరు కనబరిచిన వృత్తి 9:24:32 టైమింగ్‌తో అగ్రస్థానంలో నిలిచింది. ఈ క్రమంలో ఖుషి దినేశ్ (కర్ణాటక) పేరిట ఉన్న గతరికార్డు (9:26:19)ను అధిగమించింది. 1500 మీటర్ల ఫ్రీటస్టైల్‌లో ఈతలో సైతం వృత్తి బంగారు మోత మోగించింది. 18:01:45 సెకన్లలో లక్ష్యాన్ని చేరింది. ఈ క్రమంలో ఖేలో ఇండియా యూత్ గేమ్స్ రికార్డు (18 నిమిషాల 31 సెకన్ల)ను బద్దలు కొట్టింది. రికార్డు సమయంలో గమ్యాన్ని చేరి రెండో స్వర్ణం సాధించింది.

## విలువిద్యలో ఏపీ ఆర్చర్‌కు పసిడి

ఆర్చరీలో అండర్-18 పురుషుల కాంపౌండ్ వ్యక్తిగత విభాగంలో ఆంధ్రప్రదేశ్ విలుకాడు కుందేరు వెంకట్రాది బంగారు పతకం సొంతం చేసుకున్నాడు. ఫైనల్లో వెంకటాద్రి 144-141తో కోర్డె పార్థ్ సునీల్ (మహారాష్ట్ర)పై విజయం సాధించాడు.

## కుంజా రజితకు స్వర్ణం

బాలికల అండర్-20 విభాగం 400 మీటర్ల పరుగులో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన గిరిజన బిడ్డ రజిత 56.07 సెకన్లలో గమ్యాన్ని చేరి బంగారు పతకం సొంతం చేసుకొంది. మన్యంలో కట్టెలు అమ్ముకొని జీవించే ఓ కుటుంబం నుంచి వచ్చిన రజిత అసాధారణ ప్రతిభ కనబరచింది.

## బాలికల కబడ్డీలో రైతుబిడ్డలు

అండర్-18 మహిళల కబడ్డీ పోటీల్లో ఆంధ్రప్రదేశ్ కాంస్య పతకంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. ఫైనల్లో చోటు కోసం ఆతిథ్య హర్యానాతో జరిగిన పోరులో ఆంధ్రప్రదేశ్ జట్టు 15-50 పాయింట్ల తేడాతో ఓటమి చవిచూసింది. ఆంధ్రప్రదేశ్ జట్టులో ఆడుతున్న 12 మందిలో పది మంది రైతు కూలీ బిడ్డలే కావటం విశేషం. వీరంతా విజయనగరం జిల్లాలోని కాపుసంభం గ్రామం నుంచి వచ్చినవారే. ఇదే జిల్లాకు చెందిన వందన సూర్యకళ అసాధారణ ఆల్ రౌండ్ ప్రతిభతో అందరి దృష్టి ఆకట్టుకొంది. 'బి' గ్రూప్ చివరి లీగ్ మ్యాచ్‌లో ఆంధ్రప్రదేశ్ 40-28తో చత్తీస్‌గఢ్‌ను ఓడించింది. ఇందులో రైడర్‌గా సూర్యకళ 14 పాయింట్లు సాధించింది. తన తల్లిదండ్రులు వ్యవసాయ కూలీలుగా పనిచేస్తూ తనను క్రీడల్లో ప్రోత్సహిస్తున్నారంటూ సంతృప్తి వ్యక్తంచేసిందామె.

వ్యక్తిగత విభాగాలలో తెలుగు రాష్ట్రాల క్రీడాకారులు అంచనాలకు మించి రాణించినా పతకాల పట్టికలో 14వ స్థానంలో ఆంధ్రప్రదేశ్, 20వ స్థానంలో తెలంగాణ నిలిచాయి. ఆంధ్రప్రదేశ్ క్రీడాకారులు 4 స్వర్ణ, 3 రజత, 5 కాంస్యాలు సహా మొత్తం 12 పతకాలు సాధించారు. తెలంగాణ అథ్లెట్లు 2 స్వర్ణ, 3 రజత, 7 కాంస్యాలతో 12 పతకాలు సాధించి 20వ స్థానంలో నిలిచారు. మహారాష్ట్ర, హర్యానా, కర్ణాటక, కేరళ, మణిపూర్ రాష్ట్రాల జట్లు మొదటి ఐదుస్థానాలలో నిలిచాయి. ఖేలో ఇండియా యువజన క్రీడల్లో అత్యుత్తమంగా రాణించిన క్రీడాకారులకు కేంద్రం అత్యాధునిక శిక్షణతో పాటు నెలనెలా ఉపకారవేతనాలు అందచేయనుంది.



క్రీడా కృష్ణ, 84668 64969

వ్యాసకర్త : సీనియర్ జర్నలిస్ట్

# రాష్ట్ర సేవికా సమితి ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు






**ఆంధ్రప్రదేశ్ :** భారతదేశ ప్రగతికి నిజమైన ఉత్తరాధికారి భారతీయ మహిళే. హిందూ సమాజం శక్తిమంతం కావడంలో స్త్రీలు కూడా ప్రధాన పాత్ర వహించాలనేది రాష్ట్ర సేవికాసమితి విశ్వాసం. శ్రేష్ఠ మహిళ శ్రేష్ఠ భారత్ అనేది ఒక నినాదం కావాలి. సమాజంలో కలిసి పనిచేయడం, చింతన చేయడం వలన సామూహికశక్తి కలుగుతుంది. స్వామి వివేకానంద నుడివినట్లు 500 మంది పురుషులు కలిసి పనిచేసే కార్యం 50 మంది మహిళలు కలిస్తే చేయగలరు. కాబట్టి మహిళలు తమలో ఉన్న సజ్జనశక్తిని జాగృత పరచుకొని దుర్గలుగా తయారుకావాలి. భిన్నత్వంలో ఏకత్వాన్ని సాధించాలి. దేశభక్తిని, మన సంస్కృతిని సమాజానికి అందించాలి. ఈ శరీరం అనిత్యం, దేశం నిత్యం. నిత్యత్వం వలన పరమాత్మ చెంతకు చేరుతాం. కనుక 'నేను' (స్వ) నుండి 'మనం' (వయం) వరకు మన ఆలోచన విస్తరించాలి. సంఘటన ద్వారా సమానత్వాన్ని సాధించాలి. దీనికి గాను మహిళల్లో మాతృత్వం, కర్తృత్వం, నేతృత్వం అనే మూడు గుణాలు వికసించాలి. అప్పుడే తేజస్వి హిందురాష్ట్ర పునర్నిర్మాణం సాధ్యపడుతుంది. ఈ దిశగా రాష్ట్ర సేవికాసమితి తన కార్యనిరతిని విస్తృత పరచుకొని శాఖా మాధ్యమంగా దేశ విదేశాలలో పనిచేస్తున్నది. ఇందుకోసం ప్రతిసంవత్సరం వేసవిలో శిక్షణ శిబిరాలు నిర్వహిస్తున్నది.

ఈ సంవత్సరం ఆంధ్రప్రదేశ్‌లోని 4 విభాగ్‌లలో ప్రారంభిక శిక్షణ శిబిరాలు జరిగాయి. మే 26 నుండి జూన్ 2 వరకు విశాఖవిభాగ్ 132 మందితో విశాఖపట్నంలో, మే 25 నుండి జూన్ 1 వరకు గుంటూరు విభాగ్ 101 మందితో ఒంగోలులో, మే 26 నుండి జూన్ 3వరకు కృష్ణా విభాగ్ 175



మందితో ధవళేశ్వరంలో, జూన్ 2 నుండి వారం రోజులు అనంతపురం విభాగ్ 140 మందితో కర్నూలులో జరిగింది. ఈ శిక్షణ శిబిరాల్లో గృహిణులు, ఉద్యోగస్తులు, వివిధ కళాశాలల, పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. వీరికి శారీరక వికాసం కొరకు యోగ, దండ, యోగచాప్, వ్యాయామయోగ్, గణసమత మొదలగునవి, బుద్ధివికాసం కోసం సామాజిక విషయాలపై చర్చ, దేశానికి, సమాజానికి సంబంధించిన అనేక అంశాలపై శిక్షణనిచ్చారు. శిక్షణార్థులు ఆయా ప్రాంతాల్లో జరిపిన పథ సంచలనం పౌరులందరికీ ఉత్సాహాన్ని, చైతన్యాన్ని కలిగించింది.

ఈ కార్యక్రమాలన్ని ఆంధ్రప్రదేశ్ ప్రాంత సంచాలిక డా॥ సోమేశ్వరి, కార్యవాహిక వెంకట భాను, శారీరిక ప్రముఖ్ ఉజ్జ్వల, బౌద్ధిక ప్రముఖ్ డా॥ టి. రాధాబాయి, సహ బౌద్ధిక ప్రముఖ్ రామలక్ష్మి, సంపర్క ప్రముఖ్ దేవకుమారి, జిల్లాల కార్యవాహికలు నర్మద, కమల, ఉమ, విశాలాక్షిల మార్గదర్శనంలో దిగ్విజయంగా నిర్వహించారు. ★

# అనంతపురంలో విశేష ప్రథమ వర్ష






**అనంతపురం:** అనంతపురంలోని ఎరా ఇంటర్నేషనల్ స్కూల్‌లో మే 22 నుండి జూన్ 5 వరకు విశేష ప్రథమ వర్ష సంఘ శిక్షావర్గ జరిగింది. ఈ వర్గలో 163 (తెలంగాణ 74, ఆంధ్రప్రదేశ్ 89) మంది పాల్గొన్నారు. జయరాంరెడ్డి (రిటైర్డ్ ఎస్.ఇ.-ఆర్&బి) ఈ వర్గకు వర్గాధికారిగా వ్యవహరించారు. జూన్ 5న జరిగిన ముగింపు కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ప్రాంత ప్రచారక్ భరత్‌కుమార్ హాజరయ్యారు. ★




వంటి కార్యక్రమాలను సంఘం నిర్వహించిందని, వీటిని సమాజం స్వాగతించిందన్నారు.

ఉత్తమ గ్రామాల కోసం గ్రామ వికాస్ వేదిక, పర్యావరణ పరిరక్షణ కోసం వివిధ కార్యక్రమాలు, తెలిసో తెలియకో స్వధర్మం వీడిన వారికోసం పునరాగమనం, తదితర విశేష వ్యవస్థలను సంఘం ఏర్పాటు చేసిందని గుర్తుచేశారు. 200 గ్రామాల్లో గ్రామ వికాస్ వేదిక పనులు మంచి ఫలితాలు ఇచ్చాయని, మరో 700 గ్రామాల్లో ఈ ఫలితాలు రానున్నాయన్నారు.

ముఖ్యఅతిథిగా హాజరైన ప్రముఖ వ్యాపారవేత్త గోకరాజు రామరాజు మాట్లాడుతూ, భారతదేశం స్వాతంత్ర్యాన్ని నిలుపుకోవాలంటే దేశంలో హిందూ సంఘటన ఒక్కటే మార్గమని డాక్టర్ హెడ్గేవార్ గ్రహించి సంఘాన్ని స్థాపించారన్నారు. ఆ మార్గాన్ని నేటి సమాజం ఎంచుకుని ధర్మాన్ని రక్షిస్తుందన్నారు.

మరో ముఖ్యఅతిథి, మైలేష్ మైరెన్ ఎక్స్‌పోర్టు ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ బాలాజీ మాట్లాడుతూ ఆపదల సమయంలో సంఘం చేపడుతున్న సేవా కార్యక్రమాలు అమోఘమని ప్రశంసించారు.

కార్యక్రమంలో శిక్షార్థులు ప్రదర్శించిన శారీరిక ప్రదర్శనలు ఆహూతులను కట్టిపడేశాయి.

దక్షిణ మధ్యక్షేత్ర సంఘచాలక్ నాగరాజు, ఆంధ్రప్రదేశ్ ప్రాంత సంఘచాలక్ హరికుమార్‌రెడ్డి, ప్రాంత ప్రచారక్ భరత్‌కుమార్, సహ ప్రాంత ప్రచారక్ విజయాదిత్య, ప్రాంత సహ కార్యవాహ యుగంధర్ తదితరులు పాల్గొన్నారు. ఈ శిక్షావర్గలో మొత్తం 325 మంది శిక్షణ పొందారు. ★

# భారతీయ ఆత్మను జాగృతపరచడమే ఆర్‌ఎస్‌ఎస్ ధ్యేయం

**విజయవాడ :** భారతీయ ఆత్మను జాగృతపరిచి తద్వారా దేశంలో స్వభాష, స్వాభిమానం, స్వదేశీ వంటి వాటిని శక్తిమంతం చేసి, ప్రపంచంలో భారత దేశాన్ని ఉన్నత స్థాయిలో నిలపడమే ఆర్‌ఎస్‌ఎస్ ధ్యేయమని ఆంధ్రప్రదేశ్ ప్రాంత కార్యవాహ ఎ. వేణుగోపాలనాయుడు అన్నారు. సంఘం చేపడుతున్న అనేక సేవా కార్యక్రమాల్లో సమాజం తనంతట తానే పాలుపంచుకుందని పేర్కొన్నారు. గుంటూరు జిల్లా, మంగళగిరిలోని నూతక్కి విజ్ఞాన విహార హైస్కూల్‌లో మే 22 నుండి జూన్ 10 వరకు ప్రథమ వర్ష సంఘ శిక్షావర్గ జరిగింది.

జూన్ 10న సార్వజనికోత్సవంలో వేణుగోపాలనాయుడు ప్రధాన వక్తగా హాజరై ప్రసంగించారు. సంఘం స్థాపించి 97 ఏళ్లు అవుతోందని, త్వరలోనే శత వసంతాలు జరపుకోనుందన్నారు. ఈ తరుణంలో సంఘం సమాజంలో మరింతగా మమేకమై మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టనుందన్నారు. సంఘం పని ఒక్కటేనని అదే వ్యక్తి నిర్మాణమని వివరించారు. భరతమాత విముక్తి కోసం సంఘ స్వయంసేవకులు స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొని, ఎంతోమంది జైలు పాలయ్యారని తెలిపారు. దేశానికి ప్రయోజనం కలిగించే కార్యక్రమాలను సంఘం చేపడుతుందని, సమాజ ఉద్ధరణే సంఘం లక్ష్యమన్నారు.

హిందూ సమాజం చైతన్యవంతమై అయోధ్యలో శ్రీరాముడి మందిరాన్ని నిర్మించుకుంటుందని, మందిర నిర్మాణానికి అవసరమైన నిధి సేకరణలో భారతీయ సమాజం స్వయంగా భాగస్వామ్యం అయిందని గుర్తు చేసారు. ఈ కదలిక భారతజాతి ఐక్యమత్యంగా ఉందన్న సంగతిని లోకానికి చాటిందని తెలిపారు. అయితే దేశంలో అక్కడక్కడా జాతి వ్యతిరేకశక్తులు మన సహనాన్ని పరీక్షిస్తున్నాయని, అధర్మాన్ని ఎన్నుకున్న వారికి ఎన్నటికీ విజయం లభించదని అన్నారు.



కోనసీమ ప్రాంతంలో గల అమలాపురాన్ని అంబేద్కర్ జిల్లాగా ప్రకటించడంలో తప్పులేదంటూ అంబేద్కర్ కీర్తిని గుర్తిస్తూ సామాజిక సమరసతా వేదిక ప్రకటన విడుదల చేసినట్టు ఈ సందర్భంగా గుర్తుచేశారు. హిందూజాతిని మేల్కొల్పేందుకు ఈ రాష్ట్రంలో గోదావరి సంగమం, హిందూ శంఖారావం



# బాలజాగృతి

## తెలుసుకుందాం ఉమామహేశ్వరం



మహబూబ్‌నగర్ జిల్లా అచ్చంపేట మండలం రంగాపూర్‌లో, నల్లమల అటవీ ప్రాంతంలో గల ప్రముఖ పుణ్యక్షేత్రం. శ్రీశైలం ఉత్తరద్వారంగా భాసిల్లుతోన్న ఈ క్షేత్రం హైదరాబాద్ నుంచి శ్రీశైలం వెళ్లే ప్రధాన మార్గంలో నగరానికి 140 కి.మీ. దూరంలో ఉంది. ఈ ప్రాంతంలోనే పార్వతి దేవి శివుడి కోసం తపస్సు చేసిందట. ఈ ప్రదేశంలో ఎందరో మహర్షులు వందల ఏళ్ల పాటు శివుడి కోసం తపస్సు చేశారని కూడా స్కందపురాణం ద్వారా తెలుస్తోంది. ఇక్కడి కొండపై వెలసిన పిల్లల మామిడిచెట్టు కింద శివుడు కొలువై ఉన్నాడు.

## కథ | విడిపోతే... ఓడిపోతారు!

అనగనగా ఓ అడవి. ఆ అడవిలో నాలుగు ఆవులు కలిసి మెలిసి ఉండేవి. అడవి దగ్గరున్న గ్రామానికి వెళ్లినా కలిసి వెళ్లి వస్తుండేవి. మేతకి వెళ్లినా, నీళ్లకోసం ఏటికి వెళ్లినా కలిసే వెళుతూండేవి. ఎన్నో కబుర్లు చెప్పుకుంటూ హాయిగా కాలం గడిపేవి. కొన్నాళ్లకు అవి ఉన్న ప్రాంతంలోకి ఒక పులి వచ్చింది. బలిసిన ఆవులను చూసి పులికి నోరూరింది. కానీ వాటిని ఒక్కటిగా ఎదుర్కొనడం కష్టమని గ్రహించింది.

ఎంత ప్రయత్నించినా వాటి మధ్య విభేదాలు రావడం లేదు. పులిని దూరంగానే చూసి పోతున్నాయేగాని పలకరించడమైనా లేదు. ఒకరోజు ఒక ఆవు గడ్డి మేయడానికి కాస్తంత దూరం వెళ్లింది. అదను చూసి దాని దగ్గరకి పులి వెళ్లింది. ఇలా ఒకదాని వెంట ఒకటి తిరుగుతూంటే ప్రయోజనం లేదు. లోకం చాలా విశాలమైంది. ఎన్నో వింతలు ఉన్నాయి. చూసి తమలాగా ఆనందించాలని, ఇలానే ఉండిపోతే జీవితం వ్యర్థమవుతుందని ఊరిస్తూ చెప్పింది. పైగా ఎవరి ఆకలి వారిదిగాని ఒకరి ఆకలి కోసం మరొకరు



## పద్యము

పిన్నల పెద్దలయెడఁ గడు
మన్ననచే మెలఁగు సుజన మార్గంబులు నీ
వెన్నుకొని తిరుగుచుండిన
నన్నియెడల నెన్నఁబడుదువన్న కుమారా!

**భావం :** ఓ కుమారా! నీవు చిన్నవారిని, పెద్దవారిని చూచినయెడల మర్యాదతో ప్రవర్తింపుము. మంచి వారు నడచు మార్గములందు నడువు. అట్లు నీవు ప్రవర్తించుచుండిన యెడల లోకమునందంతటనూ ప్రఖ్యాతికెక్కగలవు.

## శ్లోకము

ప్రియవాక్యప్రదానేన
సర్వే తుష్యన్తి జన్తవః।
తస్మాత్ తదేవ దాతవ్యం
వచనే కా దరిద్రతా ॥

**భావం :** ప్రియంగా మాట్లాడితే సర్వప్రాణులూ సంతోషిస్తాయి. అందుకని ప్రియంగానే మాట్లాడాలి. మాటలకి కరవేముంటుంది! మాట్లాడటంలో దరిద్రమేల?

## జత పర చండి

ఇక్కడున్న పదాలకు పక్కనున్న పదాల్లో ఏవి సరిపోతాయో కనుక్కోండి.

| | |
|---|---|
| నైనిటాల్ | కశ్మీర్ |
| గుల్మార్గ్ | ఆంధ్రప్రదేశ్ |
| డార్జిలింగ్ | ఉత్తరాఖండ్ |
| ఊటీ | పశ్చిమబెంగాల్ |
| అరకు | తమిళనాడు |

సమాధానాలు : నైనిటాల్–ఉత్తరాఖండ్; గుల్మార్గ్–కశ్మీర్; డార్జిలింగ్– పశ్చిమబెంగాల్; ఊటీ–తమిళనాడు; అరకు–ఆంధ్రప్రదేశ్.

## భారత స్వాతంత్ర్య సమరయోధులు

### నారాయణరావు పవార్



ఈయనను తెలంగాణ భగత్‌సింగ్ అని పిలిచే వారు. 1926, అక్టోబర్ 3న వరంగల్లులో జన్మించారు. రజాకార్ల ఆగడాలను అరికట్టించాలంటే నిజాంను అంతమొందించడం ఒక్కటే పరిష్కారమని భావించి ఉస్మాన్ అలీఖాన్‌పై బాంబుదాడికి యత్నించిన ధీరుడు. ఎనిమిదో తరగతిలో ఉండగానే ఆర్య సమాజంలో చేరారు. నిజాంకు వ్యతిరేకంగా ఎన్నో పోరాటాలు చేశారు. 2010 డిసెంబర్ 8న మరణించారు.



అవస్థలు పడటంలో అర్థం లేదని చెప్పింది. అది విన్న ఆ ఆవు నిజమేననుకుంది. మర్నాటి నుంచి మిగతా మూడింటికి కాస్తంత దూరంగానే ఉంటూ వచ్చింది. ఇదే విధంగా మిగతా ఆవులను కూడా తన మాయ మాటలతో లోబరుచుకొని వాటిలో విభేదాలు సృష్టించింది. అంతే! కొద్ది రోజులకే నాలుగు ఆవులు ఐకమత్యంతో ఉండలేక ఎవరి దారిన వారు మేయడానికి, ఏటి దగ్గరికి నీటికోసం వెళుతున్నాయి. పులి వాటి స్థితిని గమనించి ఎంతో సంతోషించింది. తన ఎత్తు పారిందనుకుంది. ఏటి దగ్గరికి వచ్చిన దాన్ని వచ్చినట్టు మీద పడి తినేయడం మొదలెట్టింది. అందుకే అన్నారు... చెప్పుడు మాటలు వింటే ఐకమత్యం దెబ్బ తింటుందని. ★

## జనరల్ నాలెడ్జ్

1. ప్రపంచంలో అతిపెద్ద ద్వీపఖండం?
2. అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినం ఎప్పుడు జరుపుకుంటారు?
3. వాతావరణ పీడనాన్ని కొలిచే పరికరాన్ని ఏమంటారు?

జవాబులు : 1. గ్రీన్‌లాండ్; 2. జూన్ 26; 3. బారోమీటర్.

## మెదడుకు మేత

ముక్కుకు ముత్యం కట్టుకుని తోకతో నీళ్లు తాగుతుంది, ఏమిటది?

జవాబు: ప్రమిద

## మంచిమాట

మనకోసం మనం చేసేది మనతోనే అంతరించిపోతుంది.. పరులకోసం చేసేది శాశ్వతంగా నిలిచి ఉంటుంది.



# వారఫలాలు

20-26 జూన్ 2022



సింహంభట్ల సుబ్బారావు
6300674054

**మేషం :** అశ్విని, భరణి, కృత్తిక 1వ పాదం

ఉద్యోగ ప్రయత్నాలు అనుకూలిస్తాయి. మీ నిర్ణయాలు అందర్నీ మెప్పిస్తాయి. ఆస్తి వివాదాలను నేర్పుగా పరిష్కరించుకుంటారు. వ్యాపారులకు లాభాలు. ఉద్యోగులు విధి నిర్వహణలో ప్రశంసలు అందుకుంటారు. పారిశ్రామికవేత్తలు, కళాకారులకు ఉత్సాహం. క్రీడాకారులు గుర్తింపు పొందుతారు. 25,26 తేదీల్లో వివాదాలు. ఆకస్మిక ప్రయాణాలు. అనారోగ్యం. సుబ్రహ్మణ్యాష్టకం పఠించండి.

**వృషభం :** కృత్తిక 2,3,4 పాదాలు, రోహిణి, మృగశిర 1,2 పాదాలు

ఆకస్మిక ధనలాభం. యత్నకార్యసిద్ధి. ఇళ్లు, స్థలాలు సమకూర్చుకుంటారు. నిరుద్యోగులకు ఉద్యోగలాభం. ఇంతకాలం పడిన కష్టం ఫలిస్తుంది. నేర్పుగా ఆస్తి వివాదాల నుంచి బయటపడతారు. వ్యాపారులకు లాభాలు. ఉద్యోగులకు కొత్త హోదాలు. కళాకారులు, రచయితలు సత్తా చాటుకుంటారు. 23,24 తేదీల్లో అనారోగ్యం. కుటుంబ సభ్యులతో తగాదాలు. గణేశాష్టకం పఠించండి.

**మిథునం :** మృగశిర 3, 4 పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పాదాలు

ఆదాయం సంతృప్తినిస్తుంది. దీర్ఘకాలంగా వేధిస్తున్న కొన్ని సమస్యలు తీరతాయి. విద్యార్థులు, నిరుద్యోగులు అనుకూల ఫలితాలు సాధిస్తారు. వ్యాపారులకు లాభాలు. ఉద్యోగులకు గుర్తింపు లభిస్తుంది. రాజకీయవర్గాలకు పదవీ యోగం. కళాకారులు, రచయితలు, క్రీడాకారులకు పట్టింది బంగారమే. 20,21 తేదీల్లో అనుకోని ఖర్చులు. ఆరోగ్య, కుటుంబసమస్యలు. ఆదిత్య హృదయం పఠించండి.

**కర్కాటకం:** పునర్వసు 4వ పాదం, పుష్యమి, ఆశ్లేష

కొత్త పనులు ప్రారంభిస్తారు. ఇంటి నిర్మాణ యత్నాలు కొలిక్కి వస్తాయి. ఆశించిన ఆదాయం సమకూరుతుంది. వ్యాపారులు లాభాలు పొందుతారు. ఉద్యోగులకు ఉన్నత స్థితి. కళాకారులకు నూతనోత్సాహం. రచయితలు, వైద్యులు, పారిశ్రామికవేత్తలకు అరుదైన ఆహ్వానాలు రాగలవు. 22,23 తేదీల్లో ఆస్తి వివాదాలు. శారీరక రుగ్మతలు. వేంకటేశ్వరస్వామి స్తోత్రాలు పఠించండి.

**సింహం :** మఖ, పుబ్బ, ఉత్తర 1వ పాదం

దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం. వివాదాలు నేర్పుగా అధిగమిస్తారు. ఆదాయానికి లోటుండదు. వాహనాలు, భూములు కొంటారు. విద్యార్థులు ఆశించిన ఫలితాలు పొందుతారు. ఆస్తుల క్రయ విక్రయాలలో అవాంతరాలు తొలగుతాయి. ఉద్యోగులకు కొత్త హోదాలు దక్కవచ్చు. రాజకీయ, పారిశ్రామికవేత్తల యత్నాలు సఫలం. 23,24 తేదీల్లో ఆస్తి వివాదాలు.అనారోగ్యం. అన్నపూర్ణాష్టకం పఠించండి.

**కన్య :** ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1,2 పాదాలు

కొత్త పనులు ప్రారంభిస్తారు. ఆదాయం ఆశాజనకంగా ఉంటుంది. గృహనిర్మాణ యత్నాలు ముమ్మరం చేస్తారు. వ్యాపారస్తులకు లాభాలు దక్కుతాయి. ఉద్యోగులు విధి నిర్వహణలో పొరపాట్లు సరిదిద్దుకుని ముందుకు సాగుతారు. పారిశ్రామిక వేత్తలకు విదేశీ పర్యటనలు. కళాకారులు, పరిశోధకులు, రచయితల యత్నాలు సఫలం. 25,26 తేదీల్లో వృథా ఖర్చులు. ప్రయాణాలు. అనారోగ్యం.

**తుల :** చిత్త 3,4 పాదాలు, స్వాతి, విశాఖ 1,2,3 పాదాలు

నిరుద్యోగులు, విద్యార్థులు ఆశించిన ఫలితాలు సాధిస్తారు. చేపట్టిన కార్యక్రమాలు విజయవంతంగా సాగుతాయి. రాబడి బాగుంటుంది. ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. ఎంతో కాలంగా వేధిస్తున్న కొన్ని సమస్యలు తీరతాయి. స్వల్ప అస్వస్థత. వ్యాపారులు లాభాలు అందుకుంటారు. ఉద్యోగులకు ఉన్నత పోస్టులు దక్కుతాయి. 20, 21 తేదీలలో ఆకస్మిక ప్రయాణాలు. శివపంచాక్షరి పఠించండి.

**వృశ్చికం :** విశాఖ 4వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ

ఏ పని చేపట్టినా విజయమే. గృహ నిర్మాణ యత్నాలు సాగిస్తారు. విద్యార్థులకు విదేశీ విద్యావకాశాలు. ఆస్తి వివాదాల పరిష్కారం. వ్యాపారులకు లాభాలు. ఉద్యోగుల చికాకులు తొలగుతాయి. పారిశ్రామికవేత్తలు అనుకున్నది సాధిస్తారు. క్రీడాకారులు, రచయితలు, కళాకారులకు పట్టింది బంగారమే. 22, 23 తేదీల్లో అనుకోని ప్రయాణాలు. కుటుంబంలో కొద్దిపాటి సమస్యలు. శివస్తుతి మంచిది.

**ధనుస్సు :** మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1వ పాదం

మీ కష్టం ఫలించే సమయం. రావలసిన బాకీలు అందుతాయి. ఆస్తి వివాదాలు పరిష్కారమవుతాయి. ఇంటి నిర్మాణ యత్నాలు సానుకూలం. వ్యాపారస్తులకు లాభనష్టాలు సమానం. ఉద్యోగులు కొన్ని మార్పులు పొందుతారు. పారిశ్రామిక, రాజకీయవేత్తలకు విదేశీ పర్యటనలు. కళాకారులు, రచయితలకు విశేషగౌరవం లభిస్తుంది. 23,24 తేదీల్లో బంధు విరోధాలు. ఆంజనేయ దండకం పఠించండి.

**మకరం :** ఉత్తరాషాఢ 2,3,4 పాదాలు, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పాదాలు

ఆదాయం నిరాశ కలిగిస్తుంది. దూరప్రయాణాలు సంభవం. ఆరోగ్య సమస్యలు వేధిస్తాయి. కష్టానికి తగ్గ ఫలితం కనిపించదు. విలువైన వస్తువులు, వాహనాలు జాగ్రత్త. వ్యాపారులకు లాభాలు సంతృప్తినీయవు. ఉద్యోగులకు అదనపు బాధ్యతలు, ఒత్తిడులు ఉండవచ్చు. రాజకీయవేత్తలు, కళాకారుల అవకాశాలు చేజారతాయి. 22,23 తేదీల్లో శుభవర్తమానాలు. ఆకస్మిక ధనలాభం. యత్నకార్యసిద్ధి. దేవీఖడ్గమాల పఠించండి.

**కుంభం :** ధనిష్ఠ 3,4 పాదాలు, శతభిషం, పూర్వాభాద్ర 1,2,3 పాదాలు

రాబడి ఆశాజనకంగా ఉంటుంది. దీర్ఘకాలిక రుణబాధలు తొలగుతాయి. వివాహ, ఉద్యోగయత్నాలు ముమ్మరం చేస్తారు. వ్యాపారస్తులకు పెట్టుబడులు అందుతాయి. ఉద్యోగులు కోరుకున్న మార్పులు పొందుతారు. పారిశ్రామికవేత్తలు, కళాకారులకు ఆహ్వానాలు అందుతాయి. క్రీడాకారులు, పరిశోధకులకు అవార్డులు లభిస్తాయి. 24, 25 తేదీల్లో వృథా ఖర్చులు. శారీరక రుగ్మతలు. నవగ్రహస్తోత్రాలు పఠించండి.

**మీనం :** పూర్వాభాద్ర 4వ పాదం, ఉత్తరాభాద్ర, రేవతి

చేపట్టిన కార్యక్రమాలు అనుకున్న విధంగా పూర్తిచేస్తారు. మీ కార్యదక్షత, పట్టుదల అందర్నీ ఆశ్చర్యపరుస్తాయి. నూతన విద్య, ఉద్యోగావకాశాలు పొందుతారు. స్థిరాస్తి వివాదాల పరిష్కారం. వ్యాపారస్తులకు లాభాలు. కళాకారులు, పారిశ్రామిక వేత్తల యత్నాలు సఫలం. రచయితలు, పరిశోధకులకు అవార్డులు దక్కే అవకాశం. 20,21తేదీలలో ఆరోగ్యంపై శ్రద్ధ చూపండి. దూరప్రయాణాలు. లక్ష్మీస్తుతి మంచిది. ★

# పదరసం-371

## ఆధారాలు

**అడ్డం**

1. దీనికి కూడా రోగాలను కుదర్చే శక్తి ఉందట. ఆపాత మధురమే! (3)
3. జనని (2)
4. నాగమాత (3)
6. మంచు (3)
7. అందము (2)
8. తీగె (2)
10. సంభవించు, ఎలుక నివాసం (3)
12. మహాప్రస్థాన కవి (2)
14. పిపీలికం (2)
15. అటుగా మేలుబంతి, ఆదర్శం (4)
18. కూర.. శకం కాదు (2)
20. స్త్రీ (3)
22. ఆముదములో సంతోషం! (3)
24. కాలు, బ్రహ్మ కడిగిన... (2)
27. ముసలితనము (2)
28. స్వర్గం (2)
30. భుజించు (2)
32. ధర, విలువ (2)
34. హద్దు (2)
36. జిగురు, అంటుకుంటే వదలనది (2)
38. అటుగా వెంట్రుక, ఒక రాజ్యం (3)
39. చెఱువు, రోగము (2)
40. అతిస్వల్పం (3)

**నిలువు :**

1. పిల్లలు (3)
2. నూలి పోగులు (4)
3. శ్రీశ్రీ ఆత్మకథ (3)
4. పుష్ప విలాప సుకుమార పద్య కవి (4)
5. అడవితో స్త్రీ (3)
9. అగర్తలా రాజధానిగా గల రాష్ట్రం (3)
10. బీజేపీ గుర్తు (4)
11. దేవళము (2)
13. రెండక్షరాల్లో శ్రీనివాస శాస్త్రి (2)
14. మేకు, కీలము (2)
16. బట్ట (2)
17. తగు, తప్పుకాదు (2)
19. దీనికి లేని దురద కత్తిపీటకా? (2)
21. పడమరగా పారే ఏఱు (3)
23. ఇదీ ముసలితనమే! (3)
25. ఏనుగు (2)
26. ఇదీ దేవళమే! (3)
29. స్తంభము (2)
31. ఫాలము (3)
33. తల తిరిగింది (2)
35. శ్రీప్రదము (2)
37. కోతి (2)

మా చిరునామా : పదరసం, జాగృతి వారపత్రిక,
3-4-228/4/1, కాచిగూడ, హైదరాబాద్-27

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | | 2 | ✠ | 3 | | ✠ | 4 | | 5 |
| | ✠ | 6 | | | ✠ | 7 | | ✠ | |
| | ✠ | | ✠ | 8 | 9 | ✠ | | ✠ | |
| ✠ | 10 | | 11 | ✠ | | ✠ | 12 | 13 | ✠ |
| 14 | | ✠ | 15 | 16 | | 17 | ✠ | 18 | 19 |
| 20 | | 21 | ✠ | | ✠ | | ✠ | ✠ | |
| ✠ | 22 | | 23 | ✠ | ✠ | ✠ | 24 | 25 | ✠ |
| 26 | ✠ | 27 | | ✠ | 28 | 29 | ✠ | 30 | 31 |
| 32 | 33 | ✠ | 34 | 35 | ✠ | 36 | 37 | ✠ | |
| 38 | | | ✠ | 39 | | ✠ | 40 | | |

**పదరసం - 371**

పేరు : ..............................................................................

చిరునామా:..............................................................................

..............................................................................

పిన్‌కోడ్ : .................. మొబైల్ : ..............................................

**సమాధానాలను** పైగడులలో పూరించి, కత్తిరించి కవర్‌పై పదరసం నెం. వేసి 2022 జూలై 04 లోగా జాగృతికి పంపండి. సరైన సమాధానాలు రాసిన వారిని విజేతలుగా ప్రకటిస్తాం. ఒకరిని లాటరీ ద్వారా ఎంపికచేసి నగదు బహుమతి అందచేస్తాం. తుది నిర్ణయం జాగృతి యాజమాన్యందే.


## పదరసం - 367 సమాధానాలు

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 హ | ను | 2 మ | ✠ | 3 క | ల్ల | ✠ | 4 క | లే | 5 జా |
| ల | ✠ | 6 రి | బ్బ | ను | ✠ | 7 జీ | ర | ✠ | న |
| ము | ✠ | యా | ✠ | 8 మ | 9 హో | రా | ణా | ✠ | కి |
| ✠ | 10 పి | ద | 11 ప | ✠ | లు | ✠ | 12 లు | 13 లి | ✠ |
| 14 పా | లు | ✠ | 15 దుం | 16 దు | డు | 17 కు | ✠ | 18 పి | 19 త |
| 20 త | ఫు | 21 కు | ✠ | త్త | ✠ | ళ్ల | ✠ | ✠ | మి |
| ✠ | 22 లు | కా | 23 నా | ✠ | ✠ | ✠ | 24 ష్మ | 25 క్షం | ✠ |
| 26 శ్రీ | ✠ | 27 ఛీ | లు | ✠ | 28 నె | 29 ల | ✠ | 30 త | 31 ల |
| 32 పు | 33 ర | ✠ | 34 క | 35 ఈ | ✠ | 36 గో | 37 బీ | ✠ | హా |
| 38 ర | ఖి | క | ✠ | 39 నె | ప్రూ | ✠ | 40 ము | ఖా | రి |

**విజేతలు:** ఎస్.నాగార్జునాచారి, బి.ఇందుశేఖర్, పి.రాజేశ్వర రావు, ఎం.విజయలక్ష్మి-హైదరాబాద్, ఎ.గాయత్రి-వికారాబాద్, వి.రామలింగాచారి, బి.అలివేల-యాదగిరిగుట్ట, సి.హెచ్.దీక్షిత్‌కుమార్, భోగపందరి-కామారెడ్డి, వి.పద్మారంగనాథ్- నిజామాబాద్, ఆర్.సి.వనమాల-భువనగిరి, టి.రాధ-నెల్లూరు, పి.సీతామహాలక్ష్మి, జి.రంజని, కె.అల్లీరాణి-చిత్తూరు, కె.శ్రీనిధి-ఒంగోలు, జి.ఆదినారాయణరెడి-కడప, ఎస్.రాజు-కర్నూలు, సి.హెచ్.వి.చక్రపాణి-గుంటూరు, ఆర్.శేషు-తూర్పుగోదావరి, వి.ఉమామహేశ్వరశర్మ-అనంతపురం, ఎ.శ్వేత, వి.సరస్వతి-కాకినాడ, డా౹౹బి.ధన్వంతరి-మచిలీపట్నం, ఎన్.సుభాష్‌చంద్రబోస్, కె.సత్యనారాయణ-విశాఖపట్నం, కె.కాంతామణి-భువనేశ్వర్, వి.భాస్కరయ్య-చెన్నై.

**బహుమతి పొందిన విజేత: ఎ.శ్వేత-కాకినాడ.**


'ఏకాగ్రత పెరిగేకొద్దీ ఎక్కువ జ్ఞానాన్ని ఆర్జించవచ్చు.
ఎందుకంటే ఏకాగ్రతే జ్ఞాన సముపార్జనకు ఏకైక మార్గం,
అది యోగాతోనే సాధ్యం' – స్వామి వివేకానంద
అంతర్జాతీయ యోగా దినోత్సవ
(జూన్ 21)
శుభాకాంక్షలు
SHIV ENTERPRISES
Manufacturers of :
Press Components,
Deep Dwawing Components,
Metal Froming (Spinning)
In Ferrous & Ferrous Metals
ISHWAR KUMAR NAREDI B.E.(Mech)
Proprietor
Off : 64540692, 23720171 / Cell : 9849536579
Plot no.113, CIEEP Gandhinagar, Balanagar Township, Hyderabad- 500037


అంతర్జాతీయ
యోగా దినోత్సవ
(జూన్ 21)
శుభాకాంక్షలు...
Yoga for Harmony & Peace
నన్ను ఉత్తరప్రదేశ్ నుంచి
రాజ్యసభ సభ్యునిగా
ఎన్నుకున్నందుకు
భాజపా జాతీయ నాయకులకు
ధన్యవాదములు...
డా॥ కె. లక్ష్మణ్, రాజ్యసభ సభ్యులు
ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు

From:
**JAGRITI Telugu Weekly**
Jagriti Bhavan, H.No.3-4-228/4/1,
Lingampally, Kachiguda,
Hyderabad-500027
web : jagritiweekly.com

Publishing on Every Thursday
Posting on Every Friday & Saturday
Postal Regn. No. HSE/1052/2021-2023
RNI Regd. No. 3270/57.
Volume : 74 Issue : 34

